

మస్తాన్ చేతుల్లో బాని
ఆంధ్ర సచిత్ర వార
పత్రిక
23-10-64
30 పైసలు



నటి యల్. విజయలక్ష్మి



శ్రీ నేషనల్ ఆర్టు
పిక్చర్సు వారి

బభ్రువాహన

(అర్జున-బభ్రువాహన యుద్ధం)

రచన, దర్శకత్వం.. సముద్రాల * నిర్మాత.... C.జగన్మోహనరావు, BABL

ఆంధ్ర, సీడెడ్: ఎన్.ప.డి * నైజాం: ఎస్.ఎన్.ప.పి. రిలీజ్...

VIJAYA PUBLICITIES

ఉత్తరాలు

కథలు

రచయిత్రి పెళ్ళి చదివాను. బావుంది. కాని, కొన్ని అనుమానాలు.

1. రచయిత 'రామన్న' మొగవాడే ననుకుంటా. అయితే, పురుష ప్రపంచం తెలియని రచయిత్రి భావాలు ఈయన కెలా తెలిసినట్లు ? షేక్స్‌పియర్ సానెట్లు చదివి కొందరు ఆయన్ని హోమోసెక్సు వల్ అనేశారు !

2. తెలుగులో వదిన అంటం కన్నా హిందీలో 'భాభీ' అంటం గొప్పా ? అసలు తెలుగే సరిగ్గా రాక పోవటం అంతకన్నా గొప్పా ?

'గీతాంజలి' రచయితకీ ఇంగ్లీషొచ్చు. కాని పాపం, బెంగాలీలో రాసుకున్నాడు ! ఈ కథ తెలుగులో చదివుంటే ఆ పొరపాటు చెయ్యకపోవునేమో !

3. కథానాయకుడి తండ్రి పెద్ద ఉద్యోగాలు చేసి రిటైరయ్యాడుట. దీనికీ ఆయన కొడుకు చదువు, ఉద్యోగాలకీ ఎంత సంబంధం ఉంది ? ఇదీ సోషలిజమేనా ?

4. రచయితగారికేం పనో, ఆదాయం ఎంతో అందులో ఎంతభాగం తిండిలేని కార్మికుల కిస్తున్నారో నేను అడగను. అంత మర్యాద తెలియని వ్యక్తిని కాదులెండి....

5. యూనియన్ ప్రెసిడెంట్లుగా ఉంటున్న పెద్ద ఆఫీసర్లని కథానాయకుడి యజమానులేం చేస్తారో లోకజ్ఞానం ఉన్నవారికి తెలియకుండా ఉండదనుకుంటా.

ఆ. ఉమారాణి (మద్రాసు)

* * *

గతవారం పత్రికలో 'రచయిత్రి పెళ్ళి' కథలో రామన్నగారు సామాన్యంగా రచయిత్రుల కెవళ్ళకి లోకజ్ఞానం ఉండనట్లు వూహాగానం ప్రారంభించారు. పాపం రామన్నగారికి రచయిత్రు లెవరితోను కాస్త పరిచయం ఉన్నట్టు కనబడదు ! ఆయన కూడా పత్రికలలో పడుతున్న కథలు చదివి రచయిత్రుల మనస్తత్త్వమీద రాగాలాపన ప్రారంభించినట్టున్నారు ! లేకపోతే రచయిత్రు లెవరయినా ఆయనకి తీరని ఆశాభంగం కలిగించారేమో !

ఏది ఏమయినా పిప్పరమెంటు బిళ్ళలాగ చప్పరించి పారవెయ్యడానికి వీలుగా కులాసాగా కథ రాసిన రచయితని అభినందించకుండా ఉండలేకపోతున్నాను!

'ఒక రచయిత్రి'.

> న్యూస్ ప్రింటు కొరతవల్ల ఈ వారం ఆంధ్ర సచిత్ర వార పత్రిక 'ముద్రణ సంఖ్య'ని బాగా తగ్గించవలసి వచ్చింది. పాఠకులకి కలిగిన ఇబ్బందికి చింతిస్తూ వీలైనంత త్వరలో మామూలు సంఖ్య ముద్రించటానికి ప్రయత్నించ గలమని మనవి చేసుకుంటున్నాము.
>
> జనరల్ మానేజర్.

"రచయిత్రి పెళ్ళి" కథ నూతన ఫక్కీలో నడిచి పత్రికను వెలిగింప జేసింది. కుమారి లలితా కుమారిని రచయిత్రిగా రచయిత చక్కగా రూపొందించారు. ముందుముందు ఇటువంటి కథలకే స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నారు.

డి. బాలకృష్ణ (హోసకోట్టూర్)

న్యూఢిల్లీ లేఖ

శ్రీ కృష్ణగారు రాజధాని నగరంలో లేనిలోటు పత్రికలో కనిపించింది. వారు మరల వచ్చారు కాబట్టి పత్రిక మరల 'న్యూఢిల్లీ లేఖ' తో కళకళ లాడుతోంది ఆనందంగా ఉంది. తాజా రాజకీయ వార్తల మీద వారు చేసే వ్యాఖ్యానం ఎంతో సమర్థనీయంగా, సహజంగా, సమంజసంగా ఉంటుంది.

ఇ. సత్యనారాయణరావు (నాగార్జునసాగర్)

సీరియల్ కథ

శ్రీ హరికిషన్‌గారు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తున్న సీరియల్ కథ "హృదయకుసుమాలు" మొదటినుంచి చదువుతున్నాను. భావ ప్రకటన, భాషాశైలి బాగానే ఉన్నాయి కాని, అందులో కొన్ని పాత్రల నడవడికను చిత్రించడం కొంచం వాస్తవానికి దూరంగా ఉంది. మాటిమాటికీ భారత స్త్రీ సౌశీల్యము, భూదేవిలాంటి ఓర్పు అంటూ జానకిని అలనాటి సీత, సావిత్రిలతో పోలుస్తూ చిత్రించడం వాస్తవానికి కొంచం దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఆమాటకొస్తే ఈ రోజుల్లో జానకి అనుభవిస్తున్నంత భూలోకనరకం ఏ స్త్రీ అనుభవిస్తూ కూర్చుంది ? ఒక్క కథల్లోనూ, సినిమాల్లోను తప్ప? మంచి రసవత్తరమైన ఘట్టంలో, కథ సశేషానికి వచ్చి కూర్చుంటూ ఉంది. అదేమి అన్యాయమో ?

వి. లీలామూర్తి (నాయుడుపేట)

అచ్చు తప్పులు

విశ్వవిద్యాలయపు పరీక్షల్లో సాధారణంగా పరీక్షా పత్రాలలో రెండో మూడో తప్పులు అచ్చవుతూ ఉంటాయి. (ఉండేవి మా కాలంలో) వాటికీ సరియైన ప్రశ్నలు వూహించుకుని జవాబులు వ్రాసి ఫస్టు క్లాసులో పాస్ అయ్యే అంతటి తెలివైనవాళ్ళు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు. అటువంటి వాళ్ళు "పద్మ యూనివర్సిటీలో జేరింది. భాస్కరం కాలేజీలో లెక్చరర్‌గా జేరాడు. భాస్కరానికి పద్మ క్లాసుమేటు." అన్నదాంట్లో "లెక్చరర్‌గా" అన్న పదం అధికంగా అచ్చయిందని తరువాత కథబట్టి పోల్చుకుని ఉండకపోరు. పోతే అది అచ్చు పొరపాటా. "మాష్టారి" పొరపాటా అన్న అనుమానం వచ్చి ఉంటుంది.

అయితే బొత్తిగా రూమ్ నెంబర్లు వ్రాసి పేర్లు వ్రాయకపోడం చూస్తే వాళ్ళు నాకు ఏదో పాలికో అప్పున్నారేమో అనిపిస్తోంది.

కె. వి. ఎస్ శర్మ (బెంగుళూరు)

పేరులోనె గలదు పెన్నిధి

శ్రీ శంకర్ (గుడివాడ) గారు 2—10—64 పత్రికలో రాజశ్రీ పై వ్రాసిన శీర్షికలో సరిగా రాజశ్రీ Spelling తీసుకోలేదేమో అనుకొంటున్నాను. RAJASREE బదులు RAJASHREE గా అనుకొని గుణిస్తే మొత్తం సంఖ్య 25 వస్తుంది. అప్పుడామె పేరు సంఖ్యాశాస్త్రం ప్రకారం బాగుంది.

కంఠమణి సత్యనారాయణచౌదరి (కొవ్వూరు) ★

> ## ఇంటింటి పజ్యాలు
>
> ### ఆరుద్ర
>
> ### బొమ్మలు చూసి ఇచ్చేస్తా
>
> ఎరువిచ్చిన పుస్తకాలు
> ఎప్పుడూ తిరిగే త్రిపాది నక్షత్రాలు
> ఆనందమూర్తి దగ్గర్నుంచి రాంబాబు పట్టుకెళ్ళితే
> ఆయన దగ్గర్నుంచి రంగయ్య తీసుకొన్నది
> అక్షరాలా ఆదిలో నువ్వు కొన్నది
> ఆబుక్కు వాళ్ళింట్లో చూసినప్పుడు నువ్వేం బాధపడకు
> అయిదు నిముషాల సేపైనా కళ్ళారా చూడగలిగావు కడకు
> ఎరువిచ్చిన బుక్కు
> మళ్ళీ చూడ్డం కూడా గొప్ప లక్కు. ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 23—10—'64
(క్రోధినామ సం॥ ఆశ్వయుజ మాస బ॥ తదియ)
సంపుటము 57 సంచిక 8
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడి ప్రతి 30 పైసలు.
సంవత్సర చందా 15.60 పైసలు.
6 మాసాల చందా 7.80 పైసలు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"నన్ను గెలిపించిన బొంబాయి లాటరీ నన్ను ధనాన్నే స్వాధీనం చేసికోవటం ఎలాగో దిక్కు"
(మినస్ సంకోషం)

మనలో మాట

ఈ సంచికలో రెండు కథలు దెయ్యాల గురించే పడ్డాయి! చాలా రోజులుగా చెపుతూ వస్తున్న 'సైతాన్ చేతుల్లో బానిసను' అనే యదార్థ సచిత్రగాథ యీ వారం ప్రారంభమైంది. మరో 'దెయ్యా'ల కథ పోయినవారమే వెలువడవల్సి వున్నది. కాని గత సంచికలో స్త్రీల శీర్షికలు ప్రత్యేకంగా చోటు చేసుకున్నందున యీ సంచిక 20 వ పేజీలో 'ఆ కథ' వెయ్యవల్సి వచ్చింది.

ఈ సంచికలోని మరో కథ 'చిత్ర రచన'లో ఒక చిన్న 'అచ్చు' తప్పు వుంది. 'క్షంతవ్యులు' బొమ్మలో 'క్షంతవ్వలు' అనే పొరపాటు దొర్లింది. పాఠకులు యిది గమనిస్తారని ఆశిస్తాము.

* * *

వేళకి అందనందున 'సరాగమాల' యీ సంచికలో వెయ్యలేదు. గతవారం స్థలాభావంచే ఆగిపోయిన 'ఇంటింటి పజ్యాలు' యీ సంచికలో చూడొచ్చు.

* * *

కథలపోటీ నిషయమై ఎట్టి ఉత్తరాలను పరిశీలించలేమని మరోసారి తెలియజేస్తూ దీపావళి ప్రత్యేక సంచిక నవంబర్ ఆరవ 'తేదీ' నాడు; జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో వెలువడే 'బాలల' సంచిక నవంబర్ ఇరవైతేదీ నాడు వెలువడగలవని మా పాఠకులకు జ్ఞాపకం చేస్తున్నాము.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి యల్. విజయలక్ష్మి ఫోటో : ప్రభాకర్



అలీన విధానం
ద్వారా శాంతి
యుత
సహజీవనం
నెహ్రూ అంతరాత్మ
కైరో సభ
లోపలకి
రావచ్చును
కాని చైనా
తలుపులను
మూసికొన్నది!
కొలంబో
ప్రతిపాదనలు
కైరాన్
కాంగ్రెస్ పట్ల
కైరాన్ వినయ
విధేయతలు!
రష్యా
కమ్యూనిస్టు వామపక్షం
వామపక్షంలో కూడా చీలికలు ఏర్పడ్డాయి!

న్యూ ఢిల్లీ లేఖ

ఢిల్లీ నీటి రిజర్వాయరులో గబ్బిలం!

దెయ్యాల కొంపల్లోను, పాడుబడ్డ నూతుల్లోను తారట్లాడే గబ్బిల మొకటి ఢిల్లీ నగరానికి నీరు సరఫరా అయే మంచినీటి రిజర్వాయరులో వున్నదన్న వార్తవిని నగరవాసులు దిగ్భ్రాంతి చెందారు. అంతటితో సరిపోక, పరిశుభ్రంగా వుండవలసిన యీ త్రాగేనీటిలో 'గోమయం' చేరిందన్న కథనం కూడా ఢిల్లీని ఆశ్చర్యంలో ముంచెత్తి వేసింది.



'అంతా దేవుని మహిమ' అంటారు

డాక్టర్ సుశీలానయ్యర్

కేంద్ర ఆరోగ్య శాఖామంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ అక్టోబరు రెండున—అంటే గాంధీజీ పుట్టిన పవిత్రమైన రోజున—'జాతీయ పారిశుధ్య దినం' ప్రారంభిస్తున్న రోజుననే పై రెండు ఉదంతాలు నగరమంతటా ప్రాకిపోవటం మరీ బాగుంది.

ఒకవైపున, ఈ అస్తవ్యస్తపు స్థితిపట్ల ఢిల్లీ నగరం భయంతో కంపించిపోతుంటే, మరోవైపు డాక్టర్ సుశీలానయ్యర్ లాంటివారి సమర్థనలు జుగుప్సాకరంగా ఉంటున్నాయి.

అంతా భగవంతుని లీల!

శ్రీమతి నయ్యర్ దృష్టిలో ఢిల్లీలోని అపరిశుద్ధ నీటికి 'దేవుడే' బాధ్యుడు. నీటిని అపరిశుభ్రంగా తయారుచేసింది కూడా ఆ దేవుడేనట! నీళ్లలో గబ్బిలాలు రావటానికి కూడా ఆ దేవుడే బాధ్యుడట! .... ఇన్నింటికి బాధ్యుడయిన దేవుడు మరొకందుకు కూడా బాధ్యుడే. కీర్తిశేషులు నెహ్రూ, డాక్టర్ సుశీలానయ్యర్‌ను మంత్రిణిగా నియామకం చేయటానికి కూడా బాధ్యుడు ఆ దేవుడు కాకపోతే మరెవరు?

డాక్టర్ నయ్యర్ మంత్రిణిగా నియామకం కావటం ప్రజలకు కఠిన దండనమోలేక ఆశీర్వాదమో చెప్పవలసింది, చెప్పగలిగింది రేపటి చరిత్రకారులే!

* * *

ఆకాశంయొక్క ఔన్నత్యాన్నే అంచనావేస్తున్న ధరవరల మాటేమిటి?

ధరలు 'తగ్గుతాయి, తగ్గుతాయి' అనే కల బొల్లి కబుర్లు తప్పితే కార్య శూరత్వం శూన్యం కదా! ధరలు తగ్గించేందుకు ఏవేవో చర్యలు తీసుకోవాలని 'ధరలు ఎందుకు పెంచుతారయ్యా' అని వర్తక శ్రేణిని అడిగితే, వారి తరఫున ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు సమాధానం చెబుతూ, "అబ్బెబ్బె, మాకేం తెలుసు, మేం పెంచలేదు ధరలు, మాకెందుకీ అధికలాభాలు?" అన్నారు. ఇక ఈ ధరల పెరుగుదలకు కారణం ఎవరు?

పైన డాక్టర్ నయ్యర్ చెప్పిన భగవంతుడేనా దీనికీ బాధ్యుడు?

నాలుగవ ప్రణాళిక

"మక్కా మసీదులోనే విగ్రహారాధన ప్రారంభమయితే, ఇక ఇస్లాం మాటేమిటి?"— ఇదొక పర్షియన్ సామెత. నాలుగవ ప్రణాళిక రూపొందించటానికి జరుగుతున్న ఏర్పాట్లకూ, పై సామెతకూ ఎంతో సంబంధం ఉన్నది.

నాలుగవ ప్రణాళికల అంచనాలను రు. 22,500 కోట్ల మేరకు తీసుకురావటానికి—అంటే మునుపటి

కేంద్రమంత్రి వింత జవాబు
సామాన్యుని దైన్యపరిస్థితి!

ద్వితీయ ప్రణాళికా కాలంలోనే కాగితాలమీద వ్రాసికోవటం జరిగింది. రెండో ప్రణాళిక పోనేపోయింది. మూడో ప్రణాళిక వచ్చింది. ఈ ప్రణాళికా కాలంలోనైనా, ఒక్క గుల్జారీలాల్‌నందాగారి ప్రారంభ వాక్యాలు తప్ప, నిర్దుష్టమైన చర్యలంటూ ఏవీ తీసికొన్నట్లు కనిపించవు. ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుని వూకదంపుడు ఉపన్యాసాలు ఉండనే ఉన్నాయి. అవినీతి, లంచగొండితనం మొదలైన అంశాలు కూడా అంతే. మాటలకూ, పనికీ పోలికలే ఉండటంలేదు. ఇక ఆహారపదార్థాల కల్తీలను గురించి చెప్పవలసిందేముంది?


భారత్ సేవక్‌సమాజ్

ఏదో కాస్త సాంఘికసేవ చేసి, ప్రజాహిత కార్యక్రమాలకు తోడ్పడగలదన్న ఆశయంతో ఏర్పాటయిన భారత్‌సేవక్ సమాజ్ పరిస్థితి కూడా అయోమయంగా ఉంది. అవినీతి నిర్మూలనకు, ఆహారకల్తీల నిరోధానికి తోడ్పడవలసిన భారత సేవక్ సమాజ్ ఈనాడు పి. డబ్ల్యు. డి. ప్రయివేటు కంట్రాక్టర్లకన్నా దిగజారిపోయింది. ఒకప్పుడు, ఇదే భారత్‌సేవక్‌సమాజ్, సాధుసమాజ్‌తోకలిసి ఎన్నెన్నో ప్రమాణాలను స్వీకరించింది. కాని, ఇటీవలనే శ్రీ నందా "సదాచార సమితి"ని ఏర్పాటు చేయటంలో, భారత్‌సేవక్ సమాజ్ ప్రమాణాల నిజమైన రంగు బయటపడిపోయింది.

కన్నా రు. 1,500 కోట్లను పెంచటానికి ఆర్థికమంత్రి సమ్మతించేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఢిల్లీలో ఇంతకుపూర్వం ప్రధాన అమెరికన్ అధికారిగా ఉన్న జాన్ పి. లెవిస్ "క్వయిట్ క్రైసిస్ ఇన్ ఇండియా" అనే పుస్తకం వ్రాస్తూ ఇండియా యొక్క పంచవర్ష ప్రణాళికలను స్థూలంగా సమీక్షిస్తూ, వాటిలోని లోపాలోపాలను ప్రస్తావించారు. "ఇండియాలోని అభివృద్ధి కార్యక్రమాలలో తలసరి ఆదాయం పెరిగే సమస్య ఆర్థిక వ్యవహారాలతో కాక రాజకీయ వ్యవహారాలతో సంబంధాన్ని కలిగి ఉంది" అంటా రాయన. లెవిస్ తమ పుస్తకాన్ని తృతీయ ప్రణాళిక ఆరంభం కావలసిన దశలో వ్రాశారు. ఆ రోజుల్లో తృతీయ ప్రణాళిక రూపొందిస్తూ, ఈ ప్రణాళికకు పదివేల కోట్లను కేటాయించటం గురించి ప్రస్తావించారు. ఈ సంఖ్య చక్కనిదే అయినా, చాలా పెద్దది కూడా అనీ, ప్రణాళికను రూపొందించినవారు సాహసమే చేశారని కూడా ఆయన వ్రాశారు. పైగా, ఈ దేశం ఎంతటి ప్రభావాన్నైనా ప్రసరించగల 'విదేశీ సలహాలు' కూడా ఆనాటి ప్రణాళికను బలపరచాయనీ, వాటిలో రష్యా, అమెరికా, ప్రపంచ బ్యాంకు ఉన్నా

56 వ పేజీ చూడండి



నాగార్జునసాగర్ డ్యామ్ పై నుండి పరవళ్ళు త్రొక్కుతున్న కృష్ణానది. డామ్ వద్ద సెప్టెంబరు 30, అక్టోబరు 1 తేదీలలో 10 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించింది.



విజయవాడలో కృష్ణా వరదలవల్ల మునిగిపోయిన కృష్ణలంక దృశ్యం.

సెప్టెంబర్ (వారాంతం) లో ప్రారంభమై అక్టోబర్ మొదటి వారంలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాలు మూడూ తీవ్రమైన అతివృష్టికి గురి అయ్యాయి. వేల్పని కొంపలు మునిగిపోయాయి. వచ్చిన వరి చేలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విజయవాడ నగరం యిటీవలి ఉపద్రవాల నించి కోలుకోకుండానే, మళ్ళీ జలప్రళయానికి గురియై ప్రజలు కడగండ్లపాలయ్యారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు అంచనా ప్రకారం 8 లక్షల ఎకరాల వరిపంట దెబ్బతిన్నది. 40శాతం పంట నాశనమైపోయి వుండొచ్చును. 24 కోట్లు నష్టం సంభవించిందని భావిస్తున్నారు. నాగార్జున సాగర్ డామ్, విజయపురి వంతెన కూలిపోవడం మరీ విచారకరమైన విషయం. ఏటా వచ్చే వరదలకు - తాత్కాలికమైన సహాయ సానుభూతులను మాత్రమే గాక పటిష్టమైన, దీర్ఘకాలికమైన [శాశ్వత మెందుకులెండి!] కట్టడిని ఏదైనా చేయగలమేమోనని నిపుణులు, పరిపాలకులు యోచించడం మేలు!


గుంటూరు కృష్ణా ప. గోదావరి జిల్లాల్లో వరదలు !



విజయవాడలో వరద బీభత్సం : ఒక గర్భిణీస్త్రీని సురక్షిత ప్రాంతానికి చేరుస్తున్న దృశ్యం.



ఏలూరు పవరుపేటలో గ్రాండుట్రంకు [illegible] ఏలూరు కాలువ స్వేచ్ఛగా ప్రవహిస్తున్న దృశ్యం.



క్షంతవ్యులు!

మాహనుమంతరావ్

కిటికి దగ్గరకు వచ్చి క్రిందకు చూశాను. క్రింద అత్తయ్య ఎవరితోనో చేతులు తిప్పుతూ మాట్లాడుతోంది. ఆవిడ కట్టుకున్న ముదురు ఎరుపు రంగు చీర, పెద్ద అంచుది దీప కాంతిలో మరింత మెరిసి పోతున్నది. అసలు అత్తయ్యకు ముదురు రంగులంటే ఎందుకంతిష్టమో నాకు పాలు పోకుండా ఉంది. ఆవిడ మనస్తత్వమే అంత! నన్ను భీమశంకరానికి ఇచ్చి పెళ్ళి చెయ్యాలని ఎంతో ప్రయత్నించింది. తనకు నచ్చిన సంబంధం నాకు నచ్చ లేదంటే ఎంత గొడవ చేసింది. ఆవిషయాలు గుర్తుకు రాగానే నా మనస్సు వికలమై పోయింది. గాఢంగా నిట్టూర్చి నా దృష్టిని అత్తయ్య మీద నుండి తొలగించాను. అంతలో గుప్పుమని లైట్లు వెలిగాయి. పెళ్ళి పందిరి మొత్తం దేదీప్యమానంగా ప్రకాశించింది. రంగు రంగు దీపాలు ప్రహరీ గోడకు పెట్టారు.

పెళ్ళి! ఎవరిది? నాకే సిగ్గనిపించింది. గబగబా గదిలోకి వెళ్ళాను. అద్దంలో నా ప్రతిబింబం!

"ఓ .... సునందా.... నీ పెళ్ళి ...." అని ఎవరో అన్నట్లయింది. నా చెక్కిళ్ళు రాగరంజిత మయినాయి.

క్రింద నుండి ఇంగ్లీష్ మ్యూజిక్ సన్నగా వినబడుతోంది.

రాజశేఖరం! ఎంత మంచిపేరు! రాజశేఖరం నా కళ్ళల్లో మెదలగానే నా మనస్సు జల్లు

మంది ! అతన్ని చూసింది కొద్ది నిమిషాలు... ఆ రోజు .... బెజవాడ ప్లాట్‌ఫారం మీద .... మెర్క్యురీ దీపాల వెలుగులో –– చూడడం తటస్థించింది. మంచి పొడగరి. తగ్గట్టు లావు. టెర్లిన్ షర్టు, షార్టు స్కిన్ ఫాంట్ వేసుకున్నాడు. విశాల వక్షస్థలం. పొడవైన చేతులు. వంకీలు తిరిగిన జుత్తు. మనుష్యులను మరింత ఆకర్షించే మందహాసం !

హైదరాబాదులో — కంపెనీలో ఉద్యోగం.

ఇక నేను రాజశేఖరం నీడలో జీవించాలి !

హఠాత్తుగా నా ఆలోచనలకు అంత రాయం కలిగింది.

నాన్నగారికి దూరమై పోవాలి. నా గుండెలు బలహీనంగా కొట్టుకుంటున్నాయి. నా నయనాలు అశ్రు సిక్తాలయినాయి.

అమ్మ... అసలు ఎలా ఉంటుందో తెలియదు. ఉగ్గు పాలు పోసే రోజులలోనే అమ్మ కన్ను మూసింది. అప్పటి నుండి ఒంటరి రెప్పలా నాన్న కాపాడుకుంటూ వచ్చారు.

" నాన్న — "

అంతలో తలుపు చప్పుడయింది. మెల్లిగా తలుపు తీశాను. " నాన్నా " " ఇంకా నిద్ర పోలేదమ్మా —" మృదువుగా నాన్న కంఠం పలికింది. వాత్సల్య పూర్వకంగానా కేసి చూశారు.

" లేదు నాన్నా — నిద్ర రావడం లేదు --"

" తెలుసమ్మా .... తెలుసు ...." ఒక దరహాసం చేశారు.

ఆయన మొహం ఉదాసీనంగా ఉంది. " చూడమ్మా.. నిన్ను చిన్నప్పటి నుండి ఎంతో గారాబంగా పెంచాను. ఏది కావాలన్నా తెచ్చి ఇచ్చాను—" మనసులో ఏదో మధనపడుతున్నారు.

" అవన్నీ ఇప్పుడెందుకు నాన్నా -— " అంటూ సంభాషణ త్రుంచడానికి ప్రయత్నించాను. కాని నాన్న తన ధోరణి మానలేదు.

" చూడు తల్లీ .... రేపు నువ్వు ఒక క్రొత్త ఇంటికి వెళ్ళ బోతున్నావు.... .... ఇదే నీ ఇల్లు రేపటి నుంచి...... ఈ ఇంటితో ఋణం తీరి పోయింది "

" నాన్నా — "

" నన్ను అడ్డగించకమ్మా.... నీ భర్త కనుసన్నలలో నువ్వు మెలగాలి. 'నా కూతురిలా, మన వంశ గౌరవానికి ఎటువంటి భంగము కలగనీయకుండగా గుట్టుగా కాపురం చెయ్యాలి.

" నాన్నా నేను ఎప్పుడూ ఎవరికీ, కష్టం కలిగించే పనులు చెయ్యను నాన్నా ." నా పెదవులు వణుకుతున్నాయి.

" చాలు. తల్లీ.... చాలు. ఈ జీవితానికి చాలు. కేవలం క్షణికోద్రేకాలకు లొంగిపోయి సంసారాన్ని —"

" నాన్నా — " ఆయన మాటలకు అడ్డు వస్తూ అన్నాను.

" నీది తెలిసీ తెలియని వయస్సు.. ఇంక నీ భర్త అయినా తండ్రైనా, హితుడైనా ఆ రాజశేఖరం ఒక్కడే తల్లీ.... ఇక నువ్వే ఇల్లును మర్చిపోవాలి....."

" నాన్నా — "

" నీకు తండ్రిగా ఎటువంటి లోపం చెయ్యలేదు. కాని మీ అమ్మ .... బ్రతికుంటే — " అమ్మ తాలూకు విషయాలు గుర్తుకు రాగానే నాన్న గొంతుక గాద్గదిక మయింది.

" నా.చెప్పడు లోటేముంది నాన్నా — "

" నాకు తెలుసు .... నువ్వు అలా అంటావని... కానీ.... మీ అమ్మే ఉంటే ... నిన్ను మరింత వివేకవంతురాలిగా, సంస్కార వంతురాలిగా తీర్చి దిద్ది ఉండేది. కాని మనం చాలా దురదృష్టవంతులం —"

" నాన్నా ఎందుకు మీరిలా ఉదాసీనంగా మాట్లాడుతారు — "

" లేదు... తల్లీ లేదు:... ఇవి ఆనందాశ్రువులు.... మీ అమ్మ ఇప్పుడుంటే ఎంత సంతోష పడేదో వూహిస్తున్నాను..... రాజశేఖరం నీకు అన్ని విధాల తగిన యోగ్యుడు — "

నాకు అప్రయత్నంగా ఆవలింత వచ్చింది.

" నిద్ర పోతల్లీ...... నిద్ర పో...., రేపు ఈ పాటికి నువ్వు శ్రీమతి రాజశేఖరంలా మారిపో తావు — "

" నాన్నా..... " అంటూ నాన్నగారి పాదాలకు నమస్కరించాను.

*   *   *

బాజా భజంత్రీలు బిగ్గరగా వినబడుతున్నాయి. పెళ్ళి పందిరి విద్యుత్ దీపాల కాంతితో మరింత మెరిసి పోతున్నది. పెళ్ళి పురోహితులు మంత్రాలు చదువుతున్నారు. మాంగల్యపులక్షింతలు పెళ్ళి వెనక్కి తిరిగాను(?). నా నయనాలు అశ్రుసిక్తాలయినాయి. నా వీపు మీద ఎవరో చెయ్యివేసినట్టయింది. వెనక్కి తిరిగాను. రంగనాథం ! బాల్య స్నేహితుడు ?

"ఓ . రంగా. . ఏరా. . ఎప్పుడు వచ్చావు. . ."

"ఏమిటి మధూ . ఆ కన్నీరు. . ఆడ పిల్లలు కన్నతండ్రులు ఏదో రోజు ఈ బాధ పడక తప్పదుగా—"

"లేదు భాయ్. . అవి ఆనంద భాష్పాలు—"

ఇద్దరం పెళ్ళి పందిరికి కొంచం దూరంగా వచ్చాము.

"నీకేం రోయిరా. . ఉన్న ఒక్కగా నొక్క కూతురుకు సలక్షణమైన సంబంధం చేశావు —" అన్నాడు తిరిగి.

పెళ్ళికుమారుడి వివరాలు చెప్పడం ప్రారంభించాను.

"అబ్బాయి— కంపెనీలో జనరల్ మేనేజర్. . పెద్ద ఆస్తిపరులు కారుగాని మర్యాదస్థులు, . . తండ్రి లేడు.. తల్లి ఉంది ఒక్కగా నొక్క కొడుకు. అతి గారాబంగా పెరిగాడుట ?"

"అయితే చాలా మంచి సంబంధం మధూ. . . మీ అమ్మాయి, అల్లుడు తరుచు ఇక్కడకు రావడానికి వీలుంటుంది. ఇంతకీ కట్నం ఎంత ?—"

"వాళ్ళు అడగలేదు బ్రదర్. . మీ అమ్మాయే మాకు కట్నం అన్నారు. . పైగా నేను ఇస్తానంటే మీ అమ్మాయికే పెట్టుకోండి మాకేమీ ఇవ్వనక్కర లేదన్నారు—" నా కళ్ళు గర్వంతో మెరిశాయి.

"మాధవయ్యా. . నువ్విక్కడున్నావా. . నీ కోసం వెతకలేక చచ్చాననుకో. . ఏదీ ఈ చెక్కుమీద సంతకం పెట్టు. . . అర్జంటుగా డబ్బు కావాలి—" అంటూ చెక్కు బుక్కు ఇచ్చాడు భీమశంకరం. నేను వప్పుకంగా సంతకం చేశాను.

*   *   *

అందరు వెళ్ళిపోయారు. రంగనాథ వెంట్రుక [illegible] ఉంది. నేను ఒంటరిగా మిగిలిపోయాను. అంతరూ వెళ్ళి పోయారు.

నా జీవితం చాలా ఒంటరిగా మిగిలిపోయింది.

చిన్నప్పుడే, చదువుకోసం, తరువాత ఉద్యోగ నిమిత్తం, అమ్మా, నాన్నలకు దూరమై పోయాను. వాళ్ళకిష్టమైనట్టే నడచుకున్న [illegible] వాళ్ళు నాకు మరింత దూరమై పోయారు. కాని నేను దురదృష్టవంతుడ్ని. అందుకే సతిని దక్కించుకోలేకపోయాను. సునంద నాకు అప్పగించి కన్నుమూసింది సతి. వర్ధనమ్మ చేతుల్లో పెరిగి, నా ప్రేమలో పెరిగింది సునంద. "అమ్మాయ్ మా అబ్బాయి భీమశంకరాన్ని పెండ్లి—" అంటూ పోరు పెట్టేది వర్ధనమ్మ.

నేను అంగీకరించలేదు. అందుకే ఆమె మారింది.

"బావా... బావా..." అంటూ తన కొడుకు భీమశంకరాన్ని సునందకు దగ్గర చేర్చడానికి ప్రయత్నించింది.

రెండుమూడుసార్లు ఏది ఏమైనప్పటికీ పూర్వకోరిక ఒకసారి అన్నాను—

"అది కాదమ్మా. . పుట్టినా తోడా [illegible] నా కిష్టంలేదు. . అది పెరగాలి. . చదువుకోవాలి. మీ భీమశంకరం నచ్చాడు—" నా మాట పూర్తి కాలేదు. . వెళ్ళి పోయింది వర్ధనమ్మ.

అప్పటి నుంచి కొంచం పెడసరంగానే ఉండేది.

బాల్యంలోనే భర్తను కోల్పోయి, కొడుకుతో నా పంచన చేరిన ఆమె పట్ల నా కెటువంటి ద్వేష భావం లేదు. కారణం ఆమె పట్ల అసూయాపరుడ్ని కాను.

భీమశంకరం బి. ఏ. లో క్లాసులు ప్రారంభించాడు.

నా చిట్టితల్లి బి. ఏ ప్యాస్ అయింది.

నేను సంబంధాలు చూడడం ప్రారంభించాను.

ముందు తను అంగీకరించక పోయినా, నా గుండె జబ్బు గురించి తెలుసుకొని పెళ్ళికి ఇష్టపడింది సునంద.

నా చిట్టితల్లి, బంగారు తల్లి.

అందుకనే మంగమ్మగారు అన్నారు.

"మీ అమ్మాయే మాకు కట్నం అన్నయ్యగారూ. మీరు ఏమి ఇవ్వనక్కరలేదూ" అంటూ పది వేల రూపాయల నగలు పెట్టారు. నేను అప్పుడే అన్నాను.

"నా ఆస్తి మొత్తం అల్లుడికే చెంద వలసిందని—"

"ఇప్పుడేం తొందర వచ్చింది—" అంది మంగమ్మగారు.

కాని నా వర్ధనమ్మ దూరంగా ఏడవడం నాకు వినబడింది.

అందరు వెళ్ళిపోయారు. నేను మిగిలిపోయాను.

రైల్లు స్టేషనులో రాజశేఖరం అన్నమాటలు గుర్తుకు వచ్చాయి.

"మేము ఇప్పుడు వెళ్ళినా. . ప్రతి రెండు నెలల కొకసారి సెలవల్లో వస్తూ ఉంటాము—"

"మంగమ్మగారు కూడా మంచిది— వస్తూను... వాళ్ళు వస్తారు—" అనుకున్నాను. మనస్సులో గొణుక్కున్నాను.

వర్ధనమ్మ పురాణానికి వెళ్ళింది. భీమశంకరం సినిమాకు వెళ్ళాడు. నే నెక్కడికీ వెళ్ళలేను. . నేను ఒంటరివాణ్ణి !

*   *   *

మళ్ళీ ఇంకోసారి ఉత్తరాన్ని చదివాను. నాకు వళ్ళు మండి పోయింది. అంతలో అన్నయ్య పిలుపు వినబడింది. నాకు అగ్గిపై గుగ్గిలం వేసినట్లయింది. తన ఆస్తి నాకివ్వడు గానీ, మా సేవలు కావాలి. . ఇంకా నేను స్వార్థపరురాలినట !

"వర్ధనం వట్టి అసూయాపరురాలు. ." అని అన్నయ్య ఎన్నిసార్లో అన్నాడు. భరించాను. అప్పుడు, ఇలాంటి సూటిపోటి మాటలనెన్నో భరించాను.. నాకేం అసూయుంది ? నాకేం లేదు. చిన్నప్పుడే నాకు రెండో పెళ్ళి చేశారు. ఆ మహారాజు బీముడ్ని నాకు అప్పగించి కన్నుమూశారు. అప్పుడే అన్నగారి పంచలో చేరాను. వదిన సునందను అప్పగించి కన్ను మూసింది. "సునంద కూడా అన్నయ్యకు దక్కకపోతే —" అనేటువంటి రౌద్రమైన ఆలోచన నేనెప్పుడు చెయ్యలేదు. సునంద మాత్రం నా కోడలు కావాలని కోరుకున్నాను. అది స్వార్థమా ? అసూయా ?

ఆ మాత్రపు అర్హత నాకు లేదా ? వాడు తెలివి లేని వాడు, పెద్ద అందగాడు కాకపోవచ్చు. కాని "మంచి మనిషి ......" ఈ పాటి అర్హతలు కూడా వాడికి లేవంటే నేనెలా ఒప్పుకోను.

"ఏమే సునందా బావను పెళ్లి చేసుకుంటావే"

క్షంతవ్యులు

అంటే పకపకా నవ్వేది, సునంద. శృతికలిపేవాడు అన్నయ్య. అలాగే మమ్మల్ని లోకువ చేశాడు. లోకానికి చులకన చేశాడు.

రాజశేఖరం సంబంధం ఖాయం అవడంతో నా కళ్ళు నీళ్ళు తుడవడానికి, భీమశంకరానికి కూడా మంచి సంబంధం చేద్దాం అన్నాడు. కాని ఆస్తి ఇస్తానని ఒక్క మాట అనలేదు. చిన్నప్పటి నుండి సాకాను. పెద్ద చేశాను. ఆశలు పెంచుకున్నాను. అది నా ఆశలు వమ్ము చేసింది. నాకు అసూయ ఉండదూ. . . కోపం రగులుకోదూ—

. నేను అన్నీ కడుపులో పెట్టుకొని భరించాను. లోకానికి మేము చులకనై పోయాము. కారణం డబ్బు !

వాళ్ళకు ఆస్తి మొత్తం కట్ట బెట్టాలని అన్నయ్య ప్రయత్నిస్తున్నాడని నేను గమనించక పోలేదు.

అందుకే నా ప్రయత్నాలు నేను ప్రారంభించాను.

నా ఆలోచనల నుండి తేరుకోక మునుపే అన్నయ్య పిలుపు వినబడుతోంది. . ఉత్తరాన్ని డ్రాయర్లో పడేసి ఆయన గదిలోకి వెళ్ళాను.

"వర్ధనం.... అమ్మాయి దగ్గర నుండి ఉత్తరాలు ఏమైనా వచ్చాయా—" అన్నాడు మూలుగుతూ.

"లేదన్నయ్యా. . అయినా. . మనం దానికి గుర్తుంటామా ? మొన్న సూర్యానికి హైద్రాబాదులో కనబడ్డారుట. . అదేమిటో హనీమూన్‌ట. త్వరలో కాశ్మీర్ వెళ్తారుట" అన్నాను బలహీనంగా.

"వెళ్ళనీ. . వర్ధనం. . వాళ్ళనైనా సుఖపడనీ—" అంటూ తిరిగి శుష్కహాసం చేశాడు. తరువాత మూలిగాడు.

"అన్నయ్యా. . మీరలా దిగులు పడితే లాభం లేదు. డాక్టర్‌గారు విశ్రాంతి తీసుకోమన్నారు."

"నాకేం విశ్రాంతి వర్ధనం. . అమ్మాయిని, అల్లుడ్ని చూసి ఆరు నెలలయింది. . ఒక్కసారి రమ్మని రాయాలి—"

"ఇప్పటికి ఎన్నో ఉత్తరాలు రాశాం. . వాళ్ళు జవాబేనా ఇచ్చారా ?—" అన్నాను ఉక్రోషంగా.

అన్నయ్య ఒకసారి నాకేసి చూసి కళ్ళు దించేశాడు.

"నన్నెందుకో అనుమానిస్తున్నావు అన్నయ్యా" అని అందామనుకున్నాను. కాని నోటి దగ్గరకు వచ్చిన మాట ఆగిపోయింది. గబగబా గదిలోకి వచ్చి మళ్ళీ ఆ ఉత్తరాన్ని తిరిగి చదివాను—

మహారాజశ్రీ నాన్నగారికి నమస్కరించి వ్రాయునది. మీరు బొత్తిగా ఉత్తరాలు రాయడం మానుకున్నారు. మీ ఆరోగ్యం గురించి ఆందోళనగా ఉంది. ఎందువల్ల ఉత్తరాలు రాయడం మాని వేశారో నాకు పాలుపోకుండా ఉంది. మీ అల్లుడుగారు ఆస్తికోసం వత్తిడి చేస్తున్నారు. ఒకసారి వస్తే అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చును. మీ కోసం ఎదురు చూసే —మీ కుమార్తె...సునంద.

"ఎదురు చూస్తూ ఉండు. . తల్లీ. . ఎదురు చూస్తూ ఉండు" అనుకుంటూ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కిటికిలోంచి బయటకు పారేశాను.

అంతలో గది గుమ్మం దగ్గర అలికిడయింది. తోటమాలి రామయ్య నెమ్మదిగా వెళ్తున్నాడు. పిలిచాను వాడ్ని "ఎక్కడికి వెళ్తున్నావు—?"

"అయ్యగారు చెప్పద్దన్నారండి—" అన్నాడు వినయంగా.

"నువ్వు ఎక్కడికి వెళ్ళేది నాకు తెలుసు. ఆ ఉత్తరాన్ని నాకు ఇచ్చి వెళ్ళు. . చినబాబు పోస్టు చేస్తాడు."

"అయ్యగారు ఎవరికి ఇవ్వద్దన్నారండి. . నన్నే స్వయంగా పోస్టు చెయ్యమన్నారు—" అంటూ వెళ్ళిపోయాడు.

నా గుండెల్లో మంట అధికమయింది. "అన్నయ్యా. . మీ అమ్మాయికి దొంగతనంగా ఉత్తరాలు రాస్తున్నావుకదూ. . నన్నే నమ్మటం లేదు కదూ. వాటికి మాత్రం జవాబులు నీ కందవు" అని మనస్సులో కసితీరా అనుకున్నాను. అప్పటికి మనస్సు కొంచెం కుదుట పడింది. గ్లాసెడు మంచినీళ్ళు త్రాగాను.

46 వ పేజీ చూడండి



'మామయ్యగారూ ! ఈ కాయితాలన్నీ పెండింగ్‌లో పెట్టమన్నారుట ! అంటే, ఎక్కడ ?'

తన రూపము చూసి తానే ముగ్ధురాలయింది...

లక్మె ఫేస్ పౌడర్ రాసుకోగానే రూపమునకు ఒక అద్భుతమైన ఆకర్షణ వస్తుందని ఈమె అంటోంది.

లక్మె ఫేస్ పౌడర్
లక్మె కాంపాక్ట్




ప్రత్యేక కానుక : శృంగారము, సౌందర్యము పెంపొందించు కొనుటకై ఇంగ్లీషులో వ్రాయబడిన చిన్న పుస్తకమును ఉచితముగా పొందండి.
ఈ ఎడ్రసుకు వ్రాయండి.
లక్మె లిమిటెడ్, బొంబె హౌస్, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి 1.

లక్మె



హృదయ కుసుమాలు



"హరికిషన్"

జరిగిన కథ

డాక్టర్ సీత, తన స్నేహితురాలయిన డాక్టర్ రాధకు తమ కుటుంబ గాథను చెపుతూవుంటుంది... 'జానకి, సీత అక్కచెల్లెళ్ళు. జానకీ రామారావులకు పెళ్ళవుతుంది. జానకికీ, చనిపోయిన చినమామయ్యకీ సంబంధం వుందన్న కోపంతో రామారావు ఆమెను చిన్నచూపు చూస్తాడు. భార్యాభర్తల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు రావటంతో, జానకి ఆశించిన ఆనందాన్ని పొందలేకపోతుంది. జానకిపై రామారావు అనుమానం నానాటికి పెరిగిపోతూ వుంటుంది. పండుగకు జానకి దగ్గరకెళ్ళిన సీత, ఆ సంసారాన్నంతా బాగా అర్థం చేసికొనగలుగుతుంది. సినిమా హాలులో రామారావు, విద్యార్థిని రమతో మాట్లాడటం సీతలో అనుమానానికి దారితీస్తుంది. ఆ సంగతి ప్రస్తావించిన జానకికి రామారావు చేతిలో మళ్ళీ చివాట్లు తగిలాయి. ముమ్మందు రామారావు రమను తన యింటికే తీసుకొస్తున్నా డన్న వార్త జానకి పుట్టింట్లో సంచలనాన్ని కల్గిస్తుంది. సందర్భవశాత్తు ఒకనాడు ఆ రమా దేవి ఇంటికే సీత వెళుతుంది. సీత ప్రయత్నం ఫలించి, జానకి కాపురం కుదుటబడుతుంది. రామారావు జానకిని ఆప్యాయంగా చూసు కొంటూంటాడు. భర్త తనను ప్రేమగా చూస్తు న్నప్పుడు తను ఆయన నిత్యావసరాలను తీర్చేందుకు నోచుకోనందుకు చాలా బాధపడుతుంటుంది. సీత రమాదేవి పుట్టినరోజు పండగకి వాళ్ళింటికి వెళ్ళి రమాదేవి పదినెగారి సూచనలకు విరుద్ధంగా తన అభిప్రాయాన్నిస్తుంది.

11

ఇంటికి రాగానే జరిగిన విషయాలన్నీ బావ భోజనం చేస్తుంటే, అక్కయ్య బావకు వడ్డిస్తుంటే, అక్కయ్యకు చెప్పాను. బావ కూడా అన్ని విష యాలూ విన్నారు. నాతో ఏమీ అనలేదు. ఆయన ముఖంలో ఎంతో ప్రశాంతతా, ఆనందమూ కని పించినయ్యి.

''ఇప్పటికయినా రమాదేవిని సీత అర్థం చేసు కున్నందుకు చాలా సంతోషం. ఇంట్లో వాళ్ళకూ, చేసుకున్న భార్యకూ ఏ అనుమానమూ లేకపోతే నాకు అంతేచాలు. లోకులు ఏమనుకున్నా, నమ్మినా నమ్మక పోయినా ఆత్మ సాక్షిగా మన మంచి చెడ్డలు మనం అర్థం చేసుకో గలిగితే మనశ్శాంతి ఎప్పుడూ ఉంటుంది. మనల్ని గురించి ఒకళ్ళు అనుకున్నారనే

బాధ ఉండదు." అన్నారు బావ. బావ ఎంతో మారి పోయారు. నాకు ఆశ్చర్యం కలిగింది.

బావ నవ్వుతూ మాట్లాడుతూంటే ఆయన తప్పులు ఆయన చేతనే ఒప్పిస్తే ఎంత బావుంటుందో అనిపించింది.

"బావా"

"ఏం సీతా"

"ఏం లేదు లెండి"

"అదేమిటి సీతా. అడగ దల్చుకున్నదేదో అడుగు. భయమెందుకూ. అందులో నీ దగ్గిర నేను దాచ వలసిన విషయమేమీ లేదు. ఒకవేళ దాచినా కుండ బద్దలు కొట్టినట్లు నువ్వే చెప్పెయ్యగలవు" అన్నారు బావ.

"ఆత్మ సాక్షిగా, పరమాత్మ సాక్షిగా తనేమీ చెడ్డపని చెయ్యలేదని కట్టుకున్న భార్య చెప్పినా నమ్మనప్పుడు ఆ పరిస్థితుల్లో ఆ ఇల్లాలి మనస్సు ఎట్లా ఉంటుందో ఊహించుకో బావా. మనకు ఏ విధంగానూ బాంధవ్యం లేని రమాదేవి సంగతి చెప్పేసరికే మీరెంతో సంతోషంగా, మిమ్మల్ని అపార్థం చేసుకున్న వాళ్ళు తమ తప్పును తెల్సుకున్నారని విని ఆనంద పడుతున్నారే, ఏ పాపమూ ఎరగని అక్కయ్యని నేటి కాలానికి మీరు అర్థం చేసుకున్నందుకు, అక్కయ్య ఎంత ఆనంద పడుతున్నదో ఆలోచించండి. అపవాదు వెయ్యటానికి అర నిమిషం చాలు. ఆ అపవాదుకు పోగొట్టుకోటానికి ఒక జీవిత కాలం కూడా చాలక పోవచ్చు. ఇంత చనువుగా మాట్లాడుతున్నందుకు మీచేతుల్లో నేనెన్ని అపవాదులు పడాలో" అన్నాను బావ ముఖం వైపు చూస్తూ. చేతులో మజ్జిగ పోయించుకుని బావ జుర్రుమని తాగుతున్నారు: కొరబోయింది.

"రమాదేవి మిమ్మల్ని తల్చుకుంటున్నది" అన్నాను. బావ మంచినీళ్ళు తాగి కంచంలోనే చెయ్యి కడుక్కున్నారు. గదిలోకి వెళతారని నేను వంటింటి గది గుమ్మంలో నుంచి లేచాను.

"సీతా, ఇక్కడే నేను కూర్చుంటాను. మీరిద్దరూ అన్నానికి కూర్చోండి. నేను వడ్డిస్తాను. రా, సీతా కంచాలు పెట్టు" అన్నారు.

నేను లేచి వెళ్ళి కంచాలు పెడుతూ అక్కయ్యను అక్కడే కూర్చోమని మా ఇద్దరికీ వడ్డించాను.

"కనీసం మీ ఇద్దరికీ నెయ్యన్నా వెయ్యనివ్వండి. అదీ పనికిరాదా" అన్నారు బావ. మా ఇద్దరికీ నెయ్యి కుమ్మరించారు.

"అంత హోదా, గౌరవమూ మాకేం అక్కర్లేదు లెండి. అవన్నీ రమాదేవి వదినగారికి" అన్నాను.

"మీరట్లా కబుర్లు చెపుతూ కూర్చోండి, మాకెంతో తృప్తిగా ఉంటుంది. మీరేం వడ్డించొద్దు. ఈ నేతి జిడ్డు వదలటానికి సీకాయో, సబ్బో కావాలి. అందుకనే మగవాళ్ళ వంటా, వడ్డనా, ఇట్లా ఉంటుయ్యి." అన్నది అక్కయ్య.

"ఏం బావా చెప్పరేం. నా మాటలు నచ్చి పోయారా" అన్నాను మళ్ళీ.

"తప్పు చేసినవాళ్ళు తమ తప్పును ఒప్పుకుంటారా సీతా? నీ మీద నాకు ద్వేషం లేదు. నేను కాలేజీలో లెక్చరరు నయినా, ఎంత పేరు తెచ్చుకున్నా మరదలితో పోటీకి దిగితే తప్పక ఓడిపోతానని తెల్సు. రాబోయే మా తోడల్లుడు చాలా అదృష్టవంతుడు." అన్నారు.

సిగ్గుతో తలవంచేసుకుని కంచానికి లేగుస్తుంటే నా జడ పట్టుకుని లాగి కూర్చోపెట్టింది అక్కయ్య. బావ నవ్వుతూ వక్కపలుకు నవుల్తున్నారు. అక్కయ్య నా వైపు చూస్తూ ఆయాసంతో కూర్చుంది. గడ్డం కింద చెయ్యి పెట్టుకుని ఏదో ఆలోచిస్తూ ఒక్కనిట్టూర్పు విడిచి గదిలోకి వెళ్ళి పోయారు బావ. ఆయన వెళ్ళాక సరిగ్గా కూర్చుని అన్నం తిన్నాను.

నా జీవితంలో అదో అనుకోని ఘట్టం. వ్యక్తం చెయలేని అవ్యక్త వ్యథతో నా మనస్సు కుమిలి పోయింది. ఆ పరిస్థితుల్లో అంతకన్న నేను చెయ్యగలిగిందేమీ లేదు. ఏమీ చెప్పలేక పోయాను.

అన్నం సయించక ఆయాసం ఎక్కువయి కంచంలో చెయ్యి కడుక్కుని వెళ్ళి పడుకుంది అక్కయ్య. ఏమిటో గుబులు గుబులుగా దుఃఖం పొంగి పొర్లుకొచ్చి. అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు తిరిగి నేను అక్కయ్య కంచం ఎత్తుతుంటే ఆ కంచంలో నాలుగు కన్నీటిబొట్లు పడ్డయ్యి. ఇల్లు బాగుచేసి ఇవతలకి వచ్చేసరికి అవున్సు గ్లాసులో మందుపోసి బావ అక్కయ్య చేత తాగిస్తున్నారు. నా కళ్ళు చమర్చి పమిటి చెంగుతో తుడ్చుకున్నాను.

* * *

"మర్నాడు పొద్దున్నే రమాదేవి వచ్చింది. అక్కయ్యనూ, నన్నూ పలకరించి బావ గదిలోకి వెళ్ళింది. తను రాసిన నోట్సు ఏదో బావకు చూపెడుతున్నది. పుస్తకం చేతులో ఉంచుకునే "అట్లా ఉన్నావేం రమా" అన్నారు బావ. వాళ్ళ మాటలు నాకు బాగా వినిపిస్తున్నయ్యి. వినిపించినయ్యి.

"ఎట్లా ఉన్నాను. బానే ఉన్నానే" అంది రమాదేవి.

"కాదు రమా. నీ మనస్సు సరిగ్గా ఉన్నట్లు లేదు. ఏమిటీ విశేషం."

"ఏమీ లేదండీ, ఈ ప్రాబ్లమ్ సాల్వు కాలేదు. మిమ్మల్ని అడిగి తెల్సుకుందామని వచ్చాను"

"జీవితంలో మన ప్రాబ్లమ్ మనం సాల్వు చేసుకోగలిగితే పుస్తకాల్లో వంటి ఆన్సర్లు వాటంతటవే వస్తుంయి. ఎప్పటి మాదిరి లేవు. మనస్సులో ఏదో బాధ పడుతూ చెప్పలేక పోతున్నావు."

"నిన్న నా పుట్టిన రోజు విందుకు నా స్నేహితుల నందర్నీ పిల్చి చిన్న పార్టీ ఇచ్చాను.సీత కూడావచ్చింది. పార్టీ అనంతరం మా వదినెతో చిన్న చర్చ జరిగింది. బహుశా సీత అన్ని విషయాలూ చెప్పే ఉంటుంది" అన్నది రమాదేవి.

నేను అదుర్దాగా వినసాగాను. మా చర్చల వల్ల రమాదేవి కేమయినా కష్టం తోచిందా అనుకున్నాను. ఆదుర్దా పట్టలేక గదిలోకి వెళ్ళాను. రమాదేవి ముఖం చిన్నబోయి నట్లుంది.

"కూర్చో సీతా" అన్నది రమాదేవి.

"మా వదినే ఏమన్నా అన్నదా రమా" అన్నాను.

"నన్ను ఏమన్నా నాకేం బాధ లేదు. అందర్నీ అన్నది. నాకేం చెప్పాలో అర్థం కావటం లేదు. సరే వాటికేంగాని ఇంక నుంచి నేను మీ ఇంటికి రావటం తగ్గించుకుంటాను. మీరేమీ అనుకోకండి. ఈ మాట చెప్దామనే వచ్చాను." నిరాశగా కింది పెదవి మునిపళ్ళతో కొరుక్కుంటూ కూర్చుంది రమాదేవి. అంత సంతోషంగా, చలాకీగా, నవ్వుతూ మాట్లాడే రమాదేవి అంతలోకి ఇట్లా మారిపోయిందేమో అనుకున్నాను. అగ్ని పర్వతం అన్నివేళలా బద్దలవదు. లోపల్లోపల ప్రజ్వరిల్లుతూనే ఉంటుంది.

"సీతా" అని నా వైపు చూసింది. అప్రయత్నంగా నా వళ్ళో తలదాచుకుని కంట తడిపెట్టింది. నేను దిగాలుపడి బావ ముఖంలోకి చూశాను. బావ ఏం మాట్లాడలేదు. రమాదేవి కళ్ళు తుడ్చుకుని కూర్చుంది. ముఖం జేవురించింది.

"ఎవరు అపవాదులు వేసినా, ఎవరు ఎన్ననుకున్నా ఇంత వరకూ నేను లక్ష్య పెట్టలేదు. కాని రాత్రి మాటల సందర్భంలో అమ్మా, నాన్న నన్ను శంకించారు. వారు కూడా వదిన మాటలు విని నన్ను ఎన్నో మాటలు అన్నారు. అసలే అక్కయ్య చావుతో అమ్మ మనస్సు వికలమై పోయింది. నా ప్రవర్తన చూస్తుంటే అమ్మకు ఇంక జీవితం మీద విరక్తి కలిగి ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాలనిపిస్తున్నదిట. రాత్రి తెల్లవార్లూ, నేనేదో నిజంగానే చెడిపోయినట్లుగా అనుకుని అమ్మ హితబోధ చెయ్యసాగింది. నేను పతితురాల్ని కాలేదని ఎంత నచ్చ చెప్పినా, ఎన్ని ప్రమాణాలు చేసినా అమ్మ నామాటలు నమ్మలేదు. నా ప్రవర్తన మీద అమ్మకే అనుమానం కలిగినప్పుడు ఇంక ఇతర్లకు నమ్మకం ఎట్లా కుదుర్తుంది." అన్నది రమాదేవి. ఎక్కి ఎక్కివై మాట్లాడలేక పోయింది. గొంతు బీర బోయింది. మాటకన్నా ముందు ఎక్కి పుట్టే దుఃఖం ఎక్కువైంది. రమాదేవిని ఆ పరిస్థితుల్లో చూస్తుంటే ఆడదాని జీవిత నిఘంటువులో ఎన్ని అర్థాలున్నయ్యో, ఎన్ని ప్రత్యామ్నాయ పదాలున్నాయో నాకు అర్థమైంది. బావ నిట్టూర్పు విడిచి నా వైపు చూస్తూ కూర్చున్నారు. ఇంతలో మెల్లిగా నడుస్తూ అక్కయ్య వచ్చింది.

మెల్లిగా నా పక్కనే కూర్చుంది.

"నువ్వు చెప్పిన మాటలన్నీ వింటూనే ఉన్నాను రమా. ఆడ, మగ అనే తేడాలు భగవత్ సృష్టిలోనే ఉన్నాయి రమా. పోషించేవాడు భర్త. పోషింపబడేది భార్య. ఈ రోజుల్లో స్త్రీలూ చదువుకుంటున్నారు: ఉద్యోగాలు చేస్తున్నారు. జీతాలు తెచ్చు కుంటున్నారు. కుమారిగా ఉద్యోగంలో చేరిన వారు శ్రీమతి కాగానే ఉద్యోగం మానేసే వాళ్ళున్నారు. అప్పటికీ కాకపోతే ఇద్దరు ముగ్గురు పిల్లలు పుట్టాక మానేసిన వాళ్ళున్నారు. మగవాళ్ళ మాదిరి ముప్పై ఏళ్ళు సర్వీసులో ఉండి ఏభై అయిదేళ్ళు నిండగానే రిటయిరయిన వాళ్ళు ఆడ వాళ్ళలో ఎంతమంది ఉన్నారు చెప్పు. అలాంటి వాళ్ళు నూటికి ఒక్కళ్ళన్నా ఎక్కువ ఉండరేమో? మగవాళ్ళతో సమానంగా ఉండాలని ఎంత తాపత్రయ పడినా ఇంకా మన భారత దేశంలో చాలా మంది స్త్రీలు ఆ దశకు రాలేదు. రైళ్ళను తీసుకో. స్త్రీల కోసం ప్రత్యేకంగా పెట్టెలు వేసి 'స్త్రీలు' అని బొమ్మ వేసి చీట్లు అతికిస్తున్నారు గాని పురుషులకు మాత్రమే అంటూ వారికే ప్రత్యేకించి రైలు పెట్టెలు వెయ్యటం లేదు కదా. దాంపత్య జీవితానికి ముకుటాయ మానమైన వివాహాల్లో పెళ్ళి కొడుకు పెళ్ళి కూతురు మెళ్ళో పుస్తె కడతాడు గాని, పెళ్ళి కొడుకు మెళ్ళో పెళ్ళి కూతురు పుస్తె కట్టటం లేదుగా. వాళ్ళతో సమానంగా మనమూ ఉండకూడదా అనుకున్నప్పుడు ఈ పని అందరూ





హృదయ కుసుమాలు

ఎందుకు హర్షించరు. ఇట్లా చెప్పాలంటే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి రమా. నీ మీద కోపంచేత చెప్పటం లేదు. పెళ్ళికాని వయసొచ్చిన ఆడపిల్లలు పరాయి మగవాళ్ళతో చనువుగా ఉంటం తప్పే. మీ అమ్మగారు కన్నతల్లి కనుక నీమంచి కోసమే చెప్పారు. అందులో బాధ పడ వలసిన విషయం ఏమీలేదు. నీ మనస్సాక్షిగా నీకే దురాలోచనా లేదు. అది మనందరికీ తెలుసు. మీ అమ్మగారికీ తెలుసు. నాకూ తెలుసు. కాని సంఘం అనేది ఒకటున్నది. మన స్నేహితులు, మన చుట్టు పక్కల వాళ్ళు, మన చుట్టాలూ, మన తల్లిదండ్రులు వీళ్ళే మన సంఘం. వీళ్ళందర్నీ కాదని మనం ఎట్లా జీవించ గలం చెప్పు. ఎన్నాళ్ళు జీవించగలం చెప్పు. నేనూ నీ మీద దురభిప్రాయంతో అంటున్నానని బాధ పడకు. మీ అమ్మగారు కూడా అనుమాన పడ్డారంటుంటే అందుకు చెబుతున్నా. మీమాష్టారితో కాస్త స్వేచ్ఛగా తిరగటం తగ్గించు. ఒక్క మాట. నాకు మనస్సుకు కష్టం తోచి కాదు నేననేది. మీ అమ్మగారి మనస్సు కష్ట పెట్టకు. అందుకే యింతగా చెప్పాను. రమా! ఏమీ అనుకోవు కదూ. నాకు సీతలాంటి చెల్లెలివి" అంటూ రమాదేవి గడ్డం పుణికి పుచ్చుకుని తల పైకెత్తింది. ముత్యాల్లాంటి కన్నీళ్ళు జారి అక్కయ్య చేతుల్లో పడ్డాయి. రమాదేవి తల నిమిరి ముద్దు పెట్టుకుని "పిచ్చిదానా. లోకంలో మన మంచి మనం చూసుకోవాలంటే అందరి మంచీ మనం కాంక్షించాలి. అప్పుడే అందరి ఆశీస్సులూ మనకుంటాయి. కాలికి రాయి అడ్డం వచ్చిన వంగి చేత్తో తీసి అవతల పారెయ్యాలి. లేకపోతే తప్పుకుని పక్కగా పోవాలి. అంతేగాని అడ్డం వచ్చింది వెధవ రాయిని కాలితో తన్నితే మన కాలికే దెబ్బ తగుల్తుంది." అన్నది అక్కయ్య. అక్కయ్య ఇట్లా మాట్లాడుతుందని ఎవరూ అనుకోలేదు. బావ కూడా ఆశ్చర్య పోయారు. సంతోషానికి హద్దులు లేవు. రమాదేవి దిగాలు పడి కూర్చుంది. అక్కయ్య అక్కడే చెంగు వేసుకుని పడుకుంది.

"మీ మాష్టారు గారంటే నీకు ఎంతో గౌరవమూ, అభిమానమూ ఉంటం మంచిదే. విద్యార్థి దశలో విద్యార్థులకు తమ గురువుల మీద సద్భావం ఉంటేనే ఆ చదువు రాణిస్తుంది. మనం అనేక మంది చదువుకునే విద్యార్థుల్ని చూస్తూంటాం. హైస్కూలు చదువు వరకూ ఒక రకమైన భావాలూ, కాలేజీ జీవితంలో మరో రకమైన భావాలూ, ప్రతి విద్యార్థిలోనూ మసలుతునే ఉంటాయి. ఉపాధ్యాయులు చెప్పే పాఠాల తీరుని బట్టి విద్యార్థులకు వారి మీద సదభిప్రాయం గాని, దురభిప్రాయం కాని కలుగుతుంది. అధ్యాపకుల తీరుని బట్టీ, వారి మనస్తత్వాలని బట్టీ, వారి గుణగణాలని బట్టీ విద్యార్థులకు వారి మీద సదభిప్రాయం గాని, దురభిప్రాయం కాని కలుగుతుంది. అధ్యాపకుల మీద గౌరవ మర్యాదలు చూపే విద్యార్థినులు కేవలంగా వారితో మాట్లాడుతుంటేనో, వారితో చనువుగా ఉంటం చేతనో వారి మీద గౌరవ

30 వ పేజీ చూడండి

23-10-1964 శుక్రవారము మొదలుకొని
29-10-1964 గురువారము వరకు.

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం కూడా అంత బాగా ఉంటుందని ఆశించటానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో కార్యక్రమాలు అన్నీ మీరు అనుకొన్నట్లుగానే జరుగుతాయి కాని ఫలితం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. భారీయెత్తున చేసే వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. వృత్తిలో ప్రయాసమీద స్వల్పాభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఉష్ణాధిక్యతవలన అనారోగ్యం చేసే సూచనలు ఉన్నాయి. రాజకీయరంగంలో మీరు అనుకోని మార్పులు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరగడంవలన శిరిక లభించదు.

23, 24 తేదీలు మిక్కిలి మంచివి. మిగిలినవి సాధారణం.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం చిత్రంగా ఉంటుంది. మీరు శ్రమపడి ఈసరికి ఒకదారికి తెచ్చిన వ్యవహారాల్లో సరళ చిక్కులు వస్తాయి గాని మీరు ప్రయత్నించి నిరాశ చెందిన వ్యవహారాలు ఇప్పుడు నెరవేరడానికి అవకాశం ఉంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి విడిచిపెట్టడం మంచిది. వృత్తిలో అకస్మికంగా పోటీ పెరగడంవలన మీ కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి. ఉద్యోగంలో ముఖ్యమైన కాగితాలు గాని, వస్తువులుగాని పోయే ప్రమాదం ఉంది. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలతను ఆశించడానికి ఇంకా అవకాశంలేదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం అంత బాగా ఉండకపోవచ్చును. బంధుమిత్రుల్లో మీ గౌరవం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ఫలిస్తుంది.

27, 28, 29 తేదీలు సాధారణం. మిగిలినవి మంచివి.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఏ వ్యవహారం ఎలాగ ఉన్నా ఈవారం ఆర్థికంగా బాగా ఉండడానికి అవకాశం ఉంది. వృత్తి వ్యాపారాల్లో స్వల్ప ప్రోత్సాహం లభిస్తుంది. ప్రస్తుతం అంతగా ప్రయోజనం లేకపోయినా ముమ్మందు వ్యాపారంలో యోగించుటకు అవసరమైన మార్పులు రావచ్చును. వృత్తిలో పాటివారితో పోటీ ఉంటుంది గాని దాని వల్ల మీ కార్యక్రమాలకు భంగం కలగదు. ఉద్యోగంలో మీ పరిస్థితి గతవారంలో కంటే బాగా ఉంటుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. ప్రతిపక్షాలు బలహీనపడడంవలన రాజకీయ వ్యవహారాల్లో మీకు అనుకూలత లభిస్తుంది.

మీ	మే	వృ	మి
		చం గు	రా
కే	వారఫలం		
	మహేష్		కు శు
శ		ర బు	

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాల్లో కొన్ని మార్పులు రావచ్చును. బంధువులకు సహాయం చేస్తారు.

23, 24 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈవారం గతవారం కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. ఇంతవరకు మీ పట్ల ఉదాసీనంగా ఉన్నవారు కూడా ఇప్పుడు గౌరవాన్ని ప్రదర్శిస్తారు. కొంతమంది స్నేహితులు మొగమాటంవలన మీ స్వంతపనుల్లో కంటె ఇతరుల వ్యవహారాల్లో శ్రమకు గురికావలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. మీకు రావలసిన డబ్బు చేతికి రావడంలో ఆలస్యంకాగల సూచనలు ఉన్నాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో పలుకుబడి పెరుగుతుంది. ఆరోగ్యం కూడా ఇదివరకటికంటె బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. మీ కుటుంబంలో భేదాభిప్రాయాలు కల్పించడానికి కొంతమంది బంధువులు ప్రయత్నం చేస్తారు.

25, 26, 27 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారం బాగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో కొంతమంది ప్రముఖుల తోడ్పాటు మీకు లభించడం వలన చాలాకాలం నుంచి తగాదాల్లో ఉన్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కాగల సూచనలు ఉన్నాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించకపోవచ్చును. వృత్తిలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగంలో కొంచెం శ్రమ పెరిగినా తగిన ప్రయోజనం కూడా ఉంటుంది. దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యం అంత బాగా ఉండకపోవచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా బలహీనత కన్పిస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో ఉన్న చికాకులు తొలగిపోతాయి. విలాస వస్తువులు కొంటారు.

27, 28, 29 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

> **సూచన**
>
> నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి, ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి మంచివి అని వ్రాసిన తేదీలు అనుకూలంగా ఉంటాయి. మంచివి కాని తేదీల్లో అననుకూలమైన సంఘటనలు జరగడానికి అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో ఎన్నో అవకాశాలు కన్పిస్తూ ఉంటాయి గాని ఫలితం చేతికి అందేవరకూ నమ్మడానికి వీలులేదు. వ్యాపారంలో ఆందోళన కలిగించే పరిస్థితి అప్పుడప్పుడు ఏర్పడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి భారీయెత్తున చేసే వ్యాపారాలు ప్రారంభించడానికి ఇది సమయంకాదు. వృత్తిలో మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా సామాన్య వ్యవహారాల్లో కూడా వ్యయప్రయాసలకు గురికావలసి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సాధారణంగా ఉంటుంది. విలువైన వస్తువులను పోగొట్టుకొనే ప్రమాదం ఉంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు—ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది. సాంఘిక వ్యవహారాల్లో ప్రోత్సాహం లభిస్తుంది.

27, 28, 29 తేదీలు మిక్కిలి మంచివి. మిగిలినవి సాధారణం.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా.)

ఈవారం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రానురాను అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఆర్థిక వ్యవహారాల్లో ఏర్పడి ఉన్న చికాకులు క్రమంగా తొలగే సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగానే ఉంటాయి. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని పొగడుతూ మీ ద్వారా తమ పనులు సాధించుకొనడానికి ప్రయత్నం చేస్తారు. వృత్తి ఉద్యోగాల్లో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది కాని ఎవరినీ పూర్తిగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలు కొంత శ్రమ మీద కార్యరూపం ధరించవచ్చును.

23, 24 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాలు అనుకూలంగానే ఉంటాయి. గాని పాటివారితో భేదాభిప్రాయాలు రాగల సూచనలున్నాయి. అధికారుల వలన జరుగవలసిన పనులకు



వారఫలం

ఒప్పందాలు కొనసాగించవలసిన వ్యాపారంలో మీ కార్యక్రమాలకు మార్పులు రావచ్చును. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో ఇదివరకు చేసిన కృషికి తగిన ప్రయోజనాన్ని ఇప్పుడు మీరు పొందవచ్చును. ఉద్యోగం బాగానే ఉంటుందికాని కొంతమంది వ్యక్తులు మీ మీద నిందా ప్రచారం చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాలల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

25, 26, 27 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గ్రహబలం అనుకూలంగా ఉంది. ఇంతవరకు కేవలం ఆశయాలుగా మీ వ్యూహపథంలో ఉన్న విషయాలు ఇప్పుడు కార్యరూపం ధరించవచ్చును. అన్ని వ్యవహారాల్లోను ధైర్యంగ ముందుకు వెళ్లవలసిన సమయం. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలకంటె స్వంతగాచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ఇంతవరకు ఉన్న పోటీ తగ్గే సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ ఆలోచనలకు అధికారుల ఆదరణ లభిస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. అనవసరమైన వాద ప్రతివాదాల్లో దిగి ఇటువంటి అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది.

స్త్రీలకు— మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది. కాని సంతానానికి స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు.

25, 26 తేదీలు మంచివి. మిగిలినవి మంచివి కావు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో అనవసరమైన ఆర్భాటం హడావుడి తప్ప మీరు సాధించే అభివృద్ధి ఏమీ ఉండకపోవచ్చును. వ్యాపారంలో సామాన్యంగా జరిగే పనులకు కూడా విశేషంగా శ్రమపొందవలసివస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. వృత్తి ఉద్యోగాల్లో కొంతమంది మీకు ఆశలు కల్పించి అనందించడానికి ప్రయత్నం చేస్తారు. మీకు రావలసిన డబ్బుకూడా చేతికి వచ్చేవరకూ నమ్మడానికి వీలులేదు. ప్రయోజనంలేని ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉన్నా కొంచెం బలహీనత ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం అంత బాగా ఉండకపోవచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

25, 26, 27 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3)

ఈ వారం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో శ్రమమీద స్వల్ప అభివృద్ధిని సాధిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో కొన్ని చికాకులు వచ్చేటట్లు కన్పించడంవలన మానసిక ఆందోళన కలుగుతుంది. వృత్తిలో ఆర్థికంగా సామాన్యంగా ఉన్నా గౌరవం బాగా ఉంటుంది. ఉద్యోగంలో పై అధికారులతో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి గాని దానివల్ల మీకు కలిగే నష్టం ఏమీ ఉండకపోవచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో క్రమంగా చక్కబడతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. శుభవార్తలను వింటారు.

27, 28, 29 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

మీనరాశి :

(పూ. భాద్ర, 4 పా, ఉ. రేవతి.)

వృత్తి వ్యాపారాల్లో మీ పరిస్థితి పైకి ప్రశాంతంగానే కన్పిస్తుంది గాని మీరు ఏమాత్రం ఏమరుపాటు చూపినా నష్టం కలగవచ్చును. ఆర్థికంగా ఉండే ఇబ్బందులవలన ఇంతవరకు నిలచిపోయిన వ్యవహారాలను తిరిగి ఇప్పుడు ప్రారంభించగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో అవస్థ మీది, అనుభవం మరొకరిది అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చును. ఉద్యోగంలో సాటివారిలో గౌరవం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో వ్యతిరేక వాతావరణం ఏర్పడడంవలన ఆందోళన కలుగుతుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాలలో శ్రమపడినా నిష్ఫారం రావచ్చును. నూతన విషయాలను తెలుసుకుంటారు.

27, 28, 29 తేదీలు మంచివి, మిగిలినవి సాధారణం.

★

జన్మదిన ఫలం

అక్టోబరు-23

ప్రతిష్ఠగానూ ఏదో ఒక సందేహం కలుగుతూ ఉండడంవలన సాహసించి ఏపనీ చేయలేరు. కాని ప్రయత్నించిన ప్రతి పనీ నెరవేరడానికి అవకాశం ఉంది. వృత్తి వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది. అధికారులవలన జరుగవలసిన పనులు ఆలస్యం కావడంవలన తాత్కాలికమైన ఇబ్బంది కలుగవచ్చును. వృత్తిలో నూతన మార్గాలద్వారా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగం బాగా ఉన్నా విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి సమయంకాదు. కోర్టు వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరగడానికి అవకాశం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని మానసికాందోళన కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో ప్రయోజనంలేని ప్రయాసను పొందుతారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు. కాంట్రాక్టు వ్యాపారము చేయువారికి అనుకూలమైన సమయం.

అక్టోబరు-24

ఈ సంవత్సరం జీవితంలో చాలా ముఖ్యమైనది. మీ జీవితంలో స్థిరమైన మార్పులు యిప్పుడు జరగడానికి అవకాశం ఉంది. వృత్తి వ్యాపారాల్లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోయి భవిష్యదభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారంలో అన్ని పనులూ చురుకుగా సాగడంవలన ఆదాయం పెరుగుతుంది. వృత్తిలో మీరు ఇంతవరకు కోరుతున్న మార్పులు రావచ్చును. ఉద్యోగంలో ఉన్నతస్థానం లభిస్తుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి. రాజకీయాల్లో బాధ్యతగల పదవిని నిర్వహించగల సూచనలు ఉన్నాయి. ప్రేమ వ్యవహారాల్లో ప్రోత్సాహం లభిస్తుంది. విద్యార్థులకు క్లాసు రావచ్చును.

అక్టోబరు-25

ఈ సంవత్సరం అప్పుడప్పుడు ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడినా మొత్తంమీద సంతృప్తికరంగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలు ఫలించడానికి అవకాశం ఉంది. కాని కొంతమంది సన్నిహితులతో నే భేదాభిప్రాయాలు రావచ్చును. స్వంతంగా చేసే వ్యవహారాలకంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిరీత్యా ప్రయోజనంగల ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో పెద్ద మార్పులు ఏమీ రావు గాని అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాల వల్ల ఆర్థికంగా అప్పుడప్పుడు ఇబ్బంది కలుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో బంధువుల తోడ్పాటు లభిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

అక్టోబరు-26

ఈ సంవత్సరం గడచిన కొద్ది సంవత్సరాల కంటె బాగా ఉంటుంది. మీ భవిష్యదభివృద్ధికి తోడ్పడే దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు పరచడానికి అనువైన సమయం. వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ స్నేహితులకు కూడా ఉపకరిస్తాయి. మీరు ఇంతవరకు రాదనుకొన్న డబ్బు కూడా సంవత్సరం మధ్యలో అందగల సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో పలుకుబడి పెరుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. గృహనిర్మాణాది ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు మామూలుగా ఉంటాయి. [illegible] వ్యాపారాల్లో [illegible] గౌరవం లభిస్తుంది. తీర్థయాత్రలు పుణ్యకార్యాలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు. పారిశ్రామికవేత్తలకు యోగవంతమైన సమయం.

అక్టోబరు-27

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రానురాను అన్ని వ్యవహారాలూ అనుకూలంగా ఉంటాయి. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. వ్యాపారంలో పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రముఖ వ్యక్తుల తోడ్పాటు లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందడంవలన అన్ని వ్యవహారాలూ చికాకులు లేకుండా నెరవేరతాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. మీ అభిప్రాయాలను అమలుజరపడానికి తగిన అవకాశం లభిస్తుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. రాజకీయరంగంలో ప్రతిపక్షాలు బలహీనపడడంవలన మీ అభివృద్ధి మార్గం నిష్కంటకం అవుతుంది. ప్రేమ వ్యవహారాల్లో అభివృద్ధి ఉంటుంది విద్యార్థులకు క్లాసు రావచ్చును.

అక్టోబరు-28

ఈ సంవత్సరం చిత్రంగా ఉంటుంది. ప్రతి వ్యవహారంలోను మీరు వాంఛించని పరిస్థితులు ఏర్పడుతూ ఉంటాయి. కాని, మీకు ఆర్థికంగా నష్టం కలిగే సూచనలు లేవు. కార్యసాధనకోసం మీకంటే తక్కువ వారితో సన్నిహితంగా ప్రవర్తించవలసిన పరిస్థితి కలుగుతుంది. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు ఆశలు చూపించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. [illegible] బాగానే ఉంటుంది. స్థానచలనము [illegible] స్థానం కూడా అనుకూలంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో [illegible] వ్యతిరేక వాతావరణం చాలవరకు తొలగిపోతుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగాఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి. సాంఘిక వ్యవహారాల్లో శ్రమమీద ప్రాముఖ్యతను పొందగలరు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

అక్టోబరు-29

ఈ సంవత్సరం చాలా బాగా ఉంటుంది. అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. కాని, సంవత్సరాంతంలో మాత్రం కొన్ని చికాకులు వచ్చే సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో అన్ని పనులూ చురుకుగా సాగుతాయి. సంవత్సరం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. అధికారులవలన జరగవలసిన పనులకు కొన్ని ఆటంకాలు రావచ్చును. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ఫలిస్తుంది. దూర ప్రయాణాలు చేస్తారు. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

★



వానలో దెయ్యాల కథలు భయంగా వుంటాయని కొందరు—దెయ్యాలకు వానలో భయమని—మరికొందరు అనుకుంటారుట కాని వానలో దెయ్యాలు తడుస్తాయా? ఝడుస్తాయా? అన్నది నాకు తెలియదు. దెయ్యాలమీదక కబుర్లు వెళ్లాయి. అందుకు వానదీ మా శిష్యుడిదీ దెయ్యాలదీ కూడ బాధ్యత వుండి వుంటుంది! వానా, దెయ్యాలు కాదనవు. శిష్యుడు కాదనడు. నేను వినను—

సాయంకాలం ఆఫీసులు వదిలేవేళ కసిగా వర్షం కురిసింది. చెప్పకుండా అత్యవసరంగా వేరే వేళ కుదర దన్నట్లు జల జలా మొత్తేసింది. వాహన యోగం రెండుమార్లు ప్రతినిత్యం పడితే తప్ప ఇల్లు చేరుకోలేని ఉద్యోగవ్యక్తులంతా తల దాచుకోగల చోటున్న ప్రతి చోటకీ పారిపోతున్నారు. వాన కసిగా వెంటాడుతోంది.

ఆ వాన అందరి మీదా ఒక్క లాగే పడుతోంది. పెద్ద లైట్ హౌసుల మీద — బస్సు స్టాపుల్లో నించున్న బస్సుల మీదా, గొడుగుల మీదా గొడుగులు లేని మొండి శరీరాల మీదా — అక్కడా ఇక్కడా అన్ని చోట్లా, సూదుల్లా పడుతోంది వాన! వానొస్తుందని ఎవరికీ తెలియదు! ఎండలో గొడుగులు వేసుకోడం అవసరమైన అలవాటయ్యాపడి మనుష్యుల మీదా, ఎండలేక పోయినా చిన్న గొడుగులు నెత్తిన పెట్టుకోడం ఫ్యాషన్ అనుకొనే ఉద్యోగినుల ఒయ్యారపు గొడుగుల మీదా కూడా నిర్దాక్షిణ్యంగా వాన మొత్తేస్తున్నవేళ, కాఫీ హోటల్లో దూరి, దొరికిన బల్ల వార కుర్చీలో, రాజ్యం దొరికినంత ధీమాగ కూర్చున్నవేళ — కథ రాద్దామనిపించింది. కాఫీ వేడిగా హాయిగా వుంది. వానకి తడుస్తున్న వాళ్లల్లో నేను లేను కనుక కిటికీల్లోనుంచి, మనుషులకీ మనుషులకీ మధ్య ఏర్పడ్డ ఖాళీ జాగాలలో నుంచి అందంగా కనిపిస్తోంది వాన! 'వాన వేళ కాని వేళ వచ్చింది. ఇళ్లకి చేరే కయినా వాన వస్తే ఎంతో బాగుణ్ను. కాని ఈలోగానే పట్టుకుంది పాడువాన' అనుకుంటున్నారు ఇల్లు అనేవి గలవాళ్లు. ఇల్లు అనేవి లేనివాళ్లు హాయిగా ఏ సినిమాలోనో దూరిం తర్వాత కురిసినా బాగుణ్ను అనుకుంటున్నారు. కొందరేమనుకుంటున్నారో చెప్పడం కష్టం ఏమీ అనుకోలేదని అనుకోడమూ కష్టమే!

'వాన పడుతూంది— జోళ్లు పాడై పోతాయి!— వర్షం ఆగుల్లొంది— ఫ్యాంట్ పని సరి సా— రేపు ఆఫీసుకి గుడ్డల్లేవు— పాడువాన! సినిమాకి వెళ్లాలంటే అడ్డంగా పడుతోంది— టాక్సీ ఆగదు. రిక్షాలో ఎక్కినా వానలో వెళ్లినా, ఒక్కటే!' బస్సులు వాన పడుతున్నది కదాని అరసెకను లేటు రాకుండా టైమ్ టేబిల్ ప్రకారం బర్రుబర్రున పోతూన్నాయి [?] వాన ఆగలేదు.

కాఫీ సగం సిప్‌చేసి మిగతాసగం— వానంతా వెలిసిపోదే పాయిలుకనిపించేదాకా అలా అలా త్రాగుతూండటానికే నిర్ణయించుకున్నవాళ్లు వానను చూస్తున్నారు. ఏదో గొణుక్కుంటున్నారు. కొందరు వినిపించే లాగ, కొందరు వినిపించకుండా, కళ్లల్లో కనిపించే లాగ ఈల వేస్తున్నారు; పాడుకుంటున్నారు కూడా. వాన చినుకులు టపటపా పడుతున్నాయి— కథ రాద్దామనిపించడానికి అదే సమయం ఎందుకు దొంకాలో నాకు తెలియదు. నాకేకాదు అలా వాన అనుకోకుండా పడ్డప్పుడు— ఎవరికైనా తెలియదు. కథ రాద్దామనుకోడం చెప్పనికోర్కె కాదు! కథలు రాసేవాళ్లు వూహించి రాస్తారని లండన్‌లో ఏదో డాక్టరీ చదువుకుందికి వెళ్లిన మా సీతలు ఉద్దేశం — కొందరు సినిమాలు చూసి రాస్తారని హికట్ ఎడిషన్ పుస్తకాల్లో అపరాధ భయంకర పరిశోధనలు చదివే మాసూరీడు నమ్మకం. కథలువూహించి రాయులేనని వాగర్వం, కథ రాయుడం కొత్తగా పనిలేని

వాళ్ల పని అని మా స్నేహితుడి లాంటి ఒకాయనకి అనుమానం. ఆయనకి కథలు రాయడం బాగా వచ్చునట, కాని తీరికఉండదుట—వాన యింకాకురుస్తోంది. సరదాగా హాయిగా వాన చూస్తున్న వాళ్లకి ఆ హాయి తీ-పోయింది. లోపలికి దూరి కాఫీ తాగడం వాళ్లల్లో చాలా మందికి ఇష్టం లేదు. ఇష్టం లేదని నాకెలా తెలుసనంటారా? నా బల్ల ప్రక్కనే ఉన్న బల్లమీద కాఫీ కప్పులు కూడా తీసేసి— క్లీనర్ తుడిచేశాడు. కాని గుమ్మంలో వాన చూస్తూ నించున్న వాళ్లెవ్వరూ లోపలికి రాలేదు దాని మీద రెండు ఈగలు వాలాయి! ఒకటి నా ముక్కు మీద వాలింది! తోలుకున్నాను మళ్లీ వాలింది! ఒక్కటి వేశాను. ముక్కు చుర్రుమంది. ఈగని కూడా చంపలేక పోయాను— నవ్వు నా చేతిలో లేదు, అది ఎవరి చేతుల్లోను లేదు. అందరికీ ఉంది. పుట్టించగలడేమో గాని మానవుడు— గిట్టించలేడనేది చెప్పి స్వర్గాన ఉన్న మా 'మామ్మ'— ఆవిడ వాన పడుతూ ఉంటే అసలు భయ పడేది కాదు. చలి అనుకునేది కాదు. నూతి దగ్గరికి వెళ్లి వో రెండు డజన్ల బాల్చీల నీళ్లు నెత్తిన గుమ్మరించుకునేది. తన బోడితల తడవదు అని ఆవిడకి అంత అపనమ్మకం ?

వాన కురిసి కురిసి కాస్త తెరిపిగా ఆగిపోయింది షాపులు— అందరూ బస్సుల కోసం వెళ్ళిపోతున్నారు. కాలవల్లో నీరు పారుతోంది. మనుషులంతా రోడ్ల మీదకి ఎగబడిపోతున్నారు— హోటలు గుమ్మం సిగరెట్ ధూమంతో నిండిపోయింది. మనుషులు దిగి పోతున్నారు. పొగ త్రాగడం రాని వాళ్లు కాఫీ హోటళ్లోకి పోస్తున్నారు.

కన్నీరొలికిన కలకంఠి లాంటి మేఘావృత ఆకాశభామ మొహాన సూర్యుడు పడమర దిక్కుకు జారిపోతూ బంగారు మలామా పూస్తున్నాడు' ఇక్కడ అస్తమిస్తున్న సూర్యుడు ఇంకోదగ్గర ఉదయిస్తున్నాడు. ఏదిఉదయం? ఏదిఅస్తమయం? కథ రాయాలనుకున్నాను. అది సూర్యోదయం మీద రాసినా సూర్యాస్తమయం మీద రాసినా, ఒకటే అనిపించింది. పొద్దున్న పది గంటల వేళ బస్సులన్నీ కిటకిట లాడుతూ ఉంటాయి. సాయంకాలమూ అంతే— రావడం వెళిపోడం మధ్య ఆరున్నొక్క గంటల 'పని' చెయ్యడంలో స్వార్థముంది —నాగరికత ఉంది నగర జీవిత ముంది— ఎన్నికలు చాలీ చాలని ఉపాధులూ వున్నాయి — మంత్రులున్నారు— రాజ్యాంగముంది —అధిక ధరలున్నాయి— సమ్మెలున్నాయి— అవి చెయ్యలేనప్పుడు గొంతుకలున్నాయి— అరుద్దామంటే శక్తి కావాలి. ఆ శక్తి కూడా ఉంది. కాని వాన కురిసింది. అది ఇంక పాతది! దారి కాస పట్టుకుంది. 'బాంకి'లో పని చేసే వాళ్ల నినాదాలు విడిపోయి ఆ వారా, ఈ వారా, తల దాచుకున్నాయి! ఆరుగు రమ్మాయిలున్నారు వాళ్ల నినాదాలు అరవరు. గుంపులు ముందు నడుస్తారు. వాళ్లూ తడిసి పోయారు. ఇద్దరు అలాగే వానలో సినిమాల్లో లాగ కథల్లోలాగ తడుసుకుంటూ వెళ్లిపోయారు! ఒకమ్మాయి చేతిలో గొడుగు ఉంది. వేసుకోకుండా వెళ్లిపోతూంది. వాన అంటే ఇష్టమో అదేద ఫేషనో! అంతలో ఉరుములు! నేను ఇక లాభం లేదు అనుకున్నాను ఈ వాన రాత్రి కూడా కురుస్తుంది. ఇళ్లల్లో వెచ్చగా ఉన్న వాళ్ల మీద కొన్ని చోట్ల ఉరుస్తుంది. ప్రొద్దున్నే కలకత్తా మెయిలు లేట్' అవుతుంది. వానలొస్తే ఎన్నో అవ్తాయి. కొన్ని పనులవవు. లేచాను. ఆవలించాను.

అంతలో వచ్చాడు మా రామం. వాడు తడిసి పోయాడు. బుస కొడుతున్నాడు. ఫ్యాంట్ గుండీ ఒకటి తీసుకోమన్నాను. అది సాధార్ణంగా కుట్టించినప్పుడు వాడి నడుం మీద నించి జారిపోతూఉంటుంది గాని రెండు వారాల్లో ఇరుక్కై పోతుంది! అంటే అది అలాగే ఉన్నా, మా రామం దానికి లావై పోతాడు. వాడు ఒకప్పుట చపాతీలు తింటాడు. అయినా ఫ్యాంట్ల సమస్య తీరడం లేదు. అంచాత రెండు బాసుందీలు— ఒక "టమాటో పళ్ల రసం" కూడా తాగుతున్నాట్ట రోజూ ఈ మధ్య— రామం కూచున్నాడు.

"ఏం జరిగిందో తెలుసూ ?"—వాడు ఆ ప్రశ్న వేయడం కూచోడం అనే రెండు పనులకు ఒకటిన్నర నిమిషం పట్టింది. ఈ లోగా నేను, రెండు వేళ్లు చూపించి రెండు కాఫీలను, సంకేతించి "వేడిగా ఉండాలి" అన గలిగాను.

ఏం జరిగిందోనని మావాడి ప్రశ్నకు తెలియని వాళ్లు కుతూహలం చూపవచ్చును గాని నేను ఆ పని చెయ్యలేను. అవతల వాన మళ్లీ పట్టుకుంది. మావాడు గట్టిగా మాట్లాడాలి. అది సంఘ శ్రేయస్కరమైన కార్యం కాదు. వాడి కంఠంవల్ల వోసారి ఏం జరిగిందో మీకు తెలుసా ?—

వాళ్ల వూరు కాలేజీలో హాస్టలుంది. అది నాలుగేళ్ల క్రితం ఓ సంవత్సరం,— అందులో మా, 'రామం' ఉండే వాడు. ఓ సారి ప్రతీసారీ లాగే పాటల పోటీ జరిగింది. లలిత గాన కచేరి పోటీ అంటారు వాళ్లు.

కార్యదర్శి మైక్‌లో "పాడేవారింకా ఎవరేనా ఉంటే పేరు ఇవ్వండహో" మన్నాడు. రామం ప్రక్కనే ఉన్న సూర్యం రామం అంటే తనకు— తనకి తెలియనన్ని రోజులుగా ఉంటూన్న ప్రిజుడిస్‌ని తీర్చుకుందామని గట్టిగా రామం పేరు ఇచ్చేశాడు

"అఫ్‌కోర్సు ఆ మర్నాడు ప్రొద్దున్న మన వాడు సూర్యం పన్ను ఒకటి వీరభద్రాంకితం చేశాట్ట లెండి—

పేరు పిలిస్తే పారిపోగల చిన్న శాల్తీ కాదుగా రామం— దొరికి పోయాడు— స్టేజి మీద, మొదటి కీర్తనగా ఆరున్నొక్క తాళమంటారే అదే అందుకున్నాడుట. తర్వాత కోపంగా, కసిగా "పెధనల్లారా నాకు పాటల్రావు. సినిమా పుస్తకలు తెచ్చి తగలెట్టండ"న్నాడు. ఒక్కో పుస్తకం తీశాడు "నీవే నేనుగా— నేనే నీవుగా" అన్న "త్యాలామజ్నా" మొదలు "అప్పటికి తెగ పాపులర్ అయిన "నిలువవే వయారీభామ" దాకా మైక్ తీసి ప్రక్కన పారేసి పంద్రదస్థాయిలోనే పాడేశాడు. పాడేశాడు, కాదు— ఆఖరి వరసలో వాళ్లకి వినిపించేదాకా పాడుతూనే ఉన్నాడు— వాళ్లు నిలవక పారిపోయారు!

కార్యదర్శి తెలివైనవాడు. రామాన్ని నోరు మూయించగల సమర్థుడు. వెంటనే మొదటి బహుమానం అనుకున్న వెండికప్పును రామం చేతుల్లో తెచ్చి పెట్టాడు! అంతే కరెంట్ పోతే దీపాలారిపోయినట్లు— వూరుకున్నాడు రామం!

"ఆ కప్పు ఇంకా ఉంది. మా రామం డ్రస్సింగ్ టేబిల్ మీద!

నేను మావాణ్ని తదేకంగా చూస్తూంటే వాడు కాఫీ చప్పరించి "అది కాదురా! ఏం జరిగిందో విన్నావు కాదు ?" అన్నాడు.

"చెప్పు" తప్పనిసరిగా అన్నాను. అవతల వాన దబదబా, డడదడా, జలజలా మోత్తేస్తోంది. విసుగ్గా ఉంది. కథ రాయాలనిపించడం లేదు. ఇందాకా మా వాడు రాకపూర్వం— శ్యామల మీద కథ రాద్దా మనుకున్నాను,— శ్యామల వానలో వెళ్లిపోతోంది. సన్నంగా సరళంగా, కలువకాడ కాంతులీలుతున్నట్లు— ముక్కుమీద కోపమున్న — జడ ముందుకు వేసుకున్న— ఆ పడుచు పిల్ల మీద కథ రాద్దామనుకున్నాను— కాని ఇక నా కథకి కథా నాయిక లేదు. శ్యామల వెళ్లిపోయింది. వాళ్ల ఇంటికి వెళ్లి తడిచీర ఇప్పేసి, జుట్టార బోస్కుకుంటూ ఉంటుంది; అంతకు క్రితం ఆ తడి చీరలో నించి ఆ వయ్యారపు బొమ్మ. . .

రామం కోపంగా ఇంచుమించు అరిచాడు. "ఈ కాఫీ కోసం రాలేదోయ్ నేను"— అన్నాడు కాని కప్పులో కాఫీ పోసిన ఆనవాలు కూడా లేదు— త్రాగేశాడు నేను ఏదోలా నవ్వేను. (ఈ నవ్వు నా జీవితంలో నన్ను వెంటాడుతున్న బద్ధ శత్రువంటే నమ్మండి) దాంతో వాడికి వళ్లు మండిపోయింది!

—నాన్ సెన్స్ ? అసలేం జరిగిందో వినవేం?—

"చెప్పు" తాపీగా అన్నాను— మెత్తగా—

"నాయుడుగారు చచ్చిపోయాడు" వాడి కోపం ముక్కు పుటాల్లో కనిపించింది ?

వానలో ఎంత విచారకరమైన వార్త! రామం వాళ్ల పక్కింట్లో గల ఐదేళ్ల భానుమతి 'బాబ్డ్ హెయిర్' చేయించుకుంది, అంటున్నాడేమో అనుకన్నాను. లేదా నిన్న రాత్రి ఆరు గంటల ఆటకో వాడి ప్రక్క సీటులో ఆంగ్లో ఇండియన్ అమ్మాయి కూచుందని చెప్తాడనుకున్నాను. ఆ అమ్మాయి పాండ్స్ పవుడర్ రాసుకుందని వీడు వాసన చూసి పసికడ్తాడనుకున్నాను. కాని మరణవార్త చెప్పాడు. అలా వానలా కురిసి వెలిసి పోవమే నా బ్రతుకు!"

లేచాను రామం కూడా లేచాడు. వాన రెండు క్షణాలాగింది.

నాయుడు నాకు తెల్సినవాడు. రామానికి దూరంగా బంధువు. కాని ఎవరి ప్రాణాలైనా అంతే, పోతాయి. మళ్లీ వాన పడుతుంది అని నాకు తెలుసు, టాక్సీలో కూచున్నాం.

"నాయుడుగారెలా పోయాట్ట ?"

మళ్లీ వాన జోరుగా ప్రారంభమైంది టాక్సీకి హారన్ అక్కర్లేదు. అమ్మాయిలు పరికిణీలు, అబ్బాయిలు ఫ్యాంట్లు— స్త్రీలు చీరలు— పురుషులు పంచలు ఎత్తి పట్టుకుని బుద్ధిగా— ఫుట్‌పాత్ మీదనే గెంతుతున్నారు—

"చాతబడి చేశార్ట !" రామం

"నోర్మయ్ !" నేను

"లేదు లేదు— అసలు ప్రాణాలు పోలేదనే అనుకున్నారుట? ఒక రోజంతా శవాన్ని అలాగే ఉంచేశార్ట. మళ్లీ ప్రాణం వస్తుందని ఆశతో" రామం చెప్పాడు.

"ఎందుకుం చేశారుట ?" అడిగాను నేను.

"శివుడు 'సెల్ ఇంటర్వ్యూ'కి వస్తూ ఈ వార్త

[illegible] అన్నాడు—"

నాయుడు గారంటే ఆ వీధిలో కుర్రాళ్లందరికీ ఇష్టం— ఎందుకంటే ఆయన విధవిష్ప చెట్టుకి [illegible] కూతుళ్లున్నారు! పెద్దమ్మాయికి సోఫియా లోరెన్ లాంటి అవయవ సౌష్ఠవం ఉంటే మూడో అమ్మాయికి పద్దెనిమిదో ఏడు మొన్ననే ప్రవేశించింది. మధ్య అమ్మాయి రెండు జడలు వేసుకుంటుంది. [illegible] రాసుకుంటుంది! ఆ అమ్మాయిలు [illegible] 'క ఖ గ ఘ' [illegible]. నాయుడుగారు [illegible] మనిషి. [illegible] — [illegible] ఎక్కువ భాగం [illegible] అని ఆయనకే [illegible] అర్థం.

నాయుడు పోలీసు నౌకరీ అంటే, [illegible] ఏండ్ల నుంచి ఆగా, [illegible] ఒకటే కాదు— సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేసి రిటైర్ అయిన వాడు. అతనికి కొడుకుల్లేరు. ఉన్న ఒక్క కూతురు సినిమాల్లో చేరిపోయింది. ఈ మధ్య ఎక్కడా తెరమీద కనపించడం లేదనుకోండి. నాయుడికి మొగపిల్లల్లే అంటా? కాని పెద్దది కాలేజీ సినిమా స్టార్ కన్నా [illegible] పేరు తెచ్చుకోదంటే [illegible] హైస్కూల్ ఫైనల్ పాసై [illegible] కాలేజీ చదువులకి [illegible]. [illegible] మోడల్ [illegible] కూడా [illegible] వెళ్లాలి అంటే ఇద్దరు చీరలు, [illegible] జాకెట్లు చేయించుకోవాలని [illegible] నాయుడు. అంతే ఆ పిల్ల [illegible] — [illegible] మరి లేదు. (అక్కళ్ళకి వచ్చింది)

అన్నీ దెయ్యాలకబుర్లే..

నాయుడుగారు పోయారు. కాని ఆయన జీవిత గాథలో చాలా [illegible] గుర్తుకు వస్తున్నాయి, భీముడు, వున్నారు. ఇప్పుడు మీసాలు పెంచాడు!

" ఏ కోపం వాళ్ళ పంపించి ఇక్కడ పరవాంతో చెప్తున్నాం అనుకో " మన్నాడు వాడు నవ్వి చూస్తూనే!

భీముడు కాళ్ళు [illegible] పికెట్ [illegible] కాళ్ళ [illegible] — [illegible] వికెట్లు [illegible] [illegible] !

భీముడి [illegible] పేరు కుమార్. [illegible] [illegible] తగ్గుతుంది! వాళ్ళి తిడదామనుకున్నప్పుడు నేను [illegible] తిడతాను. రామం కోపం వచ్చి వెంట బడితే, పారిపోతున్నాను. వాడు పరుగెత్తలేడు. మనిష్ని బిన్న పాపం!

" ఏం చేస్తున్నార్రా పిళ్ళ, రామం? దీపావళి [illegible] రూము [illegible] ఉన్నారా ? " అడిగాను ఇద్దర్నీ మాటాడుతూ కౌగిలించుకొని వదిలేస్తూ.

" అసలేం జరిగింది తెలుసా ? " అని రామం పూర్తి చేయకుండానే భీముడన్నాడు " తెలుసు, తెలుసు — నాయుడుగారు [illegible] [illegible] చెప్పాడని నన్ను [illegible] [illegible]" అన్నాడు కసిగా.

నేను కూడా చేరి [illegible] అయ్యాం. " కూర్చోండిరా ! " అంటూ కూర్చున్నాం.

నాయుడు గారు [illegible] పోయాడు — ఇప్పుడు [illegible] అమ్మాయిలు

ఎందరికో ఎక్కడెక్కడున్నారో ! అన్నది [illegible] భీముడు— భీముడికి మధ్య అమ్మాయి 'గుడ్డి జడ' అంటే ఇష్టం. [illegible] కుమార్ ఇంకా భీముడు [illegible] ఆ వీధిలో [illegible] వాళ్ళ నాటకం వేశారు. అది "ద్రౌపదీ వస్త్రాపహరణమా" "అరణ్య వాసమో" అంతగా జ్ఞాపకం లేదు గాని — మొదట్నికి భీముడి వేషం కుమార్ చేత బలవంతంగా వేయించారు. కుమార్ [illegible] లాగానే భీముడు అంటేనాడు — [illegible] కిరీటం [illegible] "భీమా" అని [illegible] [illegible] ! [illegible] [illegible] ! ఆ [illegible] అమ్మాయి కుమార్‌ని "భీముడు గారూ" అని పిలిచి మరీ ప్రశంసించింది. [illegible] భీముడిలాగే వున్నారండి " అంది. — భీమ కుమార్‌కి [illegible] ! అందుకే నాయుడు [illegible] భీముడికి [illegible] కలిగింది. సంబంధం [illegible] వాళ్ళ సమ్మంధం లేదని పిలు తెలిసింది !

[illegible] జ్ఞాపకం తెచ్చుకున్నాం. ఇప్పుడు [illegible] కథంతా చెప్తున్నాడు [illegible]. [illegible] "[illegible] ఏమిటి ? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ?............"

" ఉండవోయ్ ! అవును ! నాయుడికి దెయ్యాలంటే నమ్మకం లేదు అంటే నేను ఒప్పుకోను " అన్నాడు భీముడు.


" అబ్జక్షన్ ఓవర్ రూల్డ్ " అన్నాడు రామం. 'ప్రీ మేసన్' పుస్తకాలు విపరీతంగా చదివిన పాత అలవాట్లో ....

" ఏం ? ఎందుకని ? " అడిగాడు ఇద్దరం.

భీమ కుమార్ చెప్పాడు. అతని [illegible] చెప్పాలి అంటే వేరే టికా, [illegible] రాసి పురాణమంత [illegible]. [illegible] నాయుడిగారనే [illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దెయ్యాలంటే నమ్మకం [illegible] " భీమ " [illegible]

భీముడు కథ [illegible] [illegible] [illegible] [illegible] దెయ్యాల [illegible] [illegible] కాదు !

రామం [illegible] [illegible] పోయాను ! [illegible] ఆ గుర్తులు [illegible] అన్నాడు: [illegible]



'ఉద్యోగస్థులంతా మాసిన గడ్డాల్తో డర్టీగా వస్తూంటేనూ ఈవిణ్ణి అపాయింట్ చేశారు మేనేజర్ గారు.'

తడుముకుంటూ రూమ్‌కి వెళ్తున్నాడు. రామం భయస్తుడు కాడుట! — కాని సూరమ్మకి లేదా సూరమ్మకి పట్టిన దెయ్యానికి భయపడ్తారెవరో; కాని వెళ్ళేప్పుడు తెలియదల్లే ఉంది! వెనకనించే వచ్చి వెంటపట్టుకుంది. "ఎవర్రా నువ్వు ?" అందట— రామం ఊపిరే మరిచి పోయాడు. "అమ్మా" అందామనుకున్నాట్ట— వణికిపోతున్నాడు...చలి—భయం— వాన— పెదాలు అతుక్కు పోయాయి. "ఎవర్రా నువ్వు ?" మళ్ళీ సూరమ్మ దెయ్యం గద్దించింది. మొండ నరాలు పిండే స్తూ్తరది: చెప్పలేక పోయాడా?

"నా మొగుడువేనా ?" అంటది దెయ్యం— సూరమ్మ మొగుడు కన్నారి. కమ్మెచ్చులు తీస్తాడు రామం ఈ సారి నోరు పెగిల్చాడు.

'ఔను' అనాలా 'కాదు' అనాలా?' విచికిత్స...

"కాదు" అన్నాడు. అవును అంటే మర్నాడు రాగల ప్రమాదం కన్నా దెయ్యంచేత దెబ్బలు తినడం మేలనుకున్నాడుట.

ఒక్కటి—'ఛెళ్ళ్'—ఆ మాట పూర్తి గాకుండానే వీపువిగా— చరిచింది, సూరమ్మ దెయ్యం.

"అమ్మా" అన్నాడు రామం! ఒక్కసారి విద్యుత్ తీగ నరాల్లో ప్రసరించి అదే నాదానికి వచ్చింది అయిందాన్నట్టు ఒళ్ళు ఝల్లుమంది. కళ్ళు జిగేల్ మన్నాయి!! తిట్లు సాగాయి!

రామం నూతి వైపుకి వచ్చి వారం రోజులు జ్వరం పెట్టుకున్నాడు. దెయ్యాలంటే నమ్మకం లేదంటాడు కాని వాడికి సూరమ్మ దెయ్యం దెయ్యాల భయం మాత్రం బాగా పట్టుకుంది.

వాన పడుతూన్న రాత్రి తెల్లారిపోయిన రాత్రి—వాడు నా దగ్గిరికి జరుగుతాడు. [సశేషం]

"ఎదురుచూసిన ఆదివారం...!"

ఎం. సుగుణ



ఆదివారంకోసం ఎదురుచూడని మానవులుండరేమో! పిల్లలు, ఉద్యోగస్థులు, ఆఖరికి గృహిణులు కూడా ఆదివారంకోసం ఎదురు చూస్తారు. కాని...గృహిణి జీవితంలో ఆదివారం వస్తే?

వారం రోజుల నుంచీ ఎదురు చూసిన ఆదివారం రానే వచ్చింది ...... లేస్తూనే బాయిలర్‌లో నిప్పులు వేసి, అన్ని పనులూ ముగించుని, పప్పు రుబ్బే సరికి ఒక్కొక్కరే లేవటం మొదలు పెట్టేరు. అందరికీ అన్నీ అమర్చి, ఆయనకు కాఫీ, టిఫిన్, పిల్లలకు బోరన్ విటా, టిఫిన్ ఇచ్చి, అవ్వకి అంట్లు వేసేసరికి ఎనిమిదయింది. పిల్లల తగువులు తీరుస్తూ తలంట్లు పోసి కాస్త తయారు చేసి, నే స్నానం చేసొచ్చే సరికి పొద్దు తక్కువ ఏది. అమ్మయ్యో! ..... ఇంకా వంటే మొదలెట్టలేదు. అనుకుంటూ ఆదరా బాదరా రెండు స్టౌలూ వెలిగించి, పప్పు, బియ్యం పడేసి, కూరల బుట్ట ముందేసుకు తరగటం మొదలెట్టా! ఇదుగో శాంతా! మేమూటకి కూర్చుంటున్నాం. కాస్త కాఫీ చేసి పంపు ... అంటూ హాల్లో చతుర్ముఖ పురాణం వేసుకు కూర్చున్నారు. ... అబ్బ! ఇదొకటి ..... అనుకుంటూ కాఫీ చేసి కప్పుల్లో పోసి పెద్దమ్మాయి చేత వాళ్ళకి పంపి, వంటలో లీనమయా! ఇంతలో పెద్ద గోల .... ఫోర్ స్పేడ్ అంటే "డబల్" అని ఒకరూ, "రీ డబల్" అని అంతకంటే పెద్ద గొంతూ, ... దాంతోబాటే గళ్ళుమని ఏదో పగిలిన శబ్దం ...... శాంతా! అని గొప్ప కేకలు ... ఒక్క పరుగులో వెళ్లి చూద్దును కదా? .... ఎదురుగా రెండు కప్పులు పగిలి నావంక జాలిగా చూస్తున్నాయి. .... అవి పగలటానికి కారణం వాళ్ల కేకలతోపాటు కాస్త చేతులు కూడా నాట్యమాడాయి. అంతే! .... ఇంకేం? .... చీపురూ .. గుడ్డా తీసుకొచ్చి అదో పని. ఇలాటి పన్లతో పన్నెండింటికి ఎలాగో వంటయిందనిపించి పిల్లలకి అన్నాలు పెట్టి, ఈజీచైర్‌లో "ఉస్!" అంటూ నడుం వాల్చా .... "అమ్మా! గుడ్డ లెయ్యండమ్మా!" అంటూ చాకలి ప్రత్యక్షం!!! ..... ఆ టైముకి అతన్ని నమిలి మింగుదామన్నంత కోపం వచ్చింది. ఎలాగో తమాయించుకుని, "ఏమిట్రా? నీకు వేళాపాళా లేదేమిటి? గుడ్డలెయ్యటానికి? ...."

"మీరే కదమ్మా! ఆదివారం మధ్యాహ్నంరా, అయ్యుంటారు అని మొన్నొస్తే తిప్పి పంపింది?...

"ఊ ....." అంటూ లేచి గుడ్డలేసి చాకల్ని పంపేసరికి అంట్లుతోమే అవ్వ ...... గిన్నెలెయ్యంటూ .... "ఇంకా భోజనాలే కాలేదవ్వా! పిల్లలు తిన్నారు. ఓ గంట పోయాకరా! ...."

"ఈయాళ జాతరుందమ్మోయ్ మరి రాను. ఉన్నవేవో పడెయ్యి!" ....

"సరే పిల్లలు తిన్న కంచాలు కడిగి గుడ్డలారేసి వెళ్లు. అవి టైము చూస్తే ఒంటిగంట! అబ్బ! వీళ్ళ ఆటలో పడ్డారంటే, ఇంక టైమూ, ఆకలీ తెలీవు అనుకుంటు కళ్ళు మూశా ఓ పది నిముషాలు మగతగా పడుకున్నా! ఆట ఎప్పుడు ఆపేరో. "శాంతా లే. తొందరగా వడ్డించూ! మళ్లీ వాళ్లొచ్చేస్తారు." అంటుంటే త్రుళ్ళిపడిలేచి భోజనా లేర్పాటుచేశా...! వంటింట్లో పని సవరించుకుని ఇవతల పడేసరికి రెండు దాటింది. తల భారంగా ఉన్నట్టుంది. అబ్బా! అనుకుంటూ పడుకుందామన్న



"హాలో, ఏమిటి విశేషం? వుమెన్స కాలేజీలోకెందుకూ?... కొత్త హీరోయిన్ కోసమా?..."

'కాదు! మా కొత్తసినిమాలో పాత హీరోయిన్‌కోసరం కొత్త రకం జాకెట్లు ఏవన్నావుంటే సెలక్టు చేసుకుపోదామని!!..."

వెళ్ళింతే .... "శాంతా ! మధ్యాహ్నం ఏం టిఫిన్ చేస్తావ్ ?" అన్నారాయన సిగరెట్టు పొగ వదుల్తూ ....

" అబ్బ ! ఎప్పుడూ తిండేనా ? ... రెండుకి భోంచేసేము కదా ! ఆకలవుతోందా ?" అన్నా విసుగుతో .... " అబ్బే, నా కోసం కాదు. వాళ్ళంత దూరం నుంచి వస్తారు కదా ! ఉట్టి కాఫీ ఇస్తే ఏం బాగుంటుంది ? ప్రొద్దున్న కూడా కాఫీలే ఇచ్చావ్ !" అంటూ పేపరు తీశారు ....

'ఏం పనిరా బాబూ !' అనుకుంటూ వంటింట్లో కెళ్ళి శనగపిండి తీసి ఉల్లి ముక్కలూ అవీ వేసి పకోడీలు మొదలెట్టా ! .... కాఫీ చేసి, పిల్లలకీ, చతుర్ముఖ పురాణం సభ్యులకీ కాఫీ, టిఫిన్లు అంద చేసి, ఆ కప్పులూ అవి కడిగి, ఆ స్టౌమీదే వంట కానిచ్చా ! వంటింటి పని ముగించి పిల్లలకి ముఖాలు కడిగి ముస్తాబు చేసి ఆటలకి వెళ్ళమంటే, "ఆదివారం సినిమాకు వెళ్దామన్నావ్....." అంటూ నిలేశారు ... నిజమే ! ...... ఎన్నాళ్ళైందో సినిమా కెళ్ళి. ప్రతి ఆదివారం ఇలాగే అవుతోంది. —— ఏం చెయ్యటం ? —— వచ్చే ఆదివారం తప్పక వెళ్దామని సమాధాన పరచి ఆటలకి పంపేసరికి తల ప్రాణం తోక్కొచ్చింది. ఉస్ ! అని నిట్టూరుస్తూ నేనూ స్నానం కానిచ్చి కాస్త ముస్తాబు అయ్యి టైము చూస్తే ఆరున్నర ! తల పగిలి పోతోంది. ఒక్క అనాసిన్ వేసుకుంటే ? ..... వెతికితే కని పిస్తేయా ? ఈ కొంపలో ? ఉహూ ! —— అలాగే కళ్ళు మూసుకుని నడుం వాల్చా ! అలా కొంచెంసేపు పడుకున్నానో లేదో పిల్లలొచ్చి అన్నాలు పెట్టమని గోల ...... వాళ్ళకి అన్నాలు పెడ్తుంటే —— "శాంతా ! తలుపేసుకో ఇప్పుడే వచ్చేస్తా" నంటూ సభ్యులతోపాటు ఆయనా వెళ్ళేరు. ——— వీళ్ళ పురాణం అయ్యేక ఆ గది చూడాలి. గదంతా సిగరెట్టు వాసన ..... యాష్ట్రే నిండా కాల్చి పారేసిన సిగరెట్టు పీకలు.... అగ్గిపుల్లలు ...... అంతా గలీజుగా ఉంది .... అక్కడంతా శుభ్రపరచి గదిలో నాలుగు అగరొత్తులు వెలిగించి పెట్టా ! పిల్లలకి గుడ్డలు మార్చి, పక్కలు వేసి పడుకోమన్నా ! ——— వాళ్ళంత తొందరగా పడుకుంటే, ఇంక నాకు లేనిదేమిటి? గోల చేస్తూ తన్నుకుంటూ ఎలాగో పడుకున్నారు.... తొమ్మిదవుతోందనగా ఎవర్నో వెంటబెట్టుకు ఈయనగారు తయారు ! ఆ కొత్తాయన్ని చూస్తూనే నా ప్రాణాలు హాయిగా పైకెగిరిపోయినంత పనయింది. — ఎందుకంటారా ? —— ఆయన్ని గదిలో కూర్చోబెట్టి, ఎంతో ప్రేమగా వంటింట్లో నా దగ్గరగా వచ్చి, "నే బి. ఎస్. సీ చదువుతున్న రోజుల్లో నా రూమ్మేటు ...... చాలా స్నేహం, మనకి చుట్టం కూడానూ ..... నిన్ననే ఇక్కడి కొచ్చాట్ట ! రేపెళ్ళిపోతాట్ట ! ..... ఇందాక బస్ స్టాపులో కనిపించాడు ! ..... నే పొమ్మన్నా పోడు... అతనే పోల్చాడు సుమీ ! .. మళ్ళీ ఎన్నాళ్ళకో ? .." ఇలా చెప్పుకు పోతున్నాయన్ని మధ్యలో ఆపి .... " ఉహూ ! అయితే ఏమంటారూ ?" అన్నా సౌధ్య మ్లైన ంత వినుగు కనబడకుండా ... "అహా ! ఏం లేదు —— కాస్త ఈపూటకి భోజనానికి పిల్చా ! ..." అన్నారు నీళ్ళు నములుతూ ... నా "అప్పట్లు వంట కాలేదేమిటి?..."

" ఏం లేదు —— కొబ్బరి పచ్చడి, వంకాయ కూర, ... ప్రొద్దుట పులుసుంది ——" అన్నా !

" వంకాయా ? రాక రాక వచ్చేడూ, కాస్త బంగాళాదుంపలు వేపేద్దూ !" అంటూ గడ్డం పట్టుకోబోయారు......

విదిలించుకుని, స్టౌలు వెలిగించి మరి కాసిని బియ్యం పడేసి ఒక స్టౌ మీద దుంపలు తరిగి వేసి, ఇద్దరికీ వడ్డించి, తాంబూలం సిద్ధం చేసి, వంటింట్లో కొస్తే అన్నం తినబుద్ధి కాలే, కాని మర్నాడు పని గుర్తు కొచ్చి కాస్త మజ్జిగన్నం తిని వంటిల్లు చక్కబెట్టుకుని ప్రక్క మీదకి చేరి టైము చూశా..... పది నిముషాలుంది పదకొండుకి. అబ్బ ! ..... ఏం ఆదివారంరా బాబూ .... ఈ ఆదివారం కోసం ఆరు రోజులు ఎదురు చూశా ... తీరా ఎదురు చూస్తే ఆదివారం ఇలా గడిచింది.. వచ్చే ఆదివారమైనా హాయిగా, గడుస్తే బాగుణ్ను.. అనుకుంటూ మళ్ళీ ఆదివారం కోసం ఎదురు చూస్తూ అలసటగా కళ్ళు మూసి నిద్రాదేవి వడిలోకి జారేను. ★

వనితావాణి

ఉగాండా మహిళలు

జె. వరలక్ష్మిగారి "ఆదర్శవంతమైన జీవితం కోసం ఉగాండా మహిళల పంచశీల !" వ్యాసం నాకెంతో బాగా నచ్చింది. కారణం ! ఉగాండా మహిళల యొక్క పంచశీల ఆదర్శాలు, ప్రాచీన భారతీయ మహిళల ఆదర్శాలాకు పోలి ఉండటమే. ఉగాండా మహిళ, సంఘంలో స్త్రీ అభ్యుదయం గురించి ఎంతగా పాటుపడుతుంది. గృహిణిగా తన గృహంలో పంచశీల (సూత్రాలు) నవలంబింప మంటే, భవిష్యత్‌లో ఉగాండా మహిళలు మంచి అభివృద్ధిని, అభ్యుదయాన్ని సాధిస్తారన్న మాటే !

జి. జయలక్ష్మి (తుంగభూర్తి)

ఆడవారు - హాస్యం

"నిశాఖ" గారు రాసిన 'ఆడవారూ—హాస్యమూ' వ్యాసం చాలా బాగుంది. పదిమంది కలిసినచోట, అంటే పెళ్ళిలోను పేరంటము లప్పుడు, వీటికి ఒక అదుపూ ఆపూ ఉండదు. సున్నితమైన హాస్యములో మాట్లాడుతూంటే వినేవారికికూడా ఆనందముగా ఉంటుంది.

పేరి జయరామకృష్ణ (ఖర్గపూర్)

మడీ - ఆచారం

'మడీ—ఆచారము' చదవటానికి బాగానే ఉన్నది. కాని ఈ వ్యాసంవల్ల లాభం ఏమిటి ? ఈ కాలపు యువతులు ఎవరూ మడిగా ఉండటంలేదు. (నూటికి ఏ ఒక్కరో మడిగా ఉంటే ఉండవచ్చు.) ఇక పూర్వకాలపువాళ్ళు మన అమ్మమ్మలు, నాయనమ్మలు, వాళ్ళమీద ఈ వ్యాసం కించిత్తయినా పనిచెయ్యదు. చిన్నప్పటినుంచి వాళ్ళలో జీర్ణించిపోయిన సిద్ధాంతాలు ఈ వ్యాసంతో మారుతాయనుకోవటం కల్ల.

ఎం. రాజ్యలక్ష్మి (హిల్‌కాలనీ)

'మడి—ఆచారము' అను వ్యాసమును చదివి, నాకు ఆశ్చర్యమును పొందితిని. ఆచరించుటకు తనకు చేతకాలేదు కాబోలు, ఈవిధంబుగా వ్రాసియున్నారు. నేను సుమారు ఇరవై లేక ముప్ఫయి సంవత్సరములకు పైగా మా శ్రీవారిక్కి మడి ఆచారములను అనుసరించుచు, సేవలు చేయుచు సంసారమును గడుపుచుంటిని. నేను పదిమంది పిల్లలను పెట్టుకొని కూడ ఎవ్వరికిని కష్టమును కలుగనివ్వక గడిపితిని గదా. ఈ కాలపు పిల్లలకు 'మడి—ఆచారము' లను ఆచరించుటకు చేతగాక ఈ విపరీతపు తర్కమునకు మొదలుపెట్టిరి.

నా యీ విమర్శ ఆ యువ వ్యాస రచయిత్రికి చాల మనఃక్లేశము కల్గించవచ్చును.కాని యీ వ్యాసమును చూచిన తర్వాత నాకు వచ్చిన యీ అభిప్రాయమును వ్రాయక తప్పలేదు.

జి. సుబ్బలక్ష్మమ్మ (మద్రాసు) ★

వంటలు

శ్రీఖండ్

ఇది మహారాష్ట్ర దేశములో తరచుగా చేసుకునే తీపివంట. దీనిని వేడివేడి పూరీలతో తింటే చాలా రుచిగా ఉంటుంది.

కావలసిన సామగ్రి : (1) చక్కా (2) పంచదార, (3) జాజికాయ, (4) కుంకుమ పువ్వు.


రేపు శ్రీకండ్ తయారు చేస్తే మనగా ఈ రోజు చక్కా తయారు చేసుకోవాలి. చక్కా తయారు చేయు పద్ధతిని ముందు చెప్తాను. రేపు చేస్తామనగా యీ రోజు ఉదయం ఒక శేరు చిక్కటి పాలు తీసుకుని బాగా కాచి కొంచెం చల్లారగానే తోడు పెట్టవలెను. రాత్రికి ఇది బాగా తోడుకుంటుంది. దీన్ని అంతా ఒకశుభ్రమైన తెల్లని గుడ్డలో పెట్టి మూటకట్టి పైకి వ్రేలాడేటట్లుగా కట్టండి. క్రింద గిన్నె పెట్టడం అవసరం. అంటే ఈ గుడ్డలో ఉన్న నీరు అంతా ఈ క్రింద పెట్టిన గిన్నెలోకి పడుతుంది. ఈ విధంగా ఆ రాత్రి అంతా అలా ఉంచాలి. ఉదయం మూట విప్పాలి. నీరు అంతా పోయి ఇది సగం అవుతుంది. అంటే శేరు పాలకి అర్థ శేరు మిగులుతుందన్నమాట. దీనే చక్కా అంటారు.

ఈ చక్కా ఎంత ఉందో అంత పంచదార పడుతుంది. అర్థశేరు చక్కా తయారు చేస్తే అర్థ శేరు పంచదార కావాలి. ఈ చక్కాలో పంచదార వేసి, ఒక వెడల్పాటి గిన్నెకి ఒక శుభ్రమైన గుడ్డని వాసినిలా కట్టి దాట్లో ఈ రెండింటిని కలిపిన ముద్ద వేసి బాగా చేత్తో నలపాలి. ఇలా ఎందుకు కలపాలి అంటే ఉండలు, గచ్చకాయలు లేకుండా బాగా మెత్తగా అవుతుంది. పంచదార పూర్తిగా దీనిలో కలిసిపోయేంత వరకు కలపాలి. కలిపిన తరువాత ఒక గిన్నెలోకి తీసుకుని కుంకుమ ఎంత జాజికాయ అవసరమో అంత సామిమీద అరగదీసి దాట్లో కలపాలి. తరువాత కుంకుమ పువ్వు వేయాలి. ఇష్టమున్న వాళ్ళు పొగమప్పుడే దీనిలో కలుపుకోవచ్చును. ఎప్పుడూ పూరీ కూర తినే బదులు, మార్పుగా శ్రీకండ్‌ని చేసుకుని వేడివేడి పూరీలతో తింటే చాలా రుచిగా ఉంటుంది. ★




మెడ బెణికినా సాయంకాలం షికారు మానక్కర్లేదు

ఆశాభంగమే! కాని సాయంకాలం హాయిగా వెళ్లచ్చు. చేతి సంచిలో అందుబాటుగా ఒక అనోలియమ్ ట్యూబు ఉంచేసరి! అనోలియమ్ శీఘ్రంగా గుణాన్నిచ్చే బాధా నివారిణి. మృదువుగా అందంగా ఉండే మీ చర్మానికి ప్రత్యేకంగా తయారు చేయబడినది. ఇందులోని అమోఘమైన మందులు కండల నొప్పికి, తలనొప్పికి, గుండెజలుబుకి ఇంకా ఇతర జలుబులకి శీఘ్రంగా గుణమిస్తాయి. పసిబిడ్డకు కూడా ఉపయోగించవచ్చు.



అనోలియమ్

శీఘ్రంగా గుణాన్నిచ్చే సాధువైన బాధా నివారిణి.



అనోలియమ్
తక్కువవెల
డబ్బాలలోకూడా లభిస్తాయి.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT/AM/AN/2808

ప్రణయవీణ పలికింది! (గేయనాటిక)

వేటూరి సుందరరామమూర్తి

కవి కుమారుడు :

జీవితం నిస్సారం
శోకరస కాసారం
ఆగిపోదు నా గుండెలో రేడియో
సాగించే అనుప్రసారం
చెప్పలేను నా భావన
చెందలేను ఈ వేదన
కవి స్వప్న జగత్తులో
కవిపించిన మహత్తులే
కలిసిరాని శరత్తులై
కటిక గ్రీష్మమే రగిలెను.

తండ్రి :

వేదనా తపోధనా
ఏమిటి నీ వాదన ?
సంసార గంగా ప్రవాహానికి
పలికొండ పితామహుడు
నన్ను తండ్రి భరత ధాత్రి
ఉన్న కొడుకు సముద్రం
నా జీవన విష్ణుపది
నది వేరె ముఖద్వారం
నదిసంతర్వర్తిని ఉ
న్నది నీ తల్లి కూడ—
కన్నీరును మున్నీటికి
కడవరకూ సాగనంపి
కవితా వాహిని కప్పుడు
కడతావా ఆనకట్ట ?
పెళ్ళి చేసుకుని ఇంటికి
కళ్ళు రెండు ప్రసాదించు
ఎండమావిలోనీటిని
పిండలేవు— జీవితమును
వెలమావిని పిండిగాని
ఏదమగువును నింపలేవు—
పెళ్ళి చేసుకో మనకు
మళ్ళి చూసుకో బాబా—
అయినవారి సంబంధం
అచ్చివచ్చె ననుబంధం
అంకులే కూతురు మేనక
అద్దమంటి మనోహరి—

కవి :

అనాదిగా కొడుకులకు
పునాదిగారు నాన్నగారూ
సంప్రదాయం మీ భాష
సనాతనం మీ వేష
మొలపెట్టుతాడు మీ ఎర్ర
యజ్ఞోపవీతం ఏరియల్
మళ్ళి చూసుకున్నా— నే
పెళ్ళి చేసుకున్నా

అధికారం చెలాయించి
క్రోధ రసం రంగరించి
కరుణ రసం కలబోస్తూ
బుజ్జగింపు పాడిగిస్తూ
మామిడి తోరణాలు కట్టి,
మాకు పెళ్ళి జరిపించుట
మీకు తీయనగు ముచ్చట,
ముచ్చట తీరున దచ్చట.

తండ్రి :

యతిప్రాస చమత్కృతుల
అతికించే ఉక్తధారు
వేదికపై అభినేతల
విషాదాల పునరుక్తులు

కవి :

జీవితాలయంలోన
దేవి విగ్రహం కాదు
భావసందనాన నాకు
కావాలొక చందమామ
లియోనార్డో డావిన్సీ
కిస్సుకు నారి రూపం
అప్సరసే కావచ్చు— అ
గచ్చ నాకు అవసర్యం
కవిత ప్రియం ప్రతుకు భయం
ఊహ ప్రియం దేహభయం.

తండ్రి :

కవితా పతంగ మిచ్చుకుని
గగనంలో ఎగురవేసి
దారం అనే దారంతో
భూమిని పైకి లాగకురా

కవి :

ఒంటరి ఒంటెద్దుబండి
జంటది చేస్తే నాకి
నిద్రరాని నాన్నా— ఆ
నిద్ర కదా నా శత్రువు
ఉన్నందుకు ఈ దేహం
ఉన్నది ఒక సందేహం
నా భావిత సౌశిల్యానికి
నా సుఖ భవితవ్యానికి
నా వ్యాపార దేవునికి
నా కవితా సుందరికి
అంకులే నా ఖర్మ కాలి— శా
ర్పంకుల్ కాదు గదా!

తండ్రి :

ఖర్మ కాలినా అంకులే
శార్పంకుల్ కాదు సరే

నీ జీవన వన కారిక
వీలో వెలిగే కోరిక
మధురాశా విహాయసం
మధ్యన వెలిగే తారక
నవజీవన యువభావన
కవితారిక అభిసారిక
అంకుల్ కూతురు మేనక
వస్తున్నది మారాణిలా—

(మేనక కవికుమారుడి గ్రంథాల యంలోకి అవతరిస్తుంది. కవికుమా రుడు స్వాగతంఅంటాడు)

కవి :

స్వాగత మో అనాహూత
స్వాగతం కాదది సారి
గత ప్రాణ మస్తకాలు
బ్రతికి ఉన్న పుస్తకాలు
ఇచ్చిన పెచ్చని కౌగిలి
పంచని నా లోగిలి
ఇది నేను తరింపడమే
నీవు అవతరించడమే
తెలిసి తెలియనట్లున్నది
కలిసి కలియనట్లున్నది
బ్రతుకు శత కృత్యాద్యవస్థల వ్యవస్థ
సమస్త మస్తిష్కాల సామూహిక అవస్థ
గాలిదాలు తగిలిందా విశ్వనాథ విశ్వస్తుతా
గాలిపిదాంబుంచిందా విశ్వస్తులో ప్రశస్తం
నా జీవితం మాత్రం
ఈ రెంటికీ మధ్యస్థ—

మేనక :

కవిగారూ నమస్తే
కవిత్వాలు వల్లిస్తే
వినటానికి బాగున్నా
ఉంటానికి బాగుండవు

కవి :

ఎండిన కవితాటవిలో
ఎలకోయిల కేకలాగా
రావదాక వచ్చిన ఈ దాక్షిణ్యదాక
నా కవితా వ్యవసాయంలో నేడొక
పెరువాక

(మేనక కవికుమారుని గీతిక ఒకటి సినసన్నగా మొదలుపెట్టి తిన్నగా పెన్న లా, కృష్ణవేణ్ణలా జోరుగా గోదారిలా పాడుతుంది)

మేనక :

నా జీవ వీణపై పరిణయము నీ పాట
ఏ రాగ మెత్తునో ఏ యోగ మిడునో!!
నీవె నా రాగమై నీవె నా తానమై
నీవె నా పల్లవిగ నే పల్లవించితే
నా భావ శిఖరాలు నీపావన పదాలు
అందించితే చాలు అదె నాకు పదివేలు!!
ఈడిన నీ వీణ నెటు పాడుకొందునో
ఈ విశ్వ వీణకే నీవు వైణికుడవై
గుండె కోవెలలోన కొలువున్నదేవా
అనురాగమే పాడు కనుమూయుదాక!!

కవి :

తరించింది నేను ఇవ
తరించింది నీవు అవ
తరించింది నేను మను
ధరించేది నేం

(గ్రంథాలయం బయట నుంచి తండ్రి తల్లి, అంకుల్ ఇమే పాటు అతగాని సిగ్గు వింటారు)

ముగ్గురూ !

ఏమిటి ఆ విశేషం
ఎందుకు ఆ సంతోషం ?

కవి :

మనాగ కవిత్వానికప్పుడు
రాగ ఒతిక హాత్తుకుంది
ఆమెతోటి జీవనమున
ఆమని విరి నవ్వుకుంది

ముగ్గురూ !

మా సమస్య విశ్లేషం
మరి ఏమిటి నశేషం ?

కవి, మేనక :

వియోగ గ్రీష్మానికి
పనివిరదే తుదిగీతం
సంయోగ వసంతానికి
నశేష మీ సంగీతం
తరువాత కార్య క్రమానికి
మా భాష 'త్వమే వాహే!'
'ప్రణయ వీణ పలికింది'
జరిపించండి వివాహమ్.
ముగ్గురూ : తథాస్తు—

★

హాడ్ డిబ్బెన్ చెప్తున్న కథ ప్రారంభం!

"నేను సైతాన్ చేతుల్లో బానిసను"

[హాడ్ డిబ్బెన్ దైవభక్తి కల కుటుంబంలోనే పుట్టి పెరిగాడు. కాని ఎందుకో సైతాన్ పూజలోకి దిగాడు. ఒకరాత్రి జరిగిన 'పూజ' అతని మనసుని తిప్పేసింది. సైతాన్ బారినుండి తప్పించుకోవాలనుకున్నాడు. కాని అది అంత తేలిక పనికాదు.........]



"చర్చిలో మోకరిల్లి ప్రార్థన ప్రారంభిస్తూ ఉండగా, ఇక కళ్ళు మూసుకోబోతూ ఉండగా—నేల మీద ఒక చిన్న కాగితం ముక్క కనిపించింది.

ఆ కాగితం ముక్కమీద తలకిందులయిన 'క్రాస్' బొమ్మా, తెగగొట్టిన కోడి తల బొమ్మా గీసి ఉన్నాయి. అంటే, అది నా మరణశిక్షకి చిహ్నం అన్న మాట! .....

నిశ్శబ్దంగా ఉన్న చర్చిని కలయచూశాను. ఆ కాగితంముక్కని అక్కడ పడేసిన దెవరు? కాని, అక్కడ ప్రార్థిస్తున్నవారందరూ దైవభక్తి మెండుగా ఉన్నవారేనే!

నా గుండె భయంతో దడదడలాడింది. త్వరగా ప్రార్థన ముగించుకుని ఇంటికి వెళ్ళిపోయాను.

కాగితం ముక్కని జాగ్రత్తగా పరిశీలించాను. బొమ్మకింద ఈ మాటలు రాసిఉన్నాయి.:

"నువ్వు ఎక్కడా దాక్కోలేవు. నీ ప్రాణం సైతాన్ చేతుల్లో ఉంది!"

నేననుకున్నదంతా అయింది. సైతాన్ సంఘం వారు నా ప్రాణం తీయటానికి పూనుకున్నారు.

వారి సంఘంలో రెండు సంవత్సరాలపాటు ఒక 'పెద్ద' గా ఉన్నాను. 'ఆర్క్ నీస్' లో ఆర్. ఎ. ఎఫ్ (విమానదళం) ఆఫీసర్‌గా ఉంటున్నప్పుడు సైతాన్ సంఘంలో చేరాను.

జీవితాంతం సైతాన్ బానిసగా ఉండిపోతానని శపథాలు చేశాను. పాపాలు చేసి, పుణ్యకృత్యాలను నిరసించి, అమంగళమయిన వాటినే పూజించటానికి పూనుకున్నాను.

ఈ శపథాలన్నిటినీ పాటించాను. చెప్పరాని కార్యాలలో పాల్గొన్నాను. పాల్గొన్నందుకు విర్రవీగి పోయాను.

ఒక రాత్రి—ఒక భయంకరమయిన రాత్రి—దాని భయంకర స్మృతిని నా మెదడులో నుంచి తొలగించలేను.—మా సంఘం ఒక 'పూజ' చెయ్యటానికి సంకల్పించుకుంది.

నరబలి ఇవ్వాలని నిశ్చయించుకుంది!

పాపం ఆ చిన్న అమ్మాయిని తలుచుకుంటే ఇప్పటికీ వణికిపోతాను. వెన్నెలలో, ఆర్క్‌నీ గుట్టల మధ్య, ఆమె దిగంబర శరీరం నా కళ్ళకి కట్టినట్లుంటుంది.

ఆమెకి కొన్నిగజాల దూరంలో ఒక గొర్రెపోతుని కట్టేసి ఉంచారు. ఆత్రుతలో దాని కళ్ళు మెరిసి-పోతున్నాయి.

కొంచెం పైన మొహాలకి ముసుగులు కప్పుకుని ఉన్న ప్రేక్షకులు; సరిగ్గా చంద్రుడు నెత్తిమీదకి వచ్చే సమయానికి శ్వేతాంబరాలు ధరించిన ఒక ఆకారం ముందుకి జరిగి గొర్రెపోతుని కట్టిన తాడుని కత్తితో కోసేశాడు.

ఒక ఆర్తనాదం. ఆ తర్వాత భరించలేని నిశ్శబ్దం. ఆ యువతి రక్తం నేలమీద పారింది.

ఆమె చనిపోలేదు. కాని అది నరబలి. ఆ సంఘటనకి సంబంధించిన మచ్చలు ఆమె శరీరానికేకాక మనస్సుకికూడా శాశ్వతంగా ఉండిపోతాయి.

ఆ అమ్మాయి తలితండ్రులూ ఆ రాత్రి ప్రేక్షకులలో ఉన్నారు.

అంతదాకా ఆ సంఘంలో నావంటి ఉత్సాహంతోకూడిన సభ్యుడు లేడేమో, అంతా నిష్ఠ అనుకునేవాడిని.

కాని— ఈ అసహ్యకరమైన దృశ్యం నన్ను కదిల్చివేసింది. ఉన్మాదంలోనుంచి బయటపడ్డాను. సైతాన్ కొలువు మానుకోవాలని నిశ్చయించుకున్నాను. కొత్త జీవితం ప్రారంభించాలనుకున్నాను. ఇది సులభంకాదు. సంఘం ఈ 'ద్రోహాన్ని' సహించదు.

ఆర్క్‌నీస్ వదిలి మా దేశం వచ్చేస్తున్నానుకదా- ఫరవాలేదు, అనుకున్నాను.

అక్కడే పొరబడ్డాను.

సైతాన్ పగకి దగ్గర,దూరం, అంటూ ఉండవు.

ఒకరోజు— నేను ఆర్క్‌నీస్ వదిలిన రెండు రోజుల తర్వాత— 'చేసింగ్‌స్టాక్' దగ్గిర ట్రాఫిక్ దీపాల దగ్గిర కారుని ఆపాను— పచ్చదీపంకోసం చూస్తూ. నా పక్కన ఒక కాగితం ముక్కవచ్చి

సైతాన్ తన బానిసలని తేలికగా వదులుకోడు... హోడ్ డిబ్బెన్ తన పైశాచిక వ్యసనాలని మార్చుకో చూసినప్పుడే ఈ సత్యాన్ని తెలుసుకున్నాడు...



బొమ్మలోని ఉంగరం మీద 'పుర్రె' గుర్తు వుంది. ఇది హోడ్ డిబ్బెన్ ముత్తాతగారి వేలిని వుంచి పాతిపెట్టారట! అకస్మాత్తు సంఘటన ద్వారా 'హోడ్ డిబ్బెన్'కు ఇది చేరటంతో మరింత భయంకర గాథ ప్రారంభమైంది.

పడింది. కారుని ఒక పక్కగా ఆగి కాగితం ముక్కని పరిశీలించాను.

రక్తంతో రాసివున్నాయి దానిమీద అక్షరాలు "నీ ప్రాణం మా చేతుల్లో ఉంది. జాగ్రత్త!"

ఇది పరిహాసమా ? సైతాన్ సంఘం వర్తమానమా ?

ఏటూ నిర్ణయించలేక కాగితాన్ని అవతల పారేశాను. నాకు కీడు తలపెట్టేవారు అనామస్యులా ?

ఒక సంవత్సరం పోకీగానే గడిచింది. నేను మా వూళ్ళో లలితకళలకి సంబంధించిన వస్తువు వ్యాపారం మొదలుపెట్టాను. అదీ బాగానే సాగుతోంది.

ఒకప్పుడు నేను చేసిన పాపాలకి ప్రాయశ్చిత్తంగా క్లైబిలు చదవటం అలవాటు చేసుకున్నాను. ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళేవాడిని. అక్కడే మొదట చెప్పిన హెచ్చరిక బయటపడింది.

ఈ హెచ్చరికతో తీరిపోలేదు. ఒకరోజు నాకొక చిన్న పార్సెలు వచ్చింది. తెరిచి చూశాను. దూది చుట్టివున్న ఒక ఉంగరం బయటపడింది. ఉంగరంమీద పుర్రె, ఎముకలు చెక్కి ఉన్నాయి. అంతే, ఉత్తరం ఏదీలేదు.

నాకు ఆశ్చర్యం కలిగినమాట నిజం. ఇది మామూలు మనుష్యులెవరో పంపించి ఉంటారని అనుకున్నానేగాని మరోవిధంగా భావించలేదు. ఉత్తరం వేరుగా వస్తుందనుకున్నాను. ఇంతలో ఆ ఉంగరం ఎక్కడో చూసినట్లనిపించి తిరిగి పరీక్షించాను. ఉంగరం లోపలివైపు నా పేరు చెక్కి ఉంది!

మా ఇంట్లో మా ముత్తాత బొమ్మ ఒకటి ఉండేది. ఆయన వేలికి ఇటువంటి ఉంగరం తొడుక్కున్నట్లు బొమ్మలో కనిపించినట్లు గుర్తు.

మా నాన్న దగ్గరకి వెళ్ళాను. ఉంగరం చూపించాను. ఆయన బెదిరిపోయాడు. ''ఎక్కడిది ? అదే ఉంగరం అనటానికి వీలులేదే!'' అన్నాడు.

ఆ ఉంగరం మా ముత్తాతదనీ, ఆయన చనిపోయినప్పుడు దాంతోబాటే పాతేశారని చెప్పాడు.

ఇదంతా ఎవరో పిచ్చివాడి పరిహాసం అని ఆయనకి నచ్చ చెప్పాను; ఇది ఆ ఉంగరం నమూనా అయి ఉంటుందన్నాను. కాని, లోలోపల ఈ ఉంగరం అదేనని గ్రహించాను.

ఇంటికి వెళ్ళేముందు 'సెంచరీస్ ఆర్మ్స్'లో ఒక డ్రింక్ పుచ్చుకుందామని ఆగాను. అక్కడ ఒక అపరిచిత వ్యక్తి నా వంకే చూడటం గమనించాను. అతను నేను తిరిగిచూడటం గమనించి తన డ్రింక్ ముగించి వెళ్ళిపోయాడు. పది నిముషాలలో నేనూ ఆ బార్ వదిలివెళ్ళాను.

బయట చీకటిగా ఉంది. రోడ్డు దాటుతూ ఉండగా ఒకపెద్ద నల్లకారు వేగంగా నామీదకి వచ్చేసింది. ఎలాగో దానికి తప్పించుకున్నాను.

ఒక్క క్షణం డ్రయివర్ ముఖం కనిపించింది. అతను అంతకుముందు బార్లో నేను చూసిన అపరిచిత వ్యక్తి.

సైతాన్ కింకరులు తమపని పూర్తిచెయ్యలేకపోయారు. దేవుడికి నా నమస్కారాలు చెప్పుకున్నాను. కాని, ఎంత కాలమని వారిని తప్పించుకుంటూ ఉండటం?

నాకు భయం ఎక్కువయింది. ప్రతి చిన్న శబ్దానికి బెదిరిపోయేవాడిని. వీధిలో నడవటానికే భయపడేవాడిని. రాత్రిపూట గది కిటికీలుకూడా గడియవేసుకునేవాడిని.

చివరికి ఈ భయం వర్ణనాతీతమైపోయింది. తిరిగి మా సంఘంలో చేరటానికి నిశ్చయించుకున్నాను.


అది చాలా భయంకరమైన నిర్ణయం. ఎప్పటియితే పాపాలకి ప్రాయశ్చిత్తపడుతూ క్రైస్తవ జీవితం అవలంబించనున్నానో అప్పుడే ఈ నిర్ణయానికి వచ్చాను.

ఇదంతా విధి అనుకున్నాను. ఒకసారి సైతాన్ బానిస అయినవాడికి విముక్తిలేదన్న సత్యం గ్రహించినట్లు భావించాను.

మా వూళ్ళో సైతాన్ సంఘం ఉందో లేదో తెలుసుకోవూనుకున్నాను. త్వరలోనే ఒకటి ఉందని తెలుసుకున్నాను.

ఒక హోటలు 'స్ట్రెంజర్'ని అడిగి, 'న్యూ పిరెన్స్' అంటూ దగ్గర పనిచేస్తే ఒక తోటమాలిని కలుసుకున్నాను. ముందు సందేహించినా, పది షిల్లింగులు (మనారు ఆరు రూపాయల డెబ్బయి పైసలు) చేతులు మారిన తర్వాత ఒక స్థలం గురించి వివరంగా చెప్పాడు. అక్కడ రాత్రిపూటలు పాటలూ, నృత్యాలు జరిగే శబ్దాలు వినిపిస్తాయన్నాడు.

42వ పేజీ చూడండి



'లైటన్స్ కేరీ హౌస్'—అనే ఈ పాడుబడిన ఇంట్లోనే చిన్న గుడి ఉంది. ఈ ఇంట్లోనే ప్రశాంతంగా ధ్యానం చేసికొందామని వెళ్ళిన 'హోడ్ డిబ్బెన్'కు కొత్త భయాలు ఎదురు అయ్యాయి!

హృదయ కుసుమాలు

16వ పేజీ తరువాయి

భావం వెల్లడిస్తూ ఆదరంగా ఉన్నావని అనుకోకూడదు. చనువు తీసుకోవటం వేరు. గౌరవ మర్యాదలు చూపడం వేరు. ఒక వ్యక్తి యొక్క మంచి గుణాల్నీ, మంచి మనస్సునీ ఆసరాగా తీసుకుని వారి వల్ల మనకు కావలసిన ప్రయోజనాలను పొందటమే చనువుగా ఉండటం. ఒక వ్యక్తి మంచి గుణాల్నీ, మంచి మనస్సునీ, హృదయౌన్నత్యాన్ని గుర్తించి వారి దృష్టిలో మనం ఉంటూ వారి ఆదరాభిమానాలు మనం పొందటం నుంచి, వారి యెడ మనం చూపించవలసిన కృతజ్ఞతా భావమే ఆ వ్యక్తిని గౌరవించటం అవుతుంది. విద్యార్థుల మాట అట్లా ఉంచు. విద్యార్థినుల విషయమే మనం తీసుకుందాం. ఆడపిల్లలు ఉపాధ్యాయులతో చనువుతో ఉండేది, వారితో చనువుగా మాట్లాడేది చిన్న క్లాసుల్లో ఉండే రోజుల్లోనే. పెద్దవాళ్ళై కాలేజీ జీవితం గడిపే స్థితిలో కొచ్చాక కొంత బాధ్యత, కొన్ని కొన్ని పరిస్థితులూ వాళ్ళు గమనించి సంచరించాలి. కాలంతో వయస్సుని బట్టి వచ్చే మానసిక పరిణామమే. ఈ పరిస్థితులన్నింటినీ సమన్వయించుకుని మనం చనువుగా ఉంటుంటేనే అందరి దృష్టిలో మనమూ గౌరవంగా చూడబడతాం. ఏ ఒక్క విషయంలో హద్దు మీరినా అందరి దృష్టిలో పడటం జరుగుతుంది.'' అన్నది అక్కయ్య. ఆయాస పడుతూ రమాదేవి అక్కయ్య వైపే చూస్తూ కూర్చుంది. బావ అక్కయ్య మాటలు వింటూ కూర్చున్నారు.

''రమా, ఏదో మాట వచ్చింది కనుక నాకు తోచింది చెప్పాను. ఏమీ మనస్సు కష్టపెట్టుకోకు. ఏ వ్యక్తి సౌశీల్యాన్ని ఎవ్వరూ శంకించలేరు ఒక్క విషయం వైనా స్త్రీల విషయంలో తప్ప'' అన్నది అక్కయ్య.

అంతా మంత్రముగ్ధుల్లా అక్కయ్య అభిప్రాయాలు విన్నాము. బావ ముఖంలో ఆనాడు నే చూసిన ఆనందానుభూతులు ఎప్పుడూ చూడలేదు. అక్కయ్య మనస్సులో ఎన్నో సద్భావాలూ, అభిప్రాయాలూ ఉన్నా ఆ రీతిగా ఎప్పుడూ అక్కయ్య మాట్లాడలేదు.

రమాదేవి కాసేపు నిశ్శబ్దంగా కూర్చుంది బావ ఏం మాట్లాడలేదు

''నా రాక పోకల వల్ల, చనువుగా మీ అందరితో మాట్లాడ్డం నుంచీ అందరి దృష్టి నన్నే ఆకర్షిస్తుందని అనుకోలేదు మాస్టారూ. విద్యార్థి జీవితంలోనే లేని పోని ఆలోచనలు పెట్టుకోక సంస్కార భావాలూ, ఆదరాభిమానాలూ, గల మీ కుటుంబంతో స్నేహ బాంధవ్యం ఏర్పరచుకుని సంతోషంగా కాలం గడుపుదామనుకున్నాను సీతా కాని అందరూ పడుతున్న దురభిప్రాయమే మా అమ్మ కూడా తన మనస్సులో ఏర్పరచుకున్నది. ఈ రోజున మీ అక్కయ్య కూడా ఆ అభిప్రాయంతోనే వచ్చారు. మా అక్కయ్యను వీరిలో చూసుకుంటూ అక్కయ్య లేని కొరత తీర్చుకుందామనుకున్నాను. అంతేగాని నాకే దురభిప్రాయమూ లేదు సీతా. డబ్బు కొని తెచ్చుకునే సౌఖ్యాన్ని ఇస్తుంది గాని మనశ్శాంతి కోరి తెచ్చుకొనే సౌఖ్యాన్ని ఇవ్వలేదు. నా మనస్సుని నేనెప్పుడూ మభ్య పెట్టుకోలేదు. నా ప్రవర్తనలో గల అతి చనువు, కలుపుగోలుతనమూ అందరి మనసుల్నీ కష్ట పెట్టింది. పోనీండి. ఇంత మందికి అనుమానం కలిగే ఈ స్నేహం వల్ల కలిగే సత్ఫలితం ఇదే కాబోలు. శలవు. వెడతాను అక్కా. సీతా ! వెళతానమ్మా, మాష్టారూ శలవు.'' అంటూ మెల్లిగా వెళ్ళిపోయింది. రమాదేవి ముఖంలో శ్రావణ మాసపు మేఘాలు బాగా కమ్ముకుని ఉన్నాయి. సమావేశం ఇట్లా ముగుస్తుందని నేననుకోలేదు. రమాదేవి వెళుతుంటే ఎవ్వరం ఏమీ మాట్లాడలేక పోయాం.

వారం పది రోజులు గడిచినాయి. రమాదేవి రావటం లేదు. అక్కయ్య, నేను ఆస్పత్రికి వెళ్తున్నంటే దారిలో కనిపిస్తుందేమోనని ఎంతో ఆత్రంగా చూసేదాన్ని కాని ఎప్పుడూ కనిపించలేదు. ఇంట్లో బావ కూడా ఎప్పుడూ రమాదేవి ప్రస్తావన తీసుకు రాలేదు ఒక్కసారిగా ఏర్పడిన

ఒకడు : ప్రతాదివారం ఏం చేస్తుంటావ్?

రెండోవాడు: మా స్నేహితుడింటికి పురాణ కాలక్షేపానికి వెళ్తాను.

మొ. వా : నీ కీ వయస్సులో పురాణ మేమిటోయ్? వింతగా వుందే?

రెం. వా : అదేనోయ్ చతుర్ముఖ పురాణం ?

ఎం పురుషోత్తం నాయుడు (మద్రాసు)

ఈ పరిస్థితులు నన్ను మరీ కలవర పెట్టేసినాయి. ఒక రోజున ఉండబట్టలేక బావను అడిగాను

''రమాదేవి కాలేజీకి వస్తున్నదా బావా'' అని

''వస్తూనే ఉన్నది చదువు మానెయ్య లేదుగా'' అన్నారు.

''కులాసాగా ఉంటున్నదా''

''ఆ''

ఇంకేం అడగాలో అర్థం కాలేదు. ఏం తోచలేదు అక్కయ్యను అడిగాను వాళ్ళింటికి వెళ్ళి రమాదేవిని చూసొస్తానని. అక్కయ్య ఏం సమాధానం చెప్పలేదు. బావను అడగమన్నది. రమాదేవి విషయంలో ఇంతగా అక్కయ్య తన అభిప్రాయాన్ని మార్చుకున్నందుకు నాకు చాలా కష్టమనిపించింది. బావను అడిగాను రమాదేవి ఇంటికి వెళ్తానని సరే న్నారు.

మర్నాడు ఆదివారం కావటంనుంచి మూడు గంటలకు వాళ్ళింటికి వెళ్ళాను. నే వెళ్ళేసరికి రమాదేవి వదినగారు కృష్ణవేణి వరండాలో ఈజీ చైర్లో పడుకునుంది. పక్కన మరో కుర్చీలో రమాదేవి అన్నగారు కూర్చున్నారు. కృష్ణవేణిని చూడగానే నా మనస్సు గిలుక్కుమన్నది. లోపలికి పోదామా వద్దా అని ఆలోచిస్తూ ఒక్క నిమిషం ఆలసించాను. కృష్ణవేణి మాట్లాడలేదు. చూసి వూరుకుంది. ఆయన ఆదరంగా పలకరించి ''రమాదేవి మేడమీద గదిలో ఉంది వెళ్ళమ్మా'' అన్నారు. కృష్ణవేణి ముభావంగానే చూస్తూ వూరుకుంది. నేను మేడమీదికి వెళ్ళాను. రమాదేవి చదువుకుంటూ కూర్చుంది. నన్ను చూడంగానే విప్పారిన ముఖంతో ఆదరంగా పిల్చింది.

''ఏం సీతా ! మరీ వట్టపూసవై పోయావు. నామీద నీకూ కోపమా'' అన్నది

''నాకేకాదు ఎవరికీ కోపంలేదు రమా. అక్కయ్య ఆ రోజున మన మంచికే చెప్పిందిగాని నీమీద కోపం చేతకాదు నేను మాత్రం చేస్తున్న ఘన కార్యం ఏముంది ఇన్నేసి రోజులు బావగారింట్లో ఉంటే లోకులు నన్ను గురించి అనుకోటానికి ఆస్కారం లేకపోలేదు. నువ్వెంతో నేనూ అంతే. కాకపోతే నువ్వు పరాయిదానివి. నేను మరదల్ని'' అన్నాను. రమాదేవి ఆశ్చర్యంగా చూసింది.

''అదేమిటి సీతా మీ అక్కయ్య నిన్ను గురించీ అనుమానపడ్డదా''

''అక్కయ్య ఎవర్నీ గురించీ అనుమానపడదు. ఆవిడకు అంతా మామూలే. మన మంచి చెడ్డల్ని గురించీ, మన స్థితిని విలువల్ని గురించీ మనకు అనుమానం లేకపోయినా లోకులు అనుమాన దృష్టితోనే చూస్తారు మనస్సుని దాచుకోవచ్చుగాని, వయస్సుని దాచలేంకదా'' అన్నాను

రమాదేవి నవ్వింది ఆ నవ్వులో తేలిపోయిన భావాలూ, నిరాశా నిస్పృహ దృష్టి, ఆవేదనతో కూడిన ముఖ బింబం నేను చూశాను

''కాలేజీకి వెళుతున్నావుగా మా బావగారు మనింటిలో మాట్లాడ్డంలేదా'' అన్నాను. మళ్ళా, ఈ ప్రశ్న ఎందుకు అడిగానా అనిపించింది.

''మాస్టారిలో మార్పేంలేదు. ఆయన వ్యక్తిత్వం విలువైనదే ఆయన మామూలుగానే మాట్లాడుతున్నారు. కాని నాకే మాట్లాడ్డానికి మనస్కరించటంలేదు. మాష్టార్ని చూడంగానే నా మనస్సులో జానకి కనబడతారు ఆవిడ మాటలు ఇంకా నా చెవుల్లో ప్రతి ధ్వనిస్తునే ఉన్నాయి. ఆలోచిస్తుంటే పెళ్ళయిన వాళ్ళకన్న కన్యాత్వపు జీవితం గడపటమే చాలా విలువైనదానిలా కనిపిస్తున్నది. అక్కయ్య పోయాక ఎప్పుడూ ఇలాంటి ఆలోచనలు మనస్సులోకి రాలేదు. ఇన్నాళ్ళ నేటి కాలానికి వ్యక్తిత్వపు విలువల్ని గురించీ, వ్యక్తిగత భావాల్ని గురించీ ఆలోచనలు వాటంతట అవే దొర్లి పోతున్నాయి.'' అన్నది రమాదేవి.

''మీ అమ్మగారుగాని, వదినగారుగాని ఏమైనా అన్నారా'' అన్నాను.

''లేదు ఈ ప్రస్తావన రానేలేదు కాని నన్ను కంట కనిపెడుతూనే ఉన్నారు. ముఖ్యంగా వదిన ఆవిడ జీవితాన్ని గురించి ఆలోచిస్తే నాకు నిజంగా అసహ్యమనిపిస్తుంది. ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. గాజు భవనాల్లో ఉండేవాళ్ళు రాళ్ళు రువ్వరాదని. గౌరవ మర్యాదలూ, నైతిక విలువలూ ఆడదానికి జీవితాంతమూ ఉండాలిగాని భర్త సాన్నిధ్యంలో ఉండేవాళ్ళకు అక్కర్లేదనీ, పెళ్ళికాని ఆడపిల్ల

లకి మాత్రమే ఈసూత్రం వర్తింపుతుందనీ ఏ ధర్మశాస్త్రంలోనూ చెప్పలేదు. కాని ఈ వదిన భావాలు మాత్రం ఆవిడ సృష్టించుకున్నవే ఆవిడకు ఆవిడే సాటి అన్నయ్యను చూస్తుంటే జాలీ, సానుభూతీ కలుగుతుంది. అలాంటి వదినకు నేనిప్పుడు తల వంచి సమాధానం చెప్పాల్సొస్తున్నది." అన్నది రమాదేవి.

"ఏమంటున్నారేం" అన్నాను.

"కాలేజీనుంచి ఒక్క పది నిమిషాలు ఆలస్యంగా వస్తే ఎక్కడ తిరగటానికి వెళ్లారు అంటుంది కాలేజీకి పది నిమిషాలు ముందుగా బయల్దేరితే ఈ లోగా ఏమయినా పన్లున్నయ్యా అంటుంది ఆవిడ దయవల్ల సినిమాలు మానేశాను. అమ్మ నా మాటలు వినిపించుకోలేదు. నాన్న "అవునమ్మా వదిన చెప్పింది నిజమే. ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా మసులుకోవాలి" అన్నారు. చివరికి నా జీవితం అడకత్తెరలో పోకచెక్కలా అయింది సీతా" అంటూ కళ్లు తుడ్చుకుంది రమాదేవి.

రమాదేవి మాటలు వింటుంటే నేనుకూడా అమ్మ చేతులో, నాన్న చేతులో, ఆఖరికి అక్కయ్య చేతులోకూడా ఇలాంటి నిర్బంధాలూ, మాటలూ పడాల్సొస్తుందేమోననిపించింది. కాసేపు కూర్చుని ఇంటికి వచ్చేశాను.

నేను ఇంటికి వెళ్లేసరికి అక్కయ్య మంచం మీద పడుకునుంది. పక్కన పడక్కుర్చీలో బావ కూర్చున్నారు. అంతకు ముందు ఏం మాట్లాడు కున్నారో తెలీదుకాని నే వెళ్లేసరికి నవ్వుకుంటున్నారు. నన్నుచూసి మాటలు ఆపేశారు.

"నే రాగానే మాటలు ఆపేశారేం బావా" అన్నాను

"నిన్ను గురించే మాట్లాడుకుంటున్నాం నీకో మాంచి సంబంధం చూస్తున్నాను" అన్నారు

"అక్కయ్య చెప్పిందా సంబంధం చూడమని"

"మీ అమ్మగారు జానకితో చెప్పారుట".

"పాపం. అయితే చూశారా. ఎట్లాంటివాడు ఏం చదువుకున్నవాడు. ఏ వూరివాడు. ఎంత కట్నం అన్నీ చెప్పండి" అన్నాను నవ్వుతూ.

"ఈ వూరివాడే. మా కాలేజీలో లెక్చరరు."

"చచ్చాం. ఇంకేం. బహుశా ఆయనకూ మీ వాదిలి మనస్తత్వమే అయుంటుంది. కొంత కాలం అక్కయ్య చాలి, నేను పుచ్చుకోవాలన్నమాట" అన్నాను సీరియస్‌గా ముఖంపెట్టి.

"లేదు సీతా. నాకన్న బుద్ధిమంతుడు. ఆస్తి పరుడు. చాలా మంచివాడు" అన్నారు.

"అంత మంచి వాడయినప్పుడు మీ చెల్లెలు సుభద్రకు ఈ సంబంధం కుదర్చ కూడదూ" అన్నాను కోపంతో

"ఆ కోతికా దానికసలు బుద్ధికుదుర్తుందా అని" అన్నారు. నాకు నవ్వొచ్చింది.

"కాస్త అన్నగారి మాదిరే అనుకోండి. అయినా సుభద్ర ఇప్పుడు మునుపటి సుభద్రకాదు. వయస్సుకు తగిన తెలివి తేటలున్నయ్" అన్నాను.

"నీకూ వయస్సుకు మించిన తెలివి తేట లున్నయ్యిగా" అన్నారు బావ.

నేను రమాదేవి ప్రసాసు ఎత్తాను. బావ వెంటనే లేచి బట్టలు మార్చుకొని వెళ్లిపోయరు. (సశేషం)



అబల ఆంతర్యం

చిత్రపు హనుమంతరావు

[గత సంచిక తరువాయి]

పెద్దనాన్న ఒక్కగానొక్క సంతానం కాత్యాయిని అక్కయ్య నాకంటె సుమారు రెండేళ్ళు పెద్ద. కూతుర్ని చూసుకుని మురిసిపోయే భాగ్యం పెద్దమ్మకు లేక పోయింది అక్కయ్యకు జ్ఞానం రాని వయస్సులోనే లోకాన్ని విడచి వెళ్ళిపోయింది. అప్పటి నుండే పెద్దనాన్న, అక్కయ్య మా ఇంట్లోనే ఉండేవారు— తల్లిలేని బిడ్డ కావడం వల్ల కన్ను మూసేంతవరకూ అమ్మ తగని ముద్దు చేసేది చిన్నతనం నుండే అక్కయ్యకు ఆడింది ఆట, పాడింది పాటగానే చెలామణీ అవుతూ వచ్చింది, ఇంట్లో దాని మాటకు ఎదురు చెప్పే సాహసం ఎవ్వరికీ ఉండేదికాదు తర్వాత కొద్ది సంవత్సరాలకు అక్కయ్య బాధ్యతనంతా నాన్నగారి చేతుల్లో పెట్టి నిశ్చింతగా కన్ను మూశాడు పెద్దనాన్న.

అక్కయ్య పదహారు సంవత్సరాలకు 'మెట్రిక్' ప్యాసు కావడంతో, పెళ్ళిచేసి తన బాధ్యత నిర్వహిద్దామని నిశ్చయించుకున్నారు నాన్నగారు అక్కయ్యను చూసి నలుగురూ నిర్బంగా పిలగా ఉంటుందనుకున్నా. నాన్నగారుమాత్రం 'మా పిల్ల ఎలాగున్నా దాని ముఖంలో కళ ఉంది' అనుకుని సంబరపడేవారు.

అప్పటికే బి. ఏ. ప్యాసయి హైస్కూల్లో మేష్టరీ చేస్తున్న కృష్ణమూర్తి బావకు సుమారు ఇరవై రెండు సంవత్సరాల వయస్సుంటుంది. నాన్నగారు ఆ కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం వల్ల, బావకూ, అత్తయ్యకూ, ఆయనంటే గౌరవం హెచ్చుగా ఉండేది బావలో అన్ని సద్గుణాలు మూర్తీభవించి ఉండటం వల్ల అతనికిస్తే అక్కయ్య సుఖపడుతుందని ఆశించి అత్తయ్యతో 'కాత్యాయినిని వాడ్నడికి చేసుకోమని' కోరారుట. అత్తయ్య ఎదురు చెప్పలేదు కాని బావ మాత్రం నసిగాడుట అక్కయ్య నల్లగా ఉంటుందని, పైగా గయ్యాళి కూడానని.

''అబ్బాయి. . మేనరికం ఉండి చేసుకోలేదంటే నలుగురూ ఏమనుకుంటారు ? నల్లగా ఉన్నా దాని ముఖంలో ఉన్న కళ మరెవ్వరి ముఖంలోనైనా చూపించు . అది పని మంతురాలు కాస్తో కూస్తో చదువుకుంది. . నువ్వేదో గయ్యాళి అనుకుంటున్నావు కాని, దాని వయస్సెంత ? పెళ్ళయ్యాక సర్దుకు పోతుంది'' అని నచ్చజెప్పి ఒప్పించారు

బావ శాంతి, సహనాలకు పుట్టినిల్లని చెప్ప వచ్చు. అందం విషయంలో అక్కయ్యకు తీసికట్టు కాదేమో ! వంద రూపాయల నెలసరి ఆదాయంతో కుటుంబ భారాన్ని సమర్థతతో నిర్వహించడం నేర్చుకున్నవాడు

బావ అంగీకరించినా, అక్కయ్య మాత్రం సంతోషించలేదు. సరికదా 'బడిపంతులునా !' అని మధన పడింది. చివరికెలాగో సమాధాన పరచి వాళ్ళ వివాహం అయిందనిపించారు నాన్నగారు. అక్కయ్య కాపురానికి వెళ్ళేరోజు కళ్ళనీళ్ళతో బావతో అన్నారు

''కృష్ణా నా మాట కాదనలేక దాన్ని చేసుకున్నావు, ఇంతటితో నీ బాధ్యత తీరిపోలేదు . దానికి ఏ లోటూ రానివ్వనని మాటివ్వాలి . అది కళకలాడుతూ తిరుగుతూ ఉంటేనే నాకు తృప్తి''

''మామయ్యా నన్ను అంతేనా అర్థం చేసుకున్నది ? అలాంటి వాడ్నయితే అసలు వివాహానికే అంగీకరించక పోదును. . అయినా నీ సంతృప్తి కోసం వాగ్దానం చేస్తున్నా. ఈ నాటి నుండీ దాని సుఖమే నా సుఖం '' అన్నాడు బావ.

నాన్నగారు బావను కౌగలించుకుని ఆనంద భాష్పాలు రాల్చారు. . .

నాన్నగారు ఆశించింది ఒకటి, జరిగింది మరొకటి కాపురానికివెళ్ళాక అక్కయ్యలో మార్పు రాలేదు, కాని బావలో మాత్రం అంతులేని మార్పు వచ్చేసింది.

అక్కయ్య గయ్యాళితనం రోజు రోజుకూ హెచ్చు కావడంతో, బావలో ఉత్సాహం దిగజారి పోతూ వచ్చింది. భార్య ముందు నగటానికి భయపడి, స్కూలు వదలంగానే ఇంటికి చేరుకునే బావ రాత్రి పది గంటల వరకూ ఏ పార్కులోనో దిగాలు ముఖం వేసుకుని, ఆలోచిస్తూ, కూర్చుండిపోయేవాడు. భర్తకు జీతం అందగానే పుచ్చుకుని రెండో రోజుకి ఖర్చు పెట్టడం, కాస్త పొదుపుగా వాడమని బావ చెబితే 'ఇంతటి సంపాదనతో నా ముద్దు ముచ్చట్లు తీరిపోతున్నాయి నా ఖర్మ' అని దెప్పి పొడవడం మామూలైంది అక్కయ్యకు. మొదటి వారంలోనే బావ అప్పులకు బయలు దేర వలసి వచ్చేది, నాలుగైదు ప్రయివేట్లు చెప్పడం మొదలు పెట్టాడు.

ఒకొక్కసారి నాన్నగారి దగ్గర రాగాలు తీసేది అక్కయ్య 'బాబాయి. . నాన్న నా బాధ్యత నీకు వప్పగిస్తే నా గొంతుకోశావు, ఇంత విషమిచ్చి చంపవల్సింది' అని

ఏడాది గడచి పోయింది అక్కయ్య రెచ్చిపోయింది, బావ అదుపులో పెట్టడానికి ప్రయత్నించలేదు. ఒకొక్కసారి జుత్తు విరబోసుకుని ఏడుస్తూ బావ కొట్టాడని మా ఇంటికి వచ్చేది, కాని బావ ఆడదాని మీద చెయ్యి చేసుకునేంతటి దౌర్భాగ్యుడు కాదని నాన్నగారికి తెలుసు. అది వచ్చిన మరి కొంత సేపటికి బావ వచ్చి అక్కయ్యను సమాధాన పరచి, ప్రతిరాత్రి ఇంటికి తీసుకుని వెళ్ళిపోయేవాడు అలా ఎంతకాలం గడుస్తుంది ?

ఒక రోజు సాయంత్రం రిక్షాలో సామాను వేయించుకుని వచ్చిన అక్కయ్యను చూసి నాన్నగారు నిర్ఘాంత పోయారు మరికొంత సేపటికి బావవచ్చి గద్గద స్వరంతో తిరిగి రమ్మని, సంసారాన్ని రచ్చకీడ్వవద్దని అక్కయ్యను వేడుకున్నాడు. అక్కయ్య అతని కంఠంలో మంచితనం గుర్తించలేదు. పైకి అమాయకంగా కన్పించే అక్కయ్య

ప్రదయోరకతో కఠినత్వం ఉంది. కటువుగా 'నీకూ నాకూ ఎలాంటి సంబంధమూ లేదన్న'ది వాళ్ళ సంసారాన్ని దిద్దుదామని ప్రయత్నించి విఫలమయ్యాడు నాన్నగారు 'బాబాయ్, నువ్వు కోరు నిర్వాకం చాలు నా జీవితం నాశనం చేశావు' అనేది కర్కశంగా.

రోజుకొకసారైనా విధిగా మా ఇంటికి వచ్చి అక్కయ్య దర్శనం చేసుకుని 'ఇంటికి తిరిగి రమ్మని, పరువు మర్యాదలు మంట గలపవద్దని' బావ బతిమాలుతున్నా, అక్కయ్య పాషాణ హృదయం కరగలేదు అక్కయ్య ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఆఖరికి ఎక్కడో పల్లెటూర్లో ఎలిమెంటరీ స్కూల్లో సంతాలమ్మ ఉద్యోగం వచ్చింది. ఆడవాళ్ళు ఉద్యోగాలు చేయడం మన వంశంలో లేదని నాన్నగారు ఎన్ని చెప్పినా వినలేదు.

అక్కయ్య మనసు మారుతుందని ఓరిమితో ఎదురు చూశాడు, వేడుకుంటూ ఉత్తరాలు రాశాడు బావ. చాలా ఉత్తరాలు రాసిన తర్వాత అక్కయ్య జవాబు వ్రాసింది. 'మీరు ఉత్తరాలు రాసి నన్ను వేదించవద్దు. విరిగిన మనస్సులు అతకడం లేదు. మీకు నేను, నాకు మీరు ఎలాంటి సంబంధమూ లేదు. మీరు పునర్వివాహం చేసుకునే పక్షంలో నాకు అభ్యంతరం లేదు' అని. నాన్నగార్కి అక్కయ్య ఉత్తరం చూపించి భోరున ఏడ్చాడు బావ. అత్తయ్య మరణంతో మరీ కృంగిపోయాడు.

అక్కయ్యకోసం మూడేళ్ళు నిరీక్షించి, దాని ప్రసన్నతతో విసిగిపోయి, పెద్దలిచ్చిన సలహా ననుసరించి పేద ఇంటి పిల్లను పునర్వివాహం చేసుకున్నాడు ప్రయివేటుగా 'ఎమ్మే' ప్యాసయ్యాడు. స్కూలుకి హెడ్మాస్టరయ్యాడు భార్యా పిల్లలతో సుఖపడుతున్నాడు

* * *

అప్పుడప్పుడు సుడిగాలిలా వచ్చి, దుమారం లేపి వెళ్ళడం అక్కయ్యకు పరిపాటయ్యింది. ఒకసారి వచ్చినప్పుడు ఇంట్లో తన వాటా హరిజన సేవా సదనానికి ఇచ్చివేస్తానంది, మరొకసారి అమ్మివేస్తానంది. ఇంకొకసారి వచ్చినప్పుడు రామం బాబాయి ఆడదాన్ని చేసి పొలం మీద వచ్చినది సరిగ్గా ఇవ్వక, తినేస్తున్నాడంది. ఇలా వచ్చినప్పుడల్లా ఏదో చికాకు కలిగించడం, ఏ కారణమూ లేకపోతే 'నా మూరేళ్ల జీవితం పెళ్లిచేసి నాశనం చేశావని' నాన్నగార్ని ఆడిపోసుకోవడం మామూలైంది. అక్కయ్యంటే నాన్నగార్కి అంతులేని వాత్సల్యమున్నా, దాని ముందు నిలవడానికి ధైర్యం లేదు!

* * *

అక్కయ్య తరచుగా బావ వాళ్ళింటికి వెళ్ళడం, ఇంటికి వచ్చి అక్కడి విశేషాలను వర్ణిస్తూ చెప్పడం నాకేకాదు, ఇంట్లో అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేసింది. ఉత్తచేతులతో కాక, పిల్లలకు మిఠాయిలో, పళ్ళో తీసుకు వెళ్ళేది. బావ పెద్ద కొడుకును గురించో, కూతుర్ని గురించో, లేక ఆఖరివాడ్ని గురించో చెప్పి మురిసి పోయేది, ఒక్కొక్కసారి ఆఖరివాడ్ని ఎత్తుకుని వచ్చేది. జరుగుతున్న నాటకం నాకు మాత్రం అవగాహన కాలేదు.

ఒక రోజు నాన్నగారితో "బాబాయ్, నేనెంత తప్పుపని చేశానో ఇప్పుడు అర్థమవుతుంది. మన్నెన్ని చెప్పినా వినక పెడచెవిని పెట్టి సంసారాన్ని కాలదన్నుకున్నా. రామం బాబాయి మేమిద్దరం అగ్ని సాక్షిగా దంపతుల మయ్యాం. రోజులు బావ ఒక ఇంటి వ్యక్తులు ఎన్ని విడిపోయాం. అయినా కూడా నేనాయనకు భార్యను, ఆయన నాకు భర్త కాదా?" అంది.

నాన్నగారు మౌనంగా ఉండి పోయారు, తనే చెప్పడం మొదలు పెట్టింది.

"ఆయన పునర్వివాహం చేసుకున్నారని నిందించడం నిజంగా ఆయన తప్పు కాదు. తప్పంతా నాదే అని నాడు నాకనిపిస్తుంది. ఆ ఇంట్లో స్థానం ఇస్తే చాలునని ఎవరి మనిషిగా నైనా, ఒక హిందూ స్త్రీకి భర్తే కదా సర్వస్వం. నన్ను భార్యగా ఆయన చూడ గలిగితే నాకు కావల్సింది మరేమీ లేదు, లక్ష్మిని నా తోబుట్టువుగా చూసుకుంటాను, ఏ విషయంలోను లోటు చెయ్యను. దాని పిల్లల్ని నా పిల్లలుగానే చూసుకుంటాను. నేను సంపాదించేది, ఆయన సంపాదించేది కలిస్తే, అందరం హాయిగా ఉండవచ్చు. ఆయన పాద సేవ చేస్తూ శేష జీవితం గడిపి పోతే చాలు, ఆయన పాదాల దగ్గర ప్రాణాలు పోతే ఆత్మకు శాంతి. ఏమంటావు బాబాయ్. నేను కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొంద గలనంటావా?"

"కాత్యాయనీ. నీలో నేను ఆశించిన మార్పు వచ్చింది, కాని ఆలస్యంగా వచ్చింది నా తల్లీ." అన్నారు నాన్నగారు నిట్టూరుస్తూ.

అక్కయ్య ముఖంలో భావం నా కర్థం కాలేదు.

* * *

అప్పుడప్పుడు అక్కయ్యను చూడటానికి బావ పిల్లలు, భార్యా వస్తూనే ఉన్నారు. ఒక రోజు అక్కయ్య ఆఫీసుకి వెళ్లిన సమయంలో బావ మా యింటికి వచ్చాడు. ముఖంలో మాటల్లో అక్కయ్యపై సానుభూతి కన్పించింది. అక్కయ్యని ముఖప్రీతికి చెప్పి అక్కయ్య మంచి మనసుతో ... కొంతసేపు ఆ కబుర్లు, ఈ కబుర్లు చెప్పి నాన్నగారి సలహా అడిగాడు. నాన్నగారు ఏమి చెప్పారో కాని తొందర పడక,

"ఒరేయ్ కృష్ణా, నా పెద్దతనం మీరిద్దరూ ఏనాడో చూసి వదిలేశారు. మీ కిద్దరికీ ఎలా తోస్తే అలా కానివ్వండి. ఇది మీ వ్యక్తిగత విషయము కాబట్టి, ఇద్దరూ కలసి ఆలోచించుకుని ఒక నిశ్చయానికి రావడం మంచిది" అన్నారు ముభావంగా.

* * *


రామం బాబాయి వచ్చేంత వరకూ అక్కయ్య అతడ్ని ఉత్తరం రాసి పిలిపించిందని మా కెవ్వరికీ



'అదిగో రా! చిట్టి! కొత్తగా వచ్చిన మన సోషల్ స్టడీసు మాస్టారు ఆయనే చూడ్రా!!'

కేవలం విక్స్ వేపోరబ్ మాత్రమే జలుబు బాధిత ప్రాంతాలు మూడింటి మీద వెంటనే పనిచేస్తుంది ...

రాత్రికిరాత్రే జలుబును తొలగిస్తుంది



విక్స్ వేపోరబ్ తక్షణమే మీకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. సులభంగా శ్వాస పీల్చుకొనుటకు...రాత్రంతా హాయిగా నిద్రపోవుటకు మీకు సహాయపడుతుంది...

గొంతునొప్పి, ముక్కునుండి నీరు కారుట, ఛాతీ బిగలాగుట, శ్రమతో శ్వాసపీల్చుకొనుట మొదలయిన మొదటి జలుబు చిహ్నాలు కనపడగానే జలుబు బాధిత ప్రాంతాల మూడింటి మీద...ముక్కు, గొంతూ, ఛాతీ మీద విక్స్ వేపోరబ్‌ను పులమండి. కొద్ది నిముషాలలోనే విక్స్ వేపోరబ్ మీ చర్మాన్ని వెచ్చచేయడం...మీకు ఉపశమనాన్ని కలిగించడం మీరు గమనిస్తారు. నివారణగలిగించే వేపోరబ్ ఆవిరితెరల ముక్కు మరియు ఛాతీలలోని కఫాన్ని త్వరగా విదలగొట్టి పీ గొంతునొప్పిని తగ్గిస్తాయి.


విక్స్ వేపోరబ్ జలుబుతో రెండు విధాలుగా పోరాడుతుంది. రాత్రంతా మీరు సుఖంగా నిద్రించే సమయంలో యీ అద్భుతమైన ద్వివిధ చర్య కొనసాగుతూ ఉంటుంది. ఉదయానికల్లా మీ అతి పెద్ద జలుబు కూడా పూర్తిగా పోయి మీరు సంతోషంగాను, ఆరోగ్యంగాను వుంటారు.

నిద్రపోయే సమయంలో విక్స్ వేపోరబ్‌ను జలుబు బాధిత ప్రాంతాల మీద పులమండి...



ముక్కు మీదా, మరియు ప్రక్కలందు	గొంతు మరియు ఛాతీ మీద	వీపు మీద

విక్స్ వేపోరబ్ యొక్క అద్భుతమైన ద్వివిధ చర్య



వెలుపలి చర్య: చర్మమును వేడిపరచే వేపోరబ్ యొక్క చర్య మీకు తక్షణమే ఉపశమనమును గలిగించను. వేపోరబ్ యొక్క గుణకరమైన ఔషధములు చర్మము మీద పనిచేసి బిగలాగిన ఛాతీ మరియు వీపును సడలించును. కండరముల నొప్పిని తొలగించును.



లోపలి చర్య: మీ శరీరపు వేడే వేపోరబ్‌ను త్వరగా ఔషధపు ఆవిరి తెరలుగా మార్చును. ఈ ఆవిరి తెరలను ప్రతి శ్వాసతో రాత్రి పొడవునా మీరు లోపలికి పీలుస్తారు. యీ లోపలి చర్య ముక్కులోనూ ఛాతీలోనూ వున్న కఫమును తొలగించును...గొంతునొప్పిని ఉపశమింప జేయును.

తీవ్రమైన జలుబులకు, ఆవిరినుండి లేచి వచ్చే విక్స్ వేపోరబ్ ఔషధపు ఆవిరి తెరలను పీల్చండి



విక్స్ వేపోరబ్

3 సైజులలో

అబల ఆంతర్యం

తెలియదు. తగిన సమయం చూసి అతడి దగ్గర తన గోడు వెళ్ల బోసుకుని, బావను ఎలాగైనా ఒప్పించి తన సంసారాన్ని దిద్ద మన్నది అక్కయ్య.

బావా, బాబాయి ఇంచు మించు ఒకే వయస్సు వాళ్ళు కావడం వల్లనేతేనేం, కలిసి మెలిసి తిరిగిన వాళ్లవటంతేనేం, ఒకరి దగ్గర ఇంకొకరికి చనువుంది. బాబాయి చెప్పిన మాటకు ఎదురు చెప్పడు బావ. ఆ విషయం అక్కయ్యకు తెలుసు, అక్కయ్యను చేసుకుని బావ ఏ మాత్రం సుఖ పడింది కూడా బాబాయికి తెలుసు. ఒక ప్రక్క అన్నగారి కుమార్తె సంసారం నిలబెడదామని వున్నా, మరో ప్రక్క కళకళ్లాడుతున్న స్నేహితుడి సంసారంలో అశాంతి లేవదీస్తుందేమోనన్న అనుమానం తీరపోలేదు.

ఏ నిశ్చయానికీ రాలేక నాన్నగార్ని అడిగా.

"ఈ విషయంలో నువ్వూ, నేనూ కలుగజేసు కోవడం మంచిది కాదు, ఒకసారి అయిన అనుభవం చాలు.... ఏదయినా అయితే ఇద్దరూ మనల్ని ఆడిపోసుకుంటారు..... వాళ్లంతట వాళ్లనే ఒక నిర్ణయానికి రానివ్వు......."

బాబాయి నాన్నగారు చెప్పింది నిజమే నన్నాడు.

* * *

మరువాడు సాయంత్రం నేనూ బాబాయి షికారు బయలుదేరాం.... దారిలో బావ మ్మమ్మల్ని చూసి ముఖం ఇంత చేసుకుని మ్మమ్మల్ని అనుస రించాడు. చెరువు గట్టున కూర్చున్న తర్వాత అసలు సంగతి బయట పెట్టాడు.

"ఒరేయ్, మీరిద్దరూ తిరిగి కల్సుకోవడం ఆనంద దాయకమే, కాని ఇద్దరూ బాగా ఆలోచించు కోనిదే ఒక నిర్ణయానికి రావడం మంచిది కాదు. తర్వాత విచారించి లాభం లేదు. .."

బావ మాట్లాడలేదు

"ఇంతకీ లక్ష్మి అంగీకరించిందా ? ..."

సమాధానంగా బుర్ర వూపాడు బావ.

"పదేళ్ళ క్రితం నిన్ను కాదని వెళ్లిపోయి, ఇప్పుడు వచ్చింది. . మళ్ళా మనస్సు మారి వెళ్లి పోదని నమ్మకం ఏమిటి ? కాత్యాయినిలో నువ్వు అనుకుంటున్నంత మార్పు వస్తే సంతోషమే. నువ్వూ మూడొందలు సంపాదిస్తున్నావు, లేదను కోకుండా భార్యా, పిల్లలతో సుఖ పడుతున్నావు దాని సంపాదన చూసి మోజుపడి మోసపోక, దాన్ని బాగా అర్థం చేసుకుని నిశ్చయానికి రావడం శ్రేయస్కరం. దాని సంపాదన చూసి లక్ష్మిని నిరాదరణ చేయడం హర్షించ దగ్గది కాదు."

కొద్ది సేపు మౌనంగా వుండి పోయిన బావ అన్నాడు.

"నువ్వన్నది నిజం చిన్నమామయ్యా ఆ దృష్టితో తీవ్రంగా ఆలోచించలేను ఈనాటి వరకూ లక్ష్మి నా మాటకు ఎదురు చెప్పలేదు కష్టాల్లో, సుఖాల్లో పాలు పంచుకుంది. నన్ను అర్థం చేసుకుని ఆరాధించి, పూజిస్తుంది.. దానికి ఏ మాత్రం అన్యాయం జరిగినా సహించలేను అది ఉత్త అమాయకురాలు, కాత్యాయినితో నెగ్గుకురాలేదేమో నన్పిస్తోంది." అని

నిట్టూర్పుతో ఇంటికు బయలు దేరాం. . . బాబాయి దగ్గర సెలవు తీసుకుని తేలికైన మన స్సుతో వెళ్ళిపోయాడు బావ

బాబాయి సలహా నాకు ఆశ్చర్యాన్ని కలుగ జేసింది, సూటిగా కాక పోయినా, మరోలా అక్కయ్యను ప్రతికూలంగా చెప్పొడన్పించింది. నాన్నగారు జోక్యం కలిగించుకో వద్దని వారించినా, బాబాయి సలహా చెప్పడంలో ఏదో కారణం ఉండి ఉండాలి. బాబాయిని అడిగాను, సమాధానంగా అతడి ముఖం చిరునవ్వు మెదిలింది. ఆ మరువాడే బాబాయి వెళ్ళి పోయాడు.

నాలుగైదు రోజులు గడచి పోయాయి, అక్కయ్య మామూలుగా బావా వాళ్ళింటికి వెళ్ళి వస్తోంది,. కాని కథ ముగింపు మాత్రం అవగాహన కాలేదు. ఒక రోజు రాత్రి నాన్నగారితో.

"బాబాయి. . ఆయనకు నేనేమీ కానేమో,

"ఎదురుతెన్నులు!"

ఎవరికోసమే చూచేదీ చెలీ
ఎవరికోసమే ఎదురుతెన్నులు?
మొగలి రేకులతో జడ వేసుకొని
సిగనిండా మల్లెలు తురుముకొని
పెదవుపై చిరునవ్వులతో
మధురమైన ఆలోచనలతో
ఎవరికోసమే చూచేదీ, సీ
వెవరికోసమే కాచేవే ?
వలపు తలపుల ఉయ్యాలలో
ఊగిపోవగా మనసాయెనా ?
నునుసిగ్గు దొంతరల పందిరిలో
అనురాగసుమాలే విరిసెనా?!
చెంపలపై ఆ కెంపులెందుకే
కంటికొనలలో ఆ తళుకెందులకే
మనసైనవాడు మదిని మెదిలెనా?!
తియ్యనిబాధే నీలో కదిలెనా!
ఎవరికోసమే ఎదురుతెన్నులు ?
ఎవరికోసమీ మూగపిలుపులు??

—శాంతిశ్రీ

ఇంత కాలం అంగీకారాన్ని వ్యక్తం చెయ్యలేదు ఎందుకొచ్చిన బ్రతుకు ? భర్త ఉండీ కూడా ఏలు కోవడం లేదంటె నలుగురూ ఏమనుకుంటారు ? ఇంకెందుకు ఈ వివాహ బంధం ఉందని పేరుకు గాని, ఇవాళ అన్నారు విడాకులిస్తాను, పునర్వివాహం చేసుకోమని . ఈ వయస్సులో పునర్వివాహమా మొగుడు వదిలిపెట్టేశాడని అనుకుంటుంది లోకం. ." అంది ఏడుస్తూ ముఖాన్ని చేతుల్లో దాచుకుని.

పది సంవత్సరాలు లోకుల మాటలు ఖాతరు చెయ్యని అక్కయ్య, ఈ నాడు వాళ్ళేమను కుంటారో అని భయ పడుతోంది !

కొద్ది రోజుల్లో అక్కయ్యకు విడాకుల పత్రాలు అందాయి. మేమందరం అక్కయ్యను చూసి జాలిపడ్డాం. మనశ్శాంతి కోసం తిరిగి వస్తానని ఆఫీసుకి సెలవు పెట్టి మరునాడే ప్రయాణ మయింది ఎక్కడికని మేమడగనూ లేదు, తను చెప్పనూ లేదు.

* * *

ఒకా నొక ఉదయాన అక్కయ్యా, ఒక అంద మైన యువకుడూ రిక్షాలోంచి దిగారు. నాన్న గార్ని చూస్తూనే 'మా బాబాయి' అంది అక్కయ్య. అతను వినయంగా నమస్కరించాడు. అతనివైపు పరీక్షగా చూశాను. ముఖంలో అమాయకత్వం కన్పిస్తోంది. అక్కయ్య ముఖంలో విజయ గర్వం తొంగి చూస్తోంది. వాళ్ళిద్దరూ కలిసి నాన్నగార్కి పాదాభివందనం చేశారు. "మమ్మల్ని ద్దర్నీ ఆశీర్వ దించు బాబాయి. ." అంది అక్కయ్య మెల్లిగా, నాన్నగారి పాద ధూళి నెత్తిన వేసుకుంటూ. నాన్న గారు ఏమని ఆశీర్వదించారో తెలియదు కాని, నేనూ, శారదా తేరుకునేసరికి కొద్ది క్షణాలు పట్టింది. అక్కయ్య తలలో మల్లెలు నవ్వుతున్నాయి, మెడలో మంగళ సూత్రాలు మెరుస్తున్నాయి. . . తర్వాత అతని గురించి చెప్పింది. పేరు సుబ్బారావుట. . . అయిదారు సంవత్సరాలుగా తనకు తెలుసట. . . ఒకరి నొకరు బాగా అర్థం చేసుకున్నారట.

* * *

నాకు అర్థం కానిది ఒకటే. . ఒక వేళ తన కోర్కెను బావ త్రోసి రాజనకపోతే అక్కయ్య ఏం చేసేదని ! పండు వంటి బావ సంసారంలో నిప్పు పెట్టగల సామర్థ్యం దానికి లేక పోలేదు బాబాయి ఆ విధంగా సలహా ఇవ్వక పోతే అక్కయ్య ఆడబోయిన నాటకంలో బావ పాత్రధారి కావల్సిందే ! బావ తిరిగి కోర్కెని సుఖాన్ని ప్రాణం దుఃఖాన్ని పెట్టుకో లేదేమో ?


డిటెక్టివ్ నవలలో హంతకుడిలా ఏమీ తెలియ నట్టు నటిస్తూ, తనే లాలించేలా మాట్లాడుతూ తను తల పెట్టిన కార్యాన్ని నిర్విఘ్నంగా కొనసాగించ గల చాతుర్యం అక్కయ్యకు ఉంది. ఐతే బాబాయి వచ్చి ఉండక పోతే కథ మరోలా సాగునేమో ?

తర్వాత బాబాయి వచ్చినప్పుడు జరిగిన కథ చెప్పాను బాబాయి పెదాలపైన చిరునవ్వు ఉదయిం చింది. 'నాకు తెల సురా. అలా జరుగుతుందని' అన్నట్టున్నాయి అతని చూపులు. ప్రశ్నార్థకంగా అతడి వైపు చూశాను బాబాయి సిగరెట్ ముట్టించి దమ్ములాగి, పొగను వదులుతూ :

"కాత్యాయిని పెట్టె మీద ఏదో నవల ఉంటే చదువుదామని తీశాను. దాన్లోంచి ఒక ఉత్తరం నేల మీద పడింది, పరుల ఉత్తరాలు చదువకూడదను కుంటూనే, కుతూహలాన్ని ఆపుకోలేక చదివే శాను. సుబ్బారావు— ఇప్పుడు కాత్యాయిని భర్త, మీ ఇంటి వంతత్యాగి కాత్యాయిన్ని విడాకుల పత్రాలు తీసుకుని వచ్చేయమని, పెళ్ళికి అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశానని వ్రాశాడు ఐతే నేను ఆ ఉత్తరం చూసినట్టు కాత్యాయినికి తెలియదు" అన్నాడు నవ్వుతూ

బాబాయి మాటలు విని తెల్ల బోయాను ! ! !

★



జరిగిన కథ

విభిన్న మనస్తత్వాలు గల అయిదుగురు అమ్మాయిల తండ్రి రామయ్యగారు. ఆయనకు మద్రాసులో వాచీల వ్యాపారం. రామయ్యగారి స్నేహితుని కొడుకు సుధాకర్ మద్రాసు చూడటానికి వచ్చి వాళ్లింట్లో దిగుతాడు. అమ్మాయిలందరూ అతని వాలకాన్ని రెండురోజులపాటు గమనించి త్వరగా సాగనంపటానికి పలువిధాల ప్రయత్నాలు చేస్తారు. కాని అవేవీ సుధాకర్ మీద పని చెయ్యవు. కథ ముభావంగా ఉంటం చూసి సుధాకర్ కలవర పడ్డాడు. అతని మిత్రుడు మోహన్‌తో ఆలోచించి ఊటీకి తీసుకెళ్తాడు. అక్కడ అతనికి గీతతో పరిచయమౌతుంది రామయ్యగార్ని చూసిన మోహన్ పారిపోతాడు

(గత సంచిక తరువాయి)

"రావు హోటల్ పెసరట్లకు ప్రసిద్ధి .... వెళ్దామా .... ?" అనడిగాడు గళ్లచొక్కా తొడుక్కున్న ప్రభాకర్ ఉష సరసన నడుస్తూ.

ఉషకన్నా జానెడు పొడుగు .... అందమైన విగ్రహం — చల్లని వేళ ఇద్దరూ కలిసి నడుస్తుంటే చూసే వాళ్లకి అసూయ కలుగుతున్నది.

"ఏ హోటల్ దేనికి ప్రసిద్ధో మీకు కంఠతా వచ్చును కుంటాను ....." అంది ఉష నిండుగా నవ్వుతూ.

"ఊళ్లో హోటలన్నీ మనవేగా ? ఏ హోటలెక్కడున్నదీ, ఏ రోజు దేనికి సెలవో, ఏ హోటల్లో ఇడ్లీ బాగుంటుందో, ఏ హోటల్లో ప్రాతస్నం బాగుంటుందో మున్నగు విషయాలన్నిటితో మీబోటి వాళ్లకు ఒక విజ్ఞాన సర్వస్వం అచ్చేయిస్తే క్షణంలో లక్షాధికారినై పూరుకుందును. అయితే ఏం లాభం ? చేతిలో చిల్లి గవ్వ లేక నా ఆశలన్నీ కల్లలై పోయాయి. ఇంతకీనాకు మీ అందరికీ సేవ చేసే అవకాశం—లేక పోయింది .."

ఉష మందలిస్తున్నట్లుగా అంది.

"హోటళ్లలో పడి తింటే వంటికి మంచిది కాదు .... జబ్బు చేస్తుంది ...."

"జబ్బులు రాకపోతే వైద్యులెందుకు ?" అంటూ ఆశ్చర్య పోయాడు ప్రభాకర్.

"మందుల ఖర్చు తగ్గుతుందనే వైద్యం నేర్చుకుంటున్నారా ?"

"చంపేశారు ! నేను ఎం. బి. బి. ఎస్. వెలిగించటం నాకోసమే అనుకుంటున్నట్టున్నారు.. !"

"మరెవరి కోసం — ?" అంటూ విస్మయం వెలిబుచ్చింది ఉష.

"మూడొంతులు మా నాన్నగారి కోసం ... మిగిలిన ఒకొంతు పైవారి కోసం — అంటే లోక కల్యాణార్థం ......"

ఉష నిట్టూర్చింది.

"వైద్యం నేర్చుకుంటే మంచిదే లెండి .... మా ఇంట్లో డాక్టర్ కోసం బోలెడంత ఖర్చవుతుంది. . స్వంతంగా వస్తే ఆ తిప్పలేం ఉండవు .... డబ్బు మిగులుతుంది —"

ప్రభాకర్ నవ్వి ఉష వంక చూశాడు.

"మిగులా, తగులా ? మీకు అసలు సంగతి తెలియదు. స్వంత మందు తింటే వున్న జలుబు, జ్వరం కాస్తా ఏ టైఫాయిడ్ లోకో దించుతుంది. కొండ నాలిక్కి మందేస్తే ఉన్న నాలుక వూడి పోయినట్టు — వైద్యం పరోపకారార్థం కాని స్వంతానికి పనికి రాదు. పైవాడైతే జ్వరం టైఫాయిడ్‌లోకి దించినా, చివరకు గోతిలోకి దించినా మన ఫీజు మనకు చేతిలో పడుతుంది—"

"వూరుకుందురూ ! అక్కడికి మీకేం చేతగానట్టు .....!"

"రావు హోటల్ దగ్గర కొచ్చేశాం . . . వెళ్దామంటారా ?"

"హోటల్ కెళ్లాలంటే నాకదోలా ఉంది .."

"అదేం ? మీకేమైనా వడియా ?"

"మడికి నాకూ ఆమడ దూరం ...."

"మరి ?"

"నిన్న ఒక న్యూస్ పేపర్లో చదివాను ఒక హోటల్లో ఎవరో ఇడ్లీ తింటుంటే అందులో తేలు వచ్చిందట .... అక్కడి నుంచి నాకు హోటల్ పేరు చెప్తేనే అసహ్యం !"

"సరి సరి ! పత్రికల మాటే నమ్మారూ ? ఈ రోజు ఇడ్లీలో తేలు వచ్చిందని వేస్తే మర్నాడు అది తేలు కాదట పుల్ల ముక్కట అంటూ సవరణ వేస్తారు .... మీరు తేలు సంగతే పట్టించుకుంటారు కాని పుల్లముక్క సంగతి చూసుకోరు ..."

ఉష మూతి వంకరగా తిప్పింది.

"మీరు మరిచారండి ..... పత్రికలో పడింది అబద్ధమెందుకవుతుంది ? మా కాలేజీ హాస్టల్లో సాంబారులో చిమ్మట వచ్చిందని మా వనజ రెండు రోజుల వరకు అన్నం కళ్లచూడలేదు ... .."

ప్రభాకర్ పిడికిలి గుద్దుతూ అన్నాడు.

"అదేగా ప్రభుత్వం గోల పెడుతున్నది ? అన్నం తగ్గించుకుని గోధుమలు వాడమని .... మీ వనజ మంచిపనే చేసింది —"

"కడుపు మాడ్చుకుని పడుకోవటం మంచి పని కాదూ ? ...... ఇంతకీ హాస్టల్ సాంబారులో చిమ్మట వస్తే హోటల్ ఇడ్లీలో తేలు రాకుండా ఉంటుందా చెప్పండి ?" అంటూ నిలవేసింది ఉష.

"వస్తే వచ్చింది లెద్దురూ ..... వెధవది నీలేసిన మందు సీసాలోనే వచ్చిన ఈగ వచ్చింది .. ఇడ్లీ ఏం ఎక్కువ ? స్మశాన వైరాగ్యంలా కాస్సేపు విచారించి వూరుకోవాలే గాని శాశ్వతంగా హోటళ్లను వెలివేస్తానంటే ఎలాగ ? అదిగాక నా మాట నమ్మండి — ఈ హోటల్ శుచీ శుభ్రానికి పేరు మోసింది. .."

ఉష నమ్మకం లేనట్టు ముఖం పెట్టింది.

"ఎప్పుడన్నా మీరు— కంపెనీ వూరగాయలు చూశారా ?"

"చూడకేం ? తిన్నాను కూడా ...వాటికేం ?"

"వూరగాయ సీసా మీద లేబులుంటుంది చూశారూ ? ఆ కంపెనీ శుచీ శుభ్రానికి గవర్నమెంటు సర్టిఫికేట్ ఇచ్చిందట. మా వనజ ఆవకాయ కొనుక్కుంటే ఆ సీసా మీద చూశాను. . . అది చూసి ఆ కంపెనీదే దోసె కాయలు కొన్నాం. పేకెట్ విప్పితే అందులో పురుగులు లుకలుక లాడుతున్నాయి ! అలా తీసుకెళ్లి వీధిలో పారేశాం. . శుచీ, శుభ్రానికి పేరంటే జ్ఞాపకం వచ్చింది. .."

"అది కంపెనీ తప్పయి ఉండదు లెద్దురూ కొట్టువాడు ఏ ముక్కిపోయిన సరకో మీకు అంటగట్టి ఉంటాడు. . . ఇంతకీ ఈ హోటల్లో తేలు కాదు కదా కనీసం ఈగ కూడా రాదని నేను హామీ ఇస్తున్నాను. నా మాట నమ్మండి !"

"సరే పదండి !" అంటూ తలాడించింది ఉష.

"అమ్మయ్య ! మిమ్మల్ని వప్పించేటప్పటికి నా తల ప్రాణం తోక్కొచ్చింది. . ." అంటూ నుదుటి మీది చెమట తుడుచుకున్నాడు ప్రభాకర్.

లోపలికెళ్తూ ఉష కాస్త ఆగింది. ప్రభాకర్ ఉషను తొందర చేస్తూ ఫామిలీ రూంలోకి దారి తీశాడు. ఉష వెనకాతలే వెళ్ళింది.

ప్రభాకర్‌కు ఎదురుగా ఉన్న సీట్లో కూర్చుంటూ "ఈ ప్రొప్రయిటర్ ఎంత మంచివాడండీ ! సర్వర్ల ఫోటోలన్నీ ఫ్రేం కట్టించి పెట్టుకున్నాడు.. ." అంది ఉష.

"ఏమిటి . . ? ! ఆ పాస్‌పోర్టు సైజు ఫోటోల సంగతేనా మీరనేది ? ఇందాక కదలకుండా నిలబడి పోయారు అవి చూసేందుకేనా ఏమిటి ?"

"ఒక క్షణమైనా చూడనియ్యలేదు కాని కదలకుండా నిలబడి పోయినట్టు ఎందుకో లేనిపోని అపవాదు. . . ? ప్రొప్రయిటర్, సర్వర్ల ఇంత ఆపేక్షగా ఉంటారని నేను ఎప్పుడూ అనుకోలేదు సుమండీ !"

ప్రభాకర్ గొంతుక తగ్గించి అన్నాడు :

"ఆ మాట గట్టిగా అనకండి— సర్వర్ల చెవిలో పడ్డాయంటే గయ్యిమంటారు. అవి సర్వర్ల ఫోటోలు కావు. . . దొంగతనంలో ఆరితేరిన వారి ఆకారాలు—"

"నిజం ?"

"ముమ్మాటికీ నిజం ! అందరి జాగ్రత్తకోసం దొంగల ఫోటోలు అలా వ్రేలగడతారు !"

సర్వరు బల్లదగ్గరకొచ్చి "ఏం కావాలి ?" అని అడిగాడు.

"ఏం తెప్పించమంటారు ?" అంటూ ప్రభాకర్ ఉషకేసి చూశాడు

"ఇందాకటి నుంచి పెసరట్ల కోసం కలవరిస్తూ ఇప్పుడు వాటి మాటే మర్చిపోయారా ఏం ?"

ప్రభాకర్ రెండు పెసరట్లు తెమ్మని చెప్పాడు. . .

"కర్ పుస్తకం ఈ కొననుంచి ఆ కొనవరకు బట్టీ పెట్టేశాను మీరు చెప్పినట్టు. . . . ." అన్నాడు ప్రభాకర్.

"గుడ్ !" అని అభినందించింది ఉష.

"రేపు గండం గడిచినట్టే—" అంటూ తృప్తిగా నవ్వింది.

"గండమా ! నా స్టడీ చూసి మీ నాన్నగారు డంగై పోరూ ?"

ఉన్నట్టుండి ప్రభాకర్ కుర్చీలోనుంచి తటాలున లేచి నిలబడి పోయాడు. "అటు చూడండి ఉషారాణీ !" అంటూ చెయ్యి చూపుతూ.

ఉష వెనక్కి తిరిగి చూసి, నోటికి పమిట కొంగు అడ్డం పెట్టుకుని నవ్వింది.

"ఇందాక సరిగా చూడలేదు. . మొనుగా అదీ ఉంటే ఏ ఉత్తర హిందూస్థానీ ఆవిడో అనుకున్నాను. ఇప్పుడు చూద్దును కదా. . . అసలు పిన లైన దక్షిణాది బోడమ్మ ! మడి, ఆచారానికి పేరో పేర్గైన బోడమ్మ. . . ! !"

"గట్టిగా అనకండి ! ఆవిడకు వినపడగలదు. ఆవిడ మాత్రం మనిషికాదా ? ఆవిడకు తినాలని ఉండదా ?"


"ఆవిడ తినటంలోనే ఉంది లెండి. . . మన మాటలేం వింటుందిలే ? వినా తెలుగేం తెలుస్తుంది ? తలలు బోడులైనా తలపులు బోడులౌనా. . . ?"

"ఈ సర్వర్ ఎంతకీ రాడేం ? పిండి దగ్గరించి ఇప్పుడే రుబ్బుతూ కూర్చుంటారో, ఏమో ?" అని విసుక్కున్నది ఉష.

"ఆవిడ చెయ్యి నేను స్టడీ చెయ్యాలి ! రకరకాల వాళ్ళ చేతులు చూస్తుంటేనే ప్రాక్టీసవుతుంది. . ."

ఉష తలూపలేదు.

"మీరు చూస్తానంటే ఆవిడ సరేనని చెయ్యి చాపుతుందా ఏమిటి ?" అంది.



అయిదు రెళ్ళు

"ఊరికే చూస్తామంటే ఎవరైనా ఏగిరడతారు—"

"అయినా పోనిస్తురూ ! మొదటే ఆవిడకు చూడ్డమేమిటి ?"

"ఇందాక మీరేగా అన్నారు ఆవిడ మనిషికాదా అని ? మళ్ళా ఈ పట్టింపు లెందుకో ? అదీ గాక ఈవిడే మొదటావిడని మీరు ఎందుకనుకుంటున్నారు ? పుస్తకం చదవటం మొదలు పెట్టిన దగ్గర నుంచి పంద మంది చేతులు చూశాను. నా చేతులు లక్షసార్లు చూసుకున్నాను. . ఒక వ్యాసం చదవటం, నా చేతిలో ఆ లక్షణాలున్నాయో, లేవో చూసుకోవటం. . భలే సరదాగా ఉంది లెండి ! మొదట ఏమో అనుకుని బెంగ పెట్టుకున్నాను గాని. . . ."

"ఇంతకీ ఆవిడ చెయ్యి చూడక తప్పదంటారు! ఆవిడ ఒప్పుకుంటుందా అని నా అనుమానం. ."

ప్రభాకర్ విసుక్కున్నాడు.

"అనుమానం ముందు, తర్వాత మీరు పుట్టారు. ఇందాకల్లా ఇష్టంలో తేలుతూ హైరానా పడిపోయారు. ఇప్పుడు ఈవిడ గురించి సందేహంతో సతమతమై పోతున్నారు. . . ఏమైనా ఇంట్లో ఏ విశేషమూ జరగలేదు !"

ఉష విస్తుపోయి చూసింది

"ఏమో ! ఆవిడ చేసే గొడవన్నీ తట్టుకోటానికి నేను సిద్ధంగా లేను. మీరింత సరదాగా ఉంటే ఆవిడిచ్చే వన్నీ పుచ్చుకోరండి. . . ."

"ఆడవాళ్ళు— అదికి ముందే భయం అన్నమాట. . ఎదురుగా ఖాళీ కుర్చీలున్నాయి. అక్కడికి పోయి కూర్చుందాం, వస్తావా ?"

"నేను రాను. . ."

"రానంటే గొణుక్కుంటూ ఉంటున్నావా ?"

"గొణుక్కోను ?"

"ఆ మాట మీదే ఉండండి . . రేపు మీకాళ్ళ గారి చెయ్యి చూడకపోతే నాకు నిద్రపట్టదన్నారా"

ఉష నొచ్చుకుంది

"వచ్చి నిలుచుకోండి— ఒకటే మొండి పట్టు. . పదండి !" అంటూ లేచింది.

ఇద్దరూ వెళ్ళి ఆవిడ కెదురుగా ఉన్న కుర్చీల్లో కూర్చున్నారు. ఆవిడ చిరాగ్గా ఒక మాటు ఇద్దరి వేసి చూసింది. ఆవిడ వయస్సు నలభై అయిదు, ఏభై ఏళ్ళలోపు ఉంటుంది.

ఎలా పలకరించాలా అని ఒక క్షణం మనస్సులో ఆలోచించుకున్నాడు ప్రభాకర్.

"నన్ను మర్చిపోయావా మామీ ?" అంటూ వచ్చి రాని అరవంలో సంభాషణ ప్రారంభించాడు.

ఆవిడ ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేసి చూసింది.

"ఎవరు ?" అడిగింది అరవంలో

"నేను. . నేను. . మీ వాడితో కలిసి చదువుకున్నాను. . ."

"మా వాడితో చదువుకున్నావా నాయనా ?"

ఆవిడ ఆప్యాయంగ పలకరించేసరికి ప్రభాకర్ ఉబ్బితబ్బిబ్బై పోయాడు.

"అవును మామీ ! వాడూ, నేను ప్రాణానికి ప్రాణంగా ఉండే వాళ్ళం . ఒకటి, రెండుసార్లు

అయిదు రెళ్ళు

మీ ఇంటికొచ్చాను కూడా— మీరు బొత్తిగా మర్చిపోయారు. వాడు ఎప్పుడూ గోల చేస్తూ ఉండేవాడు మీ చెయ్యి చూడమని— వాళ్ళాన్న సాముద్రికం వచ్చులెండి అందుకని— అయినా నేను వచ్చినప్పుడల్లా మీరు మడికట్టుకుని ఏ వంటింట్లోనో ఉండేవారు. . నిన్న కూడా వాడు మరీ చెప్పాడు మీ చెయ్యి చూడమని. . . ఏదీ ? మీ చెయ్యి చూపండి !"

ప్రభాకర్ అనుకున్నట్టు ఆవిడ నంబర [illegible] పడిపోలేదు సరికదా బడబడ లాడుతూ అరగంట సేపు ఆపకుండా మాటలు దొర్లించింది. ప్రభాకర్‌కు అరవం సరిగా రాదు కాబట్టి సరిపోయింది. కాని లేకపోతే ఆ మాటలకు తల దిమ్మెత్తి పోయి ఉండేది. . .

"వెధవ పోకిరీ వేషాలు ! ఇందాకటి నుంచి చూస్తూనే ఉన్నాను. . . . . నాకు చెయ్యి చూస్తాడట కొంటె వెధవ ! వీడి జాతకం ఎవడిక్కావాలి ? అంత చేతులు చూడాలని ఉబలాటంగా ఉంటే [illegible] చెట్టు కింద బిచాణా పరుచుకుని కూర్చోక [illegible] యాడా ? . . . మా వాడితో చదువుకున్నాడట. . [illegible] డో వాడు ? ఏదో ఏటా పసుపు, కుంకుమ పొగొట్టుకుని, ఆ ఇంటా వంట చేసుకుని నా తంటాలు నేను పడు[illegible]ంటే వీడొకడికో నేను దొరికాను చెయ్యి చూడ్డా[illegible]కి. . . వీడి [illegible] నా ముందా ? ఇలాంటి [illegible] చూశాను. . . వీడి నోరు [illegible]పోను. . . వీడి [illegible] బెట్టా. . . ."

ఇదీ ఆవిడ తిట్టిన తిట్ల సారాంశమని [illegible] [illegible] బతిమాలుకోగా, బతిమాలుకోగా [illegible] [illegible].

సర్కార్ చెవరట్టుతో వచ్చాడు.

"ఇక్కడున్నారా ? నేను మీరింకా [illegible] [illegible] వెతుకుతున్నాను—" అన్నాడు.

స్వీట్లు బల్లమీద పెట్టి అతను వెళ్ళిపోయాడు.

ప్రభాకర్ "తిందాం పట్టండి!" అన్నాడు [illegible].

"[illegible] తింటాంలెండి ? తిన్న[illegible] చాలు !" అంటూ నీరసంగా లేచింది ఉష.

దారిలో ప్రభాకర్ అన్నాడు.

"మీరు జోస్యం బాగా చెప్పగలరు సుమండీ ! [illegible] గోడమ్మ చివాట్లేస్తుందని మీరు ముందే [illegible]ప్పారు. నేను విన్పించుకుంటేనా ? మీ జోస్యం [illegible] నా హస్తసాముద్రికం ఏపాటి ? నేనింకా ఆవిడ చెయ్యి చూసి ఫలితం చెప్పాలనుకున్నాను కాని మీరు ముందుగానే ఫలితం చెప్పేశారు. . . ! !"

5

టిక్కెట్టు కొనుక్కోవటానికి గీత క్యూలో [illegible]నున్నది.

"కాళ్ళు నొప్పెట్టేలా ఎంత సేపు నించుంటారు కాని బాక్సులో కూర్చుందా రండి. . టిక్కెట్లు కొన్నాను ."

గీత ఉలిక్కిపడి అటు తిరిగింది

"మీరా ?" అంటూ క్యూలోనించి ఇవతలికొచ్చి నిలబడింది.

"ఏళ్ళెళ్ళకు కనిపించారు! ఆ రోజు [illegible] స్టర్ తెచ్చేలోగా వెనక్కి తిరిగి చూడకుండా ఉడాయించారేం? మళ్ళా ఎప్పుడొస్తారు మా ఇంటికి?"

"ఆ ముసలాయన మీ ఇంట్లో ఉన్నంత వరకూ అటు తిరిగి చూడమన్నా చూడను!" అని జవాబిచ్చాడు మోహన్.

"ఏ ముసలాయన. . . ?"

"పొట్టిగా. . . లావుగా. . . కోపంగా. . ."

"ఆ ముసలాయనా? ఇంట్లో నుంచి వెళ్ళమంటే ఆయన ఎక్కడికెళ్తాడు? ఆయన మా నాన్నగారు. . ."

మోహన్ కెవ్వున కేకవేశాడు.

"మై గాడ్! మీకు అలాంటి నాన్న ఉంటారనుకోలేదు సుమండీ! మీ పోడుగులో సగం ఆయన, ఆయన అడ్డంలో సగం మీరు ఉన్నారు. . . ఇంకా మీ చుట్టమేమో అనుకున్నాను. . ."

"ఆయన మా నాన్నగారైతే మాత్రం కొంప మునిగిపోయిందేమిటి?"

మోహన్ నిస్సహాయంగా నిట్టూర్చాడు.

"అంతా మునిగి పోయింది లెండి. . ఇంక చేసేదేమీ లేదు— బస్సులో ఒక మాటు ఆయనకి, నాకూ ఎంత గొడవయిందనుకున్నారు? 'ఎక్కడికెళ్తున్నారు?' అని మర్యాదగా అడిగితే మండిపడుతూ 'ఎక్కడో అక్కడ దిగుతాను నీకెందుకయ్యా?' అంటూ ఎగిరి పడ్డాడు. ముసలాయనకు కాస్త పెంకితనం ఉన్నదనుకొని మరి మాట్లాడకుండా కూర్చుంటే మళ్ళా సిగ్గు లేకుండా నన్ను పట్టుకొని "ఫలానా చోటికి వెళ్ళాలంటే ఎక్కడ దిగాలి?" అని వెంక్యాయిరి! నాకు నశ్ళు మండుతుందా, మండదా చెప్పండి? అందుకే గంగలో దిగమన్నాను. ఆ ముక్క పట్టుకొని ఆయన అర్థగంటసేపు కొట్లాడాడు. . ."

గీత లయోమయంగా చూసింది.

"మీరు మర్యాదగా అడిగితే ఆయనెందుకలా గసురుకున్నారు చెప్మా?"

"ఎందుకేమిటి? లైక్‌పోల్స్ రిపెల్, అన్‌లైక్ పోల్స్ అట్రాక్ట్ అని ఫిజిక్స్‌లో ఒక పాఠం ఉంది లెండి. . ."

"అంటే ఏమిటి?"

"అంటే ఆడా, మగ మధ్య ఆకర్షణ, మగ, మగ మధ్య సంఘర్షణ అని. ."

గీత ఆశ్చర్యపోయింది.

"ఇదేమిటండీ ఇలా ఉంది మీ పాఠం! ఆడవాళ్ళు ఒక చోటుకి చేరితే జుట్టూ జుట్టూ పట్టుకుంటారని అంటారు కాని మగవాళ్ళు కొట్లాడుకుంటారని నేను ఎప్పుడూ వినలేదే? కనీసం అలా ఏ సామెతో లేదే. . ."

"సామెతలు ఇప్పటివా ఏమిటి తెన్నుగా? అవి కలియుగాని కెలా పనికొస్తాయి?"

గీత సాలోచనగా నవ్వింది.

"అదేం కాదు. . . ఆ రోజు మీరు ఏ చొక్కా వేసుకున్నారు?"

"చొక్కాను బట్టి మీ నాన్నగారికి తిక్క పుట్టుకొస్తుందా—?"

"ఆలోచించి చెప్పండి ఏ చొక్కా వేసుకున్నారో?"

"ఆలోచించాల్సిన అవసరం లేదులెండి. . . నేను సాధారణంగా ఎప్పుడు బైటికెళ్ళినా ఈ చొక్కా వేసుకుంటాను. . ఈ బుష్‌కోటంటే నాకు చాలా ఇష్టం. . ."

గీత ఆరాటం బోధపడనట్టు తలూపింది.

"అలా చెప్పండి! ఇందాక మీరన్న మాటే కరెక్టు. . !"

"ఏ మాట?"

"చొక్కానుబట్టి తిక్క. . మా నాన్నగారికి ఇలాంటి బొమ్మల చొక్కాలంటే బొత్తిగా ఇష్టం ఉండదు. . ఇలాంటివి ఎవరన్నా వేసుకుంటే వాళ్ళు మా నాన్నగారి దృష్టిలో పోకిరీ వెధవలు. . రౌడీ వెధవలు. . జులాయి వెధవలు. . ."

మోహన్ వినలేక చెవులు మూసుకున్నాడు.

"తెలిసింది! మీ నాన్నగారు లక్షార్చన చేయగలరన్న మాట. . . ? అయినా మీ నాన్నగారి కోసం నేను గావంచా గుడ్డలు కట్టుకోలేను సుమండీ!"

"పోనియ్యండి. . సినిమాకొచ్చి ఆయన గొడవేమిటి?" అంది గీత అయిష్టంగా.

"మరే! రామేశ్వరం వెళ్ళినా శనీశ్వరం తప్పనట్టు. . . అందుకే నేను మొదటే చెప్పాను లోపలికెళ్దాం రమ్మని. ."

"ఏం ధైర్యం?"

"దేనికి?"

"కాకపోతే మీతో పక్కన కూర్చుంటానని ఎలా అనుకున్నారు?"

భర్త: నే నింతవరకూ ఒక్క పైసా యిచ్చి ఏ హోటల్ లోనూ కాఫీ తాగలేదు తెలుసా?

భార్య: అవునవును! పద్ధెని మిది పైసలిచ్చి మాత్రం రోజుకు అయిదారుసార్లు తాగుతారు కదూ!

ఎం. సావిత్రి పురుషోత్తం (మద్రాసు)

"మరి ఎవరి పక్కన కూర్చుంటారు?. . . కొంపదీసి మీ నాన్నగారిని వెంటేసుకుని రాలేదు కదా. . ?" అంటూ గాభరాగా అటూ ఇటూ చూస్తూ అడిగాడు మోహన్.

గీత నవ్వు ఆపుకోలేక పోయింది.

"మళ్ళా మీరు పరుగు పుచ్చుకో నక్కర్లేదు లెండి. . నాన్నగారు వూళ్ళో లేరు. . ఆయనుంటే సినిమాలకే వెళ్ళనివ్వరు అయితే ఆయన లేనప్పుడల్లా నేనిలా వచ్చి ఆ నంతగా ఈ వంతూ చూస్తూనే ఉంటానులెండి. . . ."

"వద్దంటే పందొరాట్లు నెత్తి బిద్దేస్తుంది. పొమ్మంటే ఒక్కసారితో సరదా వదిలి పోతుంది కాని. . ఏమన్నా మీ నాన్నగారు ఆ జడ్జిలాంటాయనే లెండి"

గీతకు అర్థంగాక "ఏ జడ్జి?" అనడిగింది.

"సంగీతం పోటీలో జడ్జి. . ఆయన గురించి మీరనుకోలేదూ ఆ ముక్క మీ నాన్నగారికి కూడా సరిపోతుంది."

"నేనేమనుకున్నానండి? నాకు జ్ఞాపకమే లేదు. . ."

"కర్కోటకుడు?"

గీత మూతి ముడుచుకుంది.

"మా నాన్నగారి నెందుకండి అలా ఆడి పోసుకుంటారు?"

గీత కోపం చూసి మోహన్ కంగారు పడ్డాడు. మాట తప్పిస్తూ "ఆటకు టైమయిపోతుంది. మీ రిక్కడే నిలబడి చూడాలనుకుంటున్నారా?" అనడిగాడు.

"తెలిసిన వాళ్ళెవరైనా చూస్తే. . . ?"

మోహన్ వెర్రిగా నవ్వి ఇచ్చాడు.

"అందుకే బాక్సులో కెళ్ళి కూర్చుందాం రమ్మంటున్నాను. . బాక్సులో కూర్చుని కర్టెన్ వేసుకున్నామంటే తెలిసిన వాళ్ళూ చూడరు. తెలియని వాళ్ళూ చూడరు. ఆట జరుగుతున్నంతసేపూ అందరూ ఆ ధ్యాసలో ఉంటారు. . కాకపోయినా టికెట్లో మనల్ని ఎవరానవాలు కడతారులెద్దురూ? అయినా ఇదేం అపురూపమైన విషయమని. . ! ఎన్నో జంటలు వస్తూనే ఉంటాయి. అందులో మనం ఒకళ్ళం. మనల్ని ఎవరు తేరిపార చూస్తారు! నలుగురితో పాటు నారాయణ అన్నారు పెద్దలు."

గీత మోహన్ వెంట వెళ్ళింది. బాక్సులో కూర్చుంటూ గీత నవ్వింది.

"చిన్నప్పుడు సినిమాల్లో బాక్సులంటే ఏమిటో అర్థమయ్యేది కాదు. . ఇంట్లో బట్టలు పెట్టుకునే పెట్టెలాంటివే అనుకునేదాన్ని. అందులో ఎలా కూర్చుంటారో అర్థం గాక తికమక పడిపోయేదాన్ని"

"నేనేం అనుకునేవాడినో తెలుసునాండి? బాక్సు అంటే అందులో కూస్తే పక్షి వాళ్ళు మాత్రమే కూర్చునేవాళ్ళు కాబోలు అనుకునేవాడిని. . ."

"నానార్థాలతో నానా గొడవ. . పదాల వాడకంలో కూడా ఈ పదునొచ్చుత. . ?"

"మాటలే కరువైనట్టు పదింటికి పెట్టి వొచ్చి ఒక్క మాటగానే మాట కట్టేశారు మహానుభావులు. . ఇంట్లో బాక్సు, సినిమాల్లో బాక్సు, పత్రికల్లో బాక్సు— "మధ్యలో మోహన్ చెప్పమంటూ అరిచి" ఇంత సేపు మహాపాయిగా మాట్లాడింది. . . 'సినీ రథం'లో నా ఫోటో పడింది. . ." అని చెప్పాడు.

గీత ఆశ్చర్యపోతూ అడిగింది "ఏం ఘనకార్యం చేశారని?" అంటూ.

మోహన్ జేబులో నుంచి 'సినీరథం' పత్రిక తీసి గబగబా పేజీలు తిప్పాడు. ఒక పేజీ దగ్గర ఆగి చూపిస్తూ, "ఇదే నా ఫోటో. . . క్రింద ఏం ఉందో చదవండి!" అన్నాడు.

గీత చదివింది.

'సినిమాల్లో చేరటానికి ఉత్సాహ పడుతున్న యువకుడు. 5'.6" ఎత్తు. బరువు 120 పౌన్లు. స్ఫురద్రూపి. నటనా విశేషం ఉన్నది. కొత్త హీరో కోసం ప్రేక్షకులు కలవరిస్తున్న ఈ రోజుల్లో ఇతను వెండి తెరకు సరిప్రసాదం కాగలడు.'

పైన మోహన్ పాస్‌పోర్టు సైజు ఫోటో ఉన్నది.

చక్కనివాడు అనుకున్నది గీత మోహన్ వంక ప్రేమగా చూస్తూ. . .

"ఇదివరకు సినిమాల్లో వేసినట్టు చెప్పారు. . . అంతా వట్టిదే అన్నమాట!"

"నన్ను నమ్మండి. నేను వెయ్యటమైతే వేశాను. హీరోయిన్ నాట్యం చేస్తుంటే ఆవిడ వెనకాతల 'హై, హై!' అంటూ పదిమంది మగవాళ్ళు డాన్సు చేస్తారు. వాళ్ళలో ముందు నించున్న వాడిని నేనే. . . అయితే ఆ సీను కాస్తా సెన్సారు వాళ్ళ కత్తెరకు ఎర అయిపోయింది. అందువల్ల నాకు ప్రేక్షకుల కటాక్షం పొందగలిగే అవకాశం లేక పోయింది. అందుకని. . .

"ఇంతకీ నాకారు హీరో వేషం వెయ్యలేదన్న మాట !" అంటూ విస్తుపోయింది గీత.

మోహన్ క్రాఫింగ్‌గారొ (నవ్వి) ఊర్కున్నాడు.

"ఇష్టం లేని వాళ్ళకే దాని గొప్ప తెలియదు. . . ప్రవేశ పెడుతూ ఊరికే చేరారా స్టేజి ఎక్కి పోవచ్చు. చిన్న ఎత్తుతో ప్రవేశించి ఇప్పుడు పేరు మోసిన తారల్లె కావాలన్న వాళ్ళు అటు ఉత్తరాది తారల్లోను, ఇటు దక్షిణాది తారల్లోను కన్పిస్తున్నారు. అందుకే ఏదో వేషమైనా వస్తుందనుకున్నాను. ఇంతకీ ఆ సీను సినిమాలో ఉంచనేలేదు. . కాళ్ళరిగేలా తిరి

ఆ యి దు రె ళ్ళు

గినా ఆ సినిమా వాళ్ళు నా డబ్బు నాకు ఇవ్వనూ లేదు. . . నాకో వంగ నామం పెట్టి పంపించేశారు."

గీత సానుభూతి చూపిస్తూ అంది.

"నాటకానుభవం అన్నారు— నాటకాల్లో వేసే వారా ?"

"కొండంత అనుభవముంది. . ఒకసారి మా స్కూలు వార్షికోత్సవానికి డ్రామా వేశాం. అందులో నేను యువరాజుకు నమ్మిన బంటును.

అంటే మరేం లేదు— యువరాజు పిలిచినప్పుడల్లా 'హుజూర్ !' అంటూ హాజరు కావాలి. . స్టేజి ఎక్కే టప్పటికి నాకు ముచ్చెమటలు పోశాయి సుమండీ. ప్రేక్షకులను చూసేసరికి నా ప్రాణాలే ఎగిరి పోయాయి. . . ఆ తర్వాత మళ్ళా ప్రాణాలు వచ్చే సరికి నేను గ్రీన్ రూంలో పడుకుని ఉన్నాను. ఏమయ్యిందంట, నేను స్టేజి మీద మూర్ఛపోయా నట. యువరాజు వేషం వేసిన వాడు తెలివైన వాడు. . వాడు వెంటనే 'ఎవరక్కడ ?' అని పిలిచే సరికి తెర పక్కనుంచి ప్రాంప్టు చేస్తున్న ఇద్దరు పరిగెత్తుకుని వెళ్ళారట. 'ఈ మూర్ఛరోగి సేవలు నాకింక వలదు. వేరొకరిని పిలువనంపుడు.' అన్నా డట యువరాజు. దాంతో వచ్చిన ఇద్దరూ నన్ను మోసుకెళ్ళి గ్రీన్‌రూంలో పడుకోబెట్టి ముఖం మీద నీళ్ళు చల్లి నానా సేవలు చేశారట. . ఇంకొకడు వెళ్ళి నా వేషం వేశాడట. . మొత్తానికి నాటకం ఎంతో బాగున్నదట. నేను మూర్ఛపోవటం కూడా నాటకంలో సీనే అనుకున్నారట అంతా. . . ఆ తర్వాత నేను వేయాలనుకున్నా ఎవరూ నాకు వేషం ఇచ్చేవారు కాదు. . ."

గీత నవ్వలేక ఉక్కిరి బిబిక్కిరైంది.

"ఈ మధ్య ఒక పేపర్లో చదివాను. ఎక్కడో ఒక మీటింగు జరిగిందట. అందులో అంతా ఎంతో బాగా ఉపన్యాసాలిచ్చారట. అంతవరకు మీటింగు చాలా చక్కగా జరిగిందట. సభికులంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారట. . చివరకు వందన సమర్పణ వంతు వచ్చిందట. కార్యదర్శి స్టేజి ఎక్కి దడదడ లాడుతూ, చెమటలు కక్కుతూ నోట మాటరాక నిలబడేసరికి సభికుల మనస్సు అదోలా అయిపోయిందట. అలా కూడా నిలబడకుండా అతడు అమాంతం తెలివితప్పి పడిపోయాడట. ఆ తర్వాత నలుగురూ వచ్చి అతన్ని ఇంటికి మోసుకు వెళ్ళారట. . పాపం ! సభకు వచ్చిన వాళ్ళంతా సరదా లేకుండా, దిగులుగా ఇంటికి వెళ్ళారట. . "

"మా నాటకానికి మీ మీటింగ్‌కి పోలికేమి టండి ? మా నాటకం చూసి అంతా ఒకటే చప్పట్లట. . చిన్నతనం కాబట్టి అప్పుడలా భయ పడ్డాను కానిప్పుడు భయానికిమనమంటే భయం!"

"చివరకు నాటకంలో కూడా మీరు హీరో వేషానికి పనికి రాకపోయారు ! మరి సినిమాల్లో ఎవరిస్తారు ?"

"అందంగా లేనంటారా ? పోనియ్యండి ! కామెడియన్ అవుతాను. అందంగా ఉన్నానంటారా ట్రాజెడియన్ లేదా హీరో అవుతాను. . . ఏమైనా లక్షలకు లక్షలు కళ్ళ చూడొచ్చు. . . "

సినిమా ప్రారంభమయింది. అరగంట అయ్యే టప్పటికి గీత తలనొప్పి అనుకున్నది కణతలు నొక్కుకుంటూ.

"అమృతాంజనం కావాలా ?"


జవాబు రాక ముందే జేబులో చెయ్యి పెట్టాడు మోహన్.

గీత నవ్వింది.

"ఎప్పుడూ మందు వెంట తెచ్చుకుంటారా?"

"సినిమాల కెళ్ళేటప్పుడు తప్పకుండా తెచ్చు కుంటాను. . లేకపోతే డబ్బిచ్చుకుని సగంలో ఇంటి కెళ్ళిపోవటానికి నాకు మనస్కరించదు సుమండి ! ఎందు రానుకుంటున్నానైనా చివరికంటూ సినిమా చూడాల్సిందే !"

ఇంటర్వల్‌లో మోహన్ పాటల పుస్తకం కొంటానన్నాడు. (సశేషం)



ఖరుని ఆత్మకథ

యం. యస్. ఆర్. మోహన్

నీరెండ కాస్తోంది. వారం రోజులుగా పడిన వర్షాల మూలంగా ప్రశాంతి దొరికింది. మళ్ళా ఈ రోజే నాకిరేవు ముఖం చూశాను. గుడ్డలు వారం రోజులుగా తేలేదని కష్టమర్స్ అంతా వేక తేశారని; కోపంతో మరో ఒకట్రెండు బట్టలను నా వీపుపైన మోపి, మరీ తోలుకు వచ్చాడు చాకిరేవుకు మా యజమాని, హిజ్ ఎక్సలెన్సీ మిస్టర్ చాకలప్ప. ప్రొప్రయిటర్— రాజా వాషింగ్ కో. అలా లేలేత పచ్చికను నములుతూ ఉన్న నాకు "అప్పో! ఏం వరదలో" అని మా చాకలప్ప—పక్కింటి చాకలి రామన్నగారి భార్య సుబ్బమ్మతో అనడం వినిపించింది. "అవును— ఈ వరదల్లో సగం గుడ్డలన్నా కొట్టుకుపోతే బాగుండునే— బరువన్నా తగ్గును" అన్నాను నేను. ఈ మాట వినివినగానే నా దగ్గర నిలబడివున్న పక్కింటి రామన్నగారు తోలుకొచ్చిన మాక్సాన్ మేట్ "ఛ— వెధవా కుక్కకున్న విశ్వాసంలేదనే ని(వ)న్ను గాడిదా అన్నారు. మన యజమానులకు నష్టం తలపెట్టుట చాలా ఘోరం." అని నన్ను మందలించాడు.

అంతా ఇంతే. నన్ను మందలించేవారే. ఇంతలో మనువు ఒకసారి, బరువెక్కగా అనిపించి, ఈ బాధపడలేక, మా యజమాని ఒక సందులో అటు వైపు తిరగ్గానే, ఇటువైపు తిరిగి (మూట తో సహా) పరుగెత్తి, ఒకచోట కాలుజారి పడ్డాను. ఎదురుగా వస్తున్న మా మేనత్తగారి వేలు విడిచిన బావ మరది చెల్లెలు కొడుకు స్నేహితుడు ఎదుర్లై "వాటీజ్ కథ! ఏమా కంగారు" అన్నాడు. నేను కన్నీరు కారుస్తూ గద్గదికంగా నా కథంతా వినిపించుచూ "చూడు బ్రదర్! ఈ బాధ ఎలా పడను— తిండి లేదు. బరువెక్కువ. అందుకని ఈ బాధ భరించలేక పారిపోతున్నాను" అనగానే "మిస్టర్! నీలాంటి వాళ్లుండబట్టే మన జాతినంతా వెధవ గాడిదల జాతి అని మానవులంతా నిందిస్తున్నారు. నాకు మా చెడ్డ కోపం వచ్చింది. "చూడయ్యా! పంచతంత్రం కథలు చదివావా! అందులోను మనవాడొకడు, తన యజమానికి మంచి చేయబోయి హాని కొని తెచ్చుకొనుట నీ వెరుంగవా? అని ప్రశ్నించాను. "వాట్! ఎవరా యజమాని! ఏమా కథ" అని ప్రశ్నించాడు, మా మేనత్తగారి సో అండ్ సో. నేను కథను వినిపించాను.

"పూర్వంబున వాషింగ్టన్ అను నగరంబున ఒక చాకలి వసిస్తూ ఉండెను. అతనికి ఒక విశ్వాసం (కల జంతువు) మరొక పరోపకారం (చేయు మనస్తత్వముగల మన జాతివాడు) ఉండిరి. ఒక రోజు అర్ధరాత్రి చాకలి ఇంటిలో దొంగలు పడగా, పరోపకారం— విశ్వాసంతో "మిత్రమా! గాండివా— ఎవ్వరో మన గృహంబున ప్రవేశించి, మన యజమానికి హాని తలపెట్టనున్నట్లున్నది. కావున కొంచెం అరచి మన యజమానిని మేల్కొలుపుమా" అనగా, విన్నా, విశ్వాసం "పోవోయ్— నాకు సరిగా తిండి పెట్టడు— పోతేపోనీ— దొంగలు ఎత్తుకుపోయేది బట్టలేగా— నీకు బరువన్నా తగ్గుతుంది." అనెను. అంతట ఆ పలుకులను వినిన, పరోపకారం "నీ పేరు విశ్వాసం. కాని అంతా అవిశ్వాసం లక్షణాలున్నాయి నీలో. నే నిదే మన యజమానిని మేల్కొలిపెదను. అని వినుము తన మృదు మధుర కంఠమునెత్తి, మేలుకొలుపు పాట పాడగా— దొంగలు (గుడ్డలతోసహా) పారిపోయ్యారు. యజమాని లేచి, నిద్రాభంగమునకు కోపగించి, ఒక బడితెతో మనవాడైన పరోపకారాన్ని" ఉతికె చెప్పలేక కన్నీరు కార్చగా— "ఓహో— ఇది నిజమేనా— ఎంత దురదృష్టవంతుడవోయీ పరోపకారం" అంటూ గొంతెత్తి హృదయ స్పందన నగునట్లు విలపించాడు మా మేనత్తగారి... స్నేహితుడు.

ఇట్లా మే మిద్దరం పరోపకారాన్ని గురించి చింతిస్తుండగా ఎప్పుడొచ్చాడో మా యజమాని వచ్చి, వాలుగంటించి, లాక్కుపోయాడు. పోతూ పోతూ మా మిత్రుణ్ణి తలచుకుని రెండు కన్నీటి బొట్లు కార్చాను.

అట్లా మా యజమానితో ఆ రోడ్డులో పోతుంటే —ఒక గుడిలో (అది బడి అంట లెండి) ఒక పంతులు :

"గంగిగోవు పాలు గంటడైనను చాలు, కడవెడైన నేమి ఖరము పాలు" అని చెప్తున్నంటే, పిల్లవాడు "గంగిగోవుపాలు కడవడైన నేమి —గంటడైనను చాలు ఖరము పాలు" అంటున్నాడు. దాంతో కోపం వచ్చిన ఆ పంతులు —ఇంకేమీ అనలేక "సరిగా చదవరా వెధవా —గాడిద వెధవా" అంటూంటే ఎవరు నన్ను వెధవంటున్నారే అని వెనక్కు తిరిగి చూశాను. కాని నన్ను కాదనేసరికి ఎంతో చింత వేసింది. "ఛీ. ఛీ! ఇప్పుడు ఈ పిల్లలంతా చదువు నేర్చుకోలేక సర్వవిద్యా పారంగతులమైన మాకే కళంకం తెస్తున్నారు —"సభా 'ఖ' రుడు" "సుధా 'ఖ' రుడు" మొదలైన ప్రఖ్యాతిగాంచిన పేర్లుగల మమ్ము, ఒక్క రాల్ ఒక చదువురాని విద్యార్థితో పోలిస్తే —ఎంత అవమానం. ఎంత ఇగి. ఎంత అధీ —పిల్లమీద పరువునష్టం దావా వేయాలనుకొన్నాను.

నిజంగా వేమనకవి అంటారే, - నాకు తెలీదనుకోండి —చాల గొప్ప కవి. ఎందుకంటే ఆయనే కనుక 'కడవెడైన నేమి గోవుపాలు" అనేవో మా బిడ్డలకు పాలు లేకుండా -(ఇప్పుడు అవి దూడల నాదిరి) -అవస్థ పడేవారు. కావున ఆయనకు నిజంగా మా జాతి తరఫున వందనా లర్పించాను.

* * *

సరే అది అలా కానీండి. నే నొకరోజున మా అమ్మతో, వీధిలో పోతూంటే ఒకావిడ, తనవాటి నసరి బిడ్డతో "చూడరా! ఆ గాడిదపిల్ల వాళ్లమ్మ చెప్పినమాదిరి, నడుస్తోంది చూడరా! దాని



బహిష్టు రోజులలో లతకు నొప్పిగా వుండేది



నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జలుబు, మామూలు అస్వస్థతలు మొదలైనవాటి నివారణకు ఎల్లప్పుడూ సారిడన్ వాడండి.

ఒకే ఒక **సారిడన్** 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును,
నవోత్సాహమును కలిగించును

ఒకే ఒక సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 పైసలు

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: **వాల్టాస్ లిమిటెడ్**

JWT VT 1849 A,

ఖరుని ఆత్మకథ

బుద్ధిలో సగం కూడ లేదు కదరా నీకు'' అంటూంటే విన్న నేను, మా అమ్మ గర్వంగా తలెత్తుకొని నిటారుగా నడిచాము. ఇంటికొచ్చాక మా అమ్మ నన్ను మెచ్చుకొంటూ ఇలా అంది : ''ఇలా మంచిపేరు సంపాదించాలి నాయనా ! మన వంశంపేరు నిలబెట్టాలి. మీ వంశంలో మీ ముత్తాతకు ముత్తాత వేల మూడు నందలా ముప్ఫయిమూడవ తరంలో మనజాతి మూలపురుషుని కాళ్లను. భగవంతుడైన ఆ శ్రీకృష్ణుని నాయన వసుదేవుడట్లాటివాడే పట్టుకొన్నాడట. కాబట్టి ఆ వంశం పేరు నిలపాలిరా నువ్వు'' అంది. ''సరే'' నన్నట్టుగా తలూపాను.

* * *

ఇన్ని రోజులు సంగీతంలో మేమే పైచెయ్యిగా ఉంటే —ఇప్పుడు కొందరు మహానుభావులు మా కంఠాన్ని దుమ్ముకొట్టి —మా రాగాలను సొంతం చేసుకొని ప్రైజులు సంపాయిస్తున్నారు. కానీ సంతోషించదగ్గ విషయం ఏమిటంటే ఈమధ్య సినిమాల్లో వచ్చే ''రాక్ అండ్ రోల్'' పాటలకన్నా మా గాత్రసంగీతమే బాగుందని చాలామంది మెచ్చుకొంటుంటే —నాలుగు చెవుల్తో నే విని ఆనందించాను. ఎందుకంటారా మా తాతగారే మహా ఘనత వహించిన ''గాన గార్దభ'' ''ఖరప్రియ రాగనేత'' యిత్యాది బిరుదాంకితులైన శ్రీ శ్రీ ఖరేశ్వరరావు గారు.

ఇంకొక మాట —మేము —మా పేరు ఎంతవరకూ వచ్చామంటే, ఇప్పుడు ప్రేయసీప్రియులు పూర్వములో వలె హంస సందేశం —మేఘసందేశం — శునకసందేశం. అయాంసారీ —శుకసందేశం — పంపుకొనేటట్లు —ఇప్పుడు గార్దభ సందేశం పంపుకోవచ్చునని, అందులకు మేం పనికివస్తామని —నిరూపించడానికై —''లక్షాధికారి'' సినిమాలో —రేలంగి —గిరిజను ప్రేమించేటప్పుడు ముందు —మా పక్కింటికి ఎదురింట్లో ఉండే మా మేనత్త కూతుర్ని ''ఐ లవ్ యూ'' అని మొదలుపెట్టి, తర్వాత గిరిజను ప్రేమించాడట —మీరు చూడలేదేమో—

అప్పటినుంచి దానికి ఒకటే గర్వం —తనే సినిమాలో నటించినట్టు —తననే గిరిజకంటే —రేలంగి ముందు ప్రేమించినట్టు ..... ఇది గర్వం గాక మరేమిటో —అప్పట్నుంచి, అది రోజూ నాల్గు ప్రొద్దులా ఉలవ గింజల మసాలాదోసె, పచ్చిగడ్డి పచ్చడి, ఉడికిన గింజల సాంబార్ తప్పితే తిండి తినటంలేదు. ఉడుకు (మురికి) నీళ్ల స్నానం లేందే నిద్రపోవటంలేదు. ఈమాట అది వినేటట్టు మరెక్కడన్నా అనేరు. దానివన్నీ గాడిద బుద్ధులే—ఎవరన్నా ఏమన్నా అంటే— గాడిద మాదిరి తంతుంది. జాగ్రత్తండోయ్.

మావాడిలాగొకడున్నాడు—అస్తమానం ''హ్వైలే —హ్వైలే'' అనో ''నైలే—నైలే'' అనో లేకపోతే ''హ్వైలే నైలే—హ్వైలే నైలే'' అనో అంటాడు. ఏమిరా అంటే ''దేవుడున్నాడు. లేడు. అహా—ఉన్నాడు లేడు'' అంటాడు వేదాంత ధోరణిలో—మావాడు వేదాంతం లెక్చరర్ లెండి—వారి ఇంతకూ ''హ్వై'' అంటాడా ''నై'' అంటాడా—మరేమంటారు. ★

చేతుల్లో బానిసను

29 వ పేజీ తరువాయి

సైతాన్ పున్నమినాడు అక్కడికి వెళ్లాలని నిశ్చయించుకున్నాను.

ఆ రాత్రి నా టెలిఫోన్ మోగింది.

''బ్రదర్ హోడ్ ! మన ప్రభువుకి సంజాయిషీ చెప్పుకో !'' అని, నే నెవరని అడిగినా సమాధానం ఇవ్వకుండా అవతలి వ్యక్తి టెలిఫోన్ పెట్టేశాడు.

అయిదు నిముషాల తర్వాత తలుపు తట్టారెవరో. బయట ఒక 'ఫాదరీ' కనిపించాడు. నల్లని దుస్తుల్లో ఉన్నాడు.

''మిమ్మల్ని కలుసుకోగలిగినందుకు సంతోషంగా ఉంది,'' అన్నాడు చెయ్యి ఊపుతూ. ఆయన నెమ్మదితనం నాలో ఎందుకో కలిగిన భయాన్ని తగ్గించింది. లోపలికి పిలిచాను. కొంతసేపు ఇవీ అవీ మాట్లాడాము.

''నా పేరు మిత్రాన్'' అన్నాడు. నేను అతను వెళ్లేముందు ''మీది ఏ చర్చి?'' అని అడిగాను.

''మన ప్రభువు పంపించాడు హోడ్ !'' అని జవాబు చెప్పాడు అతను.

నేను అదిరిపోయాను. నా ఆశ్చర్యం నుంచి కోలుకునే ముందరే అతను వెళ్లిపోయాడు.

నా కుర్చీమీద చిన్న చీటీ ఉంది. ''తిరిగి రావాలి.'' అని ఉంది, అంతే ! బెదరింపులేదుకదా అని సంతోషించాను. అయినా, నాకు విముక్తి లేదని వారు నిర్ణయించారన్నమాట.

పున్నమినాడు 'రింగ్‌వుడ్' అడవి దగ్గరికి కారులో వెళ్లాను. చీకటి పడిన తర్వాత నడిచి, నిర్ణీతస్థలం చేరుకున్నాను.

ఎవరూ లేరు. కొంతసేపు వేచి చూశాను. ఇక లాభం లేదనుకుని తిరుగుముఖం పట్టాను. కాని, చెట్లనీడల లోనుంచి, చీకట్లో కాగడాల వెలుగులు, శబ్దాలు హఠాత్తుగా వచ్చాయి.

నా చుట్టూ మధురంగా నుంచుని ఉన్నవారితో, వణుకుతున్న గొంతుకతో అన్నాను ! ''నేనే హోడ్‌ని. తిరిగి వచ్చేశాను !''

వాళ్ళు ఇంకా మధురంగానే నా మీదకి నడిచి రావటం ప్రారంభించారు. నేను భయంతో, ''మాట్లాడండి ! మాట్లాడరేం ?'' అని అరిచాను.

కాగడాలు నా కళ్లు మిరిమిట్లు గొలిపాయి. కళ్లు కప్పుకుని పరిగెత్తాను. ఒక చెట్టుకొమ్మ తగిలి కిందపడిపోయాను. ఎలాగో ఇల్లు చేరుకున్నాను. నా లాగూ చిరిగిపోయింది. నా భార్యతో దారిలో దాగి ఉన్నవారితో కలియబడ్డానని అబద్ధం చెప్పాను. ఆమెకి సైతాన్ సంఘం గురించి తెలీదు.

ఈ సంఘటన తర్వాత బెదరింపులూ, హెచ్చరికలూ ఎక్కువ అయ్యాయి.

''డిబ్బో నీ పని అయిపోయింది !''

''ఇంకెంతకాలం బతుకుతావులే !''

టెలిఫోన్‌లో బెదరింపులూ, కాగితం చీటీల హెచ్చరికలూ నన్ను పిచ్చివాడిని చేసేస్తున్నాయనిపించేది.

ఇవి ఉత్త బెదిరింపులు కావని త్వరలోనే తెలుసుకున్నాను. (ఇంకావుంది)

క్షంతవ్యాలు

12 వ పేజీ తరువాయి

"ఇది తాగుతే ఏముంది సాబ్ తాగితే అ సినత్తైనది తాగాలి—" అన్నాడు సుబానీ. అప్పటి నా ఒళ్ళు తేలిపోతున్నది. ఒక్కసారి సుబానీ కళ్ళ ల్లోకి చూసి జేబులోని రూపాయి నోట్లు సుబా చేతుల్లో పోశాను.

"ఇంతేనా" అన్నట్లు చూశాడు సుబానీ.

నేను మౌనంగా రిక్షా ఎక్కాను. సుబా టున్నాడు. సచ్చిబూతులు. . నాకు వినబడడం లేదు. రిక్షా సాగింది. నా కళ్ళు మండుతున్నాయి. కా ఆ రోజు సాయంకాలం జరిగిన సంఘటన నా కళ్ళల్లో మెరుస్తోంది!

చీకటిని చీల్చుకుంటూ పోతున్నది రిక్షా.

నా ఆలోచనలు వెనక్కు పోయాయి ?

ఆ రోజు చార్‌మినార్ దగ్గిర సందులో ఉన్న మిత్రుడ్ని చూడడానికి బయలు దేరాను. సంది చివర, ఎరదాటున నవ్వుతున్న సుందరిని చూశాను. బోయాను. ఆ నవ్వును లోంగిపోయాను. ఆ నవ్వు అరనిమిషం చూడాలంటే అరువందలు. అరగంట అనుభవించాలంటే ఆరువేలు కావా లన్నాడు సుబానీ.

"ఆరువేలు కావాలి. . ఆరువేలు కావాలి—"

ఈ జీవితంలో ఆనందం అనుభవించాలంటే ఆరువేలు కావాలి. . పదివేలు ఇచ్చినా అంత అం గత్తె దొరుకుతుందా ? అప్పటినుంచి నా ఆప్పరనలు (నా భాషలో) ఒక ఎత్తు, అంటే ఒ ఎత్తు.

"ఆరువేలు కావాలి ఆరువేలు కావాలి"

అప్పులు పెరిగిపోతున్నాయి. అసలు అప్పు దొరకడం లేదు.

రిక్షా మలుపులు తిరుగుతూ పోతున్నది.

నా జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది

సౌందర్యాన్వేషణ నా ప్రధాన ఆశయం. జీవితాన్ని సంపూర్తిగా అనుభవించడం నా అభిలాష. అందుక లక్ష్మి అడ్డువచ్చింది. తెగించాను.

చివరికి పెళ్ళి చేసింది. ముందర "వద్దు" అన నుకున్నాను. . కాని సునంద ఒక మోస్తరు అందగత్తె నన్ను ఎక్కువ ఆకర్షించింది సునంద ఆస్తి. ఆ ఆస్తితో ఆనందాన్ని పొందవచ్చు. కాని అమె ఎప్పుడు ఆస్తి కోసం కొడుక్ని అడుగదు. నా కథకు కోసం. . ఆ ముసలాడు స్వార్థం గుండెలబ్బుతో బాధ పడుతున్నాడు కదా. . . ఆస్తి మొత్తం నా పేరున వ్రాయకూడదూ. . అందుకు తగిన శాస్త్రి చేస్తున్నాను.

రిక్షా ఆగింది. రిక్షావాడికి డబ్బులిచ్చి తలుపు తట్టాను. తలుపుతీసి జారిపోతున్న నన్ను పట్టు కుంది సునంద.

* * *

అయిదు నిమిషాలు నిల్చున్నాను. గార్డు విజిల్ వూదాడు. రైలు కూతకూసింది. ధైర్యం చేసి రైలు ఎక్కాను. కాని వారు ఇంకా అమె కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడుతున్నారు.

రైలు కదిలింది. గబగబా పెద్దపెద్ద అంగ లతో విండో దగ్గరకు వచ్చి "అసలు సంగతి మర్చి

పోకు—" అంటూ నా చెయ్యి నొక్కి వెళ్ళిపోయారు. జేబు గుడ్డతో కన్నీళ్ళు తుడుచుకున్నాను. డబ్బును ఇంతలా ప్రేమించే మనిషి, మనుష్యుల్ని ఎందుకు ప్రేమించలేక పోతున్నాడో నాకు పాలు పోకుండా ఉంది. రైలు కట్టించిన వేగంతో ముందుకు పోతున్నది. నేనింకా గతంలోనే ఉన్నాను.

గతరాత్రి సంఘటన కళ్ళకు కట్టినట్లు కనబడింది.

బాగా ప్రొద్దుపోయాక వచ్చారు నాన్నగారు. తలుపు తియ్యగానే తూలుతూ ప్రవేశించారు. ఎక్కడైనా పడిపోతారేమో అన్న భయంతో డ్రాయింగ్ రూంలోకి తీసుకు వెళ్ళాను— సిగరెట్ వెలిగించి అడిగారు తూలుతున్నట్టుగా.

"మీ ఇంటికి వెళ్ళావని ఉండా ?"

"నేను ఊరుకున్నాను.

"మీ నాన్న ఉత్తరం రాశాడు—" అంటూ ఒక ఉత్తరం నా కొందరికి వదిలారు — గబగబా విప్పాను.

[illegible]

[illegible] నుంచి [illegible] ఉత్తరాలు [illegible] ఉన్నాను. [illegible] ఉత్తరాలు రాస్తే [illegible] నా ఉత్తరాలు

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

సం॥

క్షంతవ్యాలు

నీకు అందటం లేదా ? నిన్ను చూడాలని ఉంది. వెంటనే ఒకసారి రా అన్నా—అబ్బాయిని అడిగానని చెప్పు.

ఈశ్వరాశీర్వాదాలతో—   నీ నాన్న.

రెండు నెలల క్రితం తారీకుతో ఉన్న ఉత్తరాన్ని రెండు మూడు సార్లు చదివాను.

''ఏమండి నాకు వచ్చిన ఉత్తరాలన్నీ నాకు ఇస్తున్నారా ? నేను మా నాన్నకు రాసిన ఉత్తరాలు పోస్టు చేస్తున్నారా ?—'' అన్నాను చివరికి ధైర్యం చేసి.

''పాపిష్ఠిదానా. . నన్ను అనుమానిస్తున్నావా. . అవమానిస్తున్నావా ?'' అంటూ విప్పిన కోట్నను గది మూలకు విసిరి వేశారు. నాకు మౌనమే శరణ్యమయింది.

''కాని కట్నం లేకుండ నిన్ను పెళ్ళి చేసుకుంటే నీకింత ఒళ్ళు కొవ్వెక్కిందా ? మీ నాన్న ఆస్తి మొత్తం నా పేరున రాస్తానన్నాడు. రాయలేదేం. . . ఎవరినో పెంచుకుంటాడట ? ఇంక నాకేం ఇస్తారు''

నేను మాట్లాడక పోయేసరికి మరింత రెచ్చిపోయారు.

''సునందా. . నువ్వు వెంటనే మీ వూరు వెళ్ళాలి. మీ నాన్న చేత ఆస్తి మొత్తం నాకు రాయించాలి. లేకపోతే నీకు నాకు సంబంధం లేదు—''

నాన్నగారి ఉత్తరం చూస్తూ కూర్చున్నాను.

''ఏం. . మూగనోము పట్టావా ? ఇంకో వారం రోజుల్లో మీ నాన్న ఆస్తి మొత్తం నా పేరున రిజిష్టర్ అయిపోవాలి. . లేకపోతే విడాకులు ఖాయం'' అన్నారు.

నా చేతులో ఉత్తరం నలిపి పారేస్తూ

''మీ నాన్న ఇలాంటి ఉత్తరాలు పది రాశాడు. ఒక్కదానిలో కూడా ఆస్తి విషయం రాయలేదు... నువ్వు వెంటనే బయలు దేరాలి—''

''ఇప్పుడేనా ?—'' అన్య మనస్కంగా అడిగాను.

''ఇప్పుడే. . అమ్మలేదా ?—''

''లేదు. . పురాణానికి వెళ్ళారు—''

''శుభం. . పద. . టైమ్ అవుతోంది—''

*   *   *

టికెట్ కొని చేతికిచ్చి కొంత చిల్లర ఇచ్చారు. రెండు అడుగులు ఇద్దరం వేశామో లేదో—

''హలో. . రజా—'' అంటూ ఒక వయ్యారి పలకరించడం. . మా వారు ఆమె వెంటపడి కంటీన్ దగ్గరకు వెళ్ళారు. ఇద్దరు కలసి టీ త్రాగారు. . . నేను మవునంగా అయిదు నిమిషాలు నిల్చున్నాను.

*   *   *

'టికెట్ ప్లీజ్—'' ఆ పిలుపుతో గత స్మృతుల నుండి తేరుకొని టికెట్ ఇచ్చాను. పంచ్ చేసి ఇచ్చేశాడు టికెట్ కలక్టర్.

గుంటూరు స్టేషన్‌లో రైలు ఆగింది. ఆత్రతతో రైలుదిగి రిక్షా ఎక్కాను. రిక్షా మా సందులోకి వచ్చింది. నా కుడికన్ను అదిరింది. భయపడ్డాను.

''ఇల్లెక్కడండీ'' అంటున్నాడు రిక్షావాడు.....

''ప్లీడర్ రంగనాథం అన్న నల్లబోర్డు లేదూ. ఆ ఇంటి ప్రక్కన—'' అంటూ ముందుకు చూశాను. నా కళ్ళ చెదిరిపోయాయి. కళ్ళు ఒకసారి నలుపుకొని చూశాను. రిక్షా ఆగింది. బోర్డు కేసి మళ్ళీ చూశాను. ''డాక్టర్ బి. ఆర్. సి. పద్మా....ఎమ్.బి. బి.యస్. ఇది మా ఇల్లా.....కాదా....అన్న అనుమానంవేసింది. కానీ అది మా ఇల్లే... ఆ గోడలే... ఆ కిటికీలే....., పొగడచెట్లు, మామిడిచెట్లు, మా ఇల్లే...... గబగబా గేటు తీసుకుని లోపలికి ప్రవేశించాను.....వరండాలో నా కిష్టమైన అరుణోదయ చిత్రం .... మా ఫోటోలే ..... అంతలో తలుపుతెరలు తొలగించిన వ్యక్తి వచ్చాడు. నేను వెనక్కు తగ్గాను.

''ఎవరు కావాలండీ—'' అంటూ మర్యాదగా అడిగాడు....

''రిటైర్డు తహసిల్‌దార్ మధుసూధనంగారి ఇల్లు ఇదేనానాండీ'' తడబడుతూ అడిగాను.

''అవునండి..... వారి దాయాదులు మాకు అమ్మారు.''

''వారిప్పుడు, ఎక్కడుంటున్నారండీ''.

''క్షమించండి......వారు స్వర్గస్థులై ఇరవై రోజులయింది.''

నా తలమీద పిడుగు పడినట్లయింది.

నా కాళ్ళ క్రింద భూమి తొలగిపోయింది. అంతే. అచేతనంగా నేలపై పడిపోయాను. తరువాత ఏమి జరిగింది నాకు తెలియదు.

*   *   *

నాకు మెళకువ వచ్చేసరికి పది నిమిషాలు పట్టిందట. తరువాత డాక్టర్ విమల చెప్పింది.

ఆమె మా ఫామిలీ డాక్టర్.

''ఏం...... సునందా ఎలా ఉంది'' అని అడిగింది. నేను కాఫీ త్రాగిన తరువాత.

''నాకు బాగానే ఉంది డాక్టర్—'' అన్నాను బలహీనంగా.

''దిగులుపడకమ్మా.......పెద్ద ప్రాణం.... అప్పటికీ చాలా ప్రయత్నం చేశాము—'' అందామె తిరిగి.

నేను ఆవిడ కళ్ళలోకి చూశాను.

''చూడు సునందా నిన్ను ఒకటి అడుగుతాను ఏమనుకోవు కదా—'' అంగీకార సూచనంగా తల వూపాను.

''నువ్వు నీ భర్త దగ్గర క్షేమంగా, ఆనందంగా ఉండవచ్చు. ఆ విషయాన్ని ఒక ఉత్తరం ముక్క రాస్తే ఏమమ్మా—'' ఆమె ధోరణిలో మందలింపు ప్రతిధ్వనించింది.

''రాశాను'' ''అవి అందలేదు అంటావు. అవునా''

''మీరెలా అనుకున్నా ఫరవాలేదు ... నాన్నను చూడలేకపోయాను...... దురదృష్టవంతురాల్ని—''

''మీకు టెలిగ్రాం.......ఇచ్చానని మీ అత్తయ్య చెప్పింది.

''ఇంకేం చెప్పింది—'' అన్నాను విర్లిప్తంగా.

''నువ్వు సమంగా ఉత్తరాలు రాయడంలేదని మీ నాన్నని చూడడానికి రావడంలేదనీ.....మీ నాన్న ఆస్థి మొత్తం తనకే రాశాడని చెప్పింది—''

''నిజంగానా డాక్టర్—'' నా పెదవులు ఒణుకుతున్నాయ్.

''మీ అత్తయ్య అమ్మిన ఇల్లే మేము కొనుక్కున్నాం. అప్పటికి మీ నాన్న ఇంకా జీవించే ఉన్నారు. హాస్పిటల్‌లో నెల రోజులు—''

డాక్టర్ మాటలు వినబడడంలేదు .... నాన్న చెప్పిన మాటలు నా చెవులలో మారుమ్రోగుతున్నాయి.

''ఇక నువ్వు హితవైన, అహితవైనా 'మీ ఆయన' నీడలో సంచరించవలసినదే.....నువ్వు ఇప్పుడు

శ్రీమతి రాజశేఖరానివి... ..నీ నివాసం....అక్కడే—"!

బలహీనంగా కళ్లు మూసుకున్నాను.

*   *   *

నా కెప్పుడు నిద్రపట్టిందో నాకు తెలియదు. వంటమనిషి నన్ను లేపుతూంటే ఉలిక్కిపడి లేచాను.

గడియారం ఏడు గంటలు కొట్టింది....

"అమ్మగారు.....అయ్యగారు వచ్చారా ?"

"రాత్రి వెళ్లిన దగ్గరనుండి రాలేదండి—"

నా మనస్సెందుకో కీడును శంకిస్తున్నది. రాత్రి పురాణంనుంచి వచ్చేసరికి తోటమాలి వరండాలో గురకలు తీస్తున్నాడు. అయ్యగారు, అమ్మగారు.... సినిమాకు వెళ్లారని చెప్పాడు...కాని రాలేదు......

నేను అలా ఉదాసీనంగా కొన్ని క్షణాలు కూర్చున్నాను...... రాజశేఖరం పుట్టుకలకు ఎంత బాధ పడ్డాను...చివరికి వాడ్ని దక్కించుకున్నాను. ఆయనను దూరంచేసుకున్నాను. అప్పటినుండి అతి గారాబంగా పెంచాను. నా అతి గారాబమే వాడ్ని చెడగొట్టింది. చిన్నప్పుడే దొంగతనంగా సినిమాలు చూసేవాడు... అనిలే చిన్నతనం అనుకునేదాన్ని. సిగరెట్లు త్రాగడం నేర్చాడు.....పెద్దయ్యాక నేర్చుకోక తప్పదుకదా అని వూరుకున్నాను......ఆడపిల్లలను ఏడిపిస్తున్నాడని ఫిర్యాదులు వచ్చేవి. కుర్రాడు" అని సర్ది పుచ్చుకున్నాను. తరువాత, తరువాత తెలిసింది నా కొడుకు ఒక జూదరి. త్రాగుబోతు, వ్యభిచారి అని. అప్పుడు విలపించాను...... వాడ్ని సన్మార్గంలో పెట్టడానికి ప్రయత్నించి విఫలురాలనై పోయాను. చివరికి పెళ్లి నిశ్చయించాను. ఒప్పుకున్నాడు. ఇంక బాగుపడతాడులే — అనుకున్నాను. కానీ కట్నం తీసుకోలేదు. తీసుకుంటే "హరి" అనిపిస్తాడని తెలుసు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఈ మధ్యన వాడి ధోరణినిబట్టి చూస్తుంటే 'ఆస్తికోసం' సునందను వేధిస్తున్నట్లు కనబడుతోంది......సునందకు చెప్పాలి. కాని నా మనస్సులో ఏదో తెలియని అశాంతి. ఒక మంచి అమ్మాయి గొంతుక కోశాను..... నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

"అయ్యగారు ఆఫీసుకు రాలేదుట—" అంటూ నేను పంపిన పనిమనిషి తిరిగి వచ్చాడు.

నా కళ్లు తిరిగిపోతున్నాయి .... గడియారం నాలుగు గంటలు కొట్టింది..... కాని ఇద్దరూ రాలేదు.... రాత్రయింది.... తెల్లవారింది.

బలహీనంగా కళ్లు విప్పాను.... గుమ్మానికి అంటుకొని శోకదేవతలా ఉంది సునంద. నా కళ్లు మెరిసినాయ్....

"అమ్మా ... సునందా ... ఇలా రా అమ్మా ..." అన్నాను శౌమ్యంగా ....

"నన్ను క్షమించండి.... అత్తయ్యగారు .... నన్ను క్షమించండి—" అంటూ నా కాళ్లపై పడింది సునంద..... ఆమె చూస్తు విస్మురుతతా గ్రాసంగా అన్నాను .... "ఎక్కడికి వెళ్లావమ్మా—"

"మీకు తెలియని దేముంది. అత్తయ్యగారు .... మీ అబ్బాయి మా నాన్న ఆస్తికోసం పోట్లాడి చేశారు..... మొన్న రాత్రి బయలుదేరాను .... కాని నేను వెళ్లేసరికి అంతా అయిపోయింది."

"ఏమయిందమ్మా—" అన్నాను త్వరత్వరగా—

"మా నాన్న చనిపోయారు..... మా నాన్న నన్ను హెంటరిదాన్ని చేసి వెళ్లిపోయారు" అంటూ రోదిస్తూ నా ఒడిలో తలను దాచుకుంది సునంద.

"పిచ్చిపిల్లా .... మేమంతా లేమూ .... విచారించకమ్మా ...." అంటూ కన్నీరు తుడిచాను.

"నన్ను క్షమించండి .... అత్తయ్యగారు .... క్షమించండి .... మా నాన్న ఆస్తి మొత్తం .... మా అత్తయ్య వర్ధనమ్మ పేరున రాశాడు—"

ఉలిక్కిపడ్డాను నేను.

"వాడికి సంగతి తెలుసా ?"

"తెలియదని నేను అనుకుంటున్నాను" అంది సునంద. నొక్కి నొక్కి పలుకుతూ,

"లేదు .... తెలుసు .... అందుకనే నా బాబు తిరిగి రాలేదు .... ఎక్కడున్నాడో .... ఛీ. ఛీ ... వెధవ మనుష్యులు .... అదేం బుద్ధి పాడుబుద్ధి... ఆస్తి మొత్తం ఆవిడ పేరున ఎందుకు రాశాడు?" అన్నాను క్రూరంగా ఆమెకేసి చూస్తూ ....

"ఆయన ఎక్కడికి వెళ్లారు—"

"అదే నా బాధ .... ఏం .... అఘాయిత్యం చేశాడో .... ఇదంతా నీవల్లే తల్లీ .... నీవల్లే ...., పెళ్లిచేస్తే బాగుపడతా డనుకున్నాను .... కాని, మరింత చెడిపోయాడు— ఇక నాకు అందడు... వెళ్లిపోయాడు .... వాడికి తెలిసే ఉంటుంది.. మీనాన్న ఆస్తి మొత్తం వర్ధనమ్మకు రాశాడని ..... అందుకే వెళ్లిపోయాడు..... నా చిట్టిబాబు వెళ్లిపోయాడు.... ఇంక నా కెవరు దిక్కు—"

నా కంఠస్వరం పెరిగింది. రాక్షసత్వం రంగులు మారింది.

"నన్ను క్షమించండి అత్తయ్యగారు—" అంటూ తిరిగి నా కాళ్లపై పడింది సునంద. నిర్దాక్షిణ్యంగా ఆమెను నెట్టివేశాను.... "నిన్ను ఎవరూ క్షమించలేరు ... సునందా .... వాడి వినాశనానికి కారణం నువ్వు ఇప్పుడు వాడు చేసిన ప్రతి చెడ్డపనికి కారణం నువ్వు."

ఆయాసంతో ఆగాను. తిరిగి అన్నాను....

"వాడు తిరిగి వచ్చేవరకు నీకీ ఇంటిలో హక్కులేదు—"

"అత్తయ్యా—" అంటూ కుప్పలా కూలిపోయింది సునంద. నేను ఆమె దగ్గరకు పోదామనుకున్నాను. అంతలో ఎవరో "అమ్మగారూ—" అని పిలిచినట్లయింది. గబగబా వాకిట్లోకి వెళ్లాను.

"అమ్మగారు .... నిన్నటినుంచి బాబుగారు ఆఫీసుకు రాలేదు .... వారి టేబుల్‌మీద కవరు ఉంది" అంటూ ఒక పెద్ద కవరు ఇచ్చాడు ఆఫీస్ జవాన్. కవరుమీద ఎడ్రెస్ ఎవరో చిన్నపిల్లలు వ్రాసినట్లుంది. కవరునిండా పోస్టాఫీసు ముద్రలు ఉన్నాయి. గబగబా కవరు చింపబోయాను.... కని కవరు చింపే ఉంది..... అంత పెద్ద కవరులో చిన్న ఉత్తరం.... వూపిరి బిగబట్టి చదవసాగాను ..,


"చిరంజీవి సునందను దీవించి వ్రాయునది. అమ్మా, నా ఉత్తరాలకు బొత్తిగా జవాబులు రాయడం లేదేం. ఎందుకు నాపై ఇంత కోపం .... ఆలోచించంగా నాకో కారణం కనిపించింది. బహుశా ఆస్తి గురించి ఏమో.... అందుకే మన ఆస్తిలో, గుంటూరులో ఇల్లు కొద్దిపాటి పొలం, మినహా. మిగతా ఆస్తి సుమారు రెండు లక్షల ఖరీదుచేసేది మీ ఆయనపేరున రాశాను. రిజిష్టర్ చేయించాను. మరీ ఏమీ రాయకపోతే వర్ధనం మనస్సు ఆడిపోసుకుంటుంది. అందుకే కొంచం ఆమె పేరున రాశాను. ఇప్పుడు నీ మనస్సు కుదుటపడింది అనుకుంటాను .... ఆ రిజిష్టరు కాగితాలు పత్రాలు ఈ ఉత్తరంవెంట పంపుతున్నాను .... ఇవి మీకు సలక్షణంగా చేరడానికి తోటమాలి ద్వారా పోస్టు చేయిస్తున్నాను .... ఈ ఆలస్యానికి అల్లుడ్ని క్షమించమను .... త్వరగా ఒకసారి రా .... తల్లీ,... నిన్ను కనులారా చూసి కన్ను మూస్తాను .... వెంటనే రావలెను నీ నాన్న.

ఒక్క క్షణం నిర్ఘాంతపోయాను.

నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నా కప్పుడేం చెయ్యాలో పాలుపోలేదు ... ఈపాటికి వాడు ఆస్తి మొత్తం బేరంపెట్టి ఉంటాడు.... అందుకే ఇంటికి రాలేదు.... భారంగా అడుగులు వేస్తూ లోపలికి వచ్చాను .... సునంద వంటిమీద చెయ్యి వేశాను. నా వొంటికి ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లయింది.

"సునందా, నన్ను విడిచి వెళ్లిపోయావా ? క్షమించమ్మా .... నిన్ను అన్యాయం చేశాను ..." అంటూ బిగ్గరగా రోదించాను.

గోడమీద దేవుడి పటం క్రింద పడింది ! ★



అవీ యివీ అన్నీ :

ఎన్. టి. రామారావు అధ్యక్షతన 'ఆంధ్రపత్రిక అభ్యుదయ కళా మండలి 'తోబుట్టువులు' నాటక ప్రదర్శన: తారలు అంజలి కృష్ణకుమారిలచే బహుమతి ప్రదాన ఆవిష్కరణోత్సవాలు! నాటక రచయితకు సన్మానం!

ఆంధ్ర పత్రిక అభ్యుదయ కళామండలి' పేరిట ప్రెస్ ఉద్యోగులు, సంస్థలోని ఔత్సాహికులు కలిసి సంస్కారయుత సాంస్కృతిక ఉత్సవాలు జరుపుకుంటున్న మూడో ఏడాది ప్రముఖ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు ఆ ఉత్సవాలకు అధ్యక్షత వహించడానికి తీరిక చేసుకుని అనుకున్న వేళకి వచ్చారు: అదో విశేషం !

కొద్ది క్షణాలు ఆలస్యంగా తారలు అంజలీదేవి, కృష్ణకుమారి గారలు ఆ వరసలో రావడంతో మండలి ప్రదర్శించ నున్న నాటకం 'తోబుట్టువులు' చూడటానికి స్థానిక సెయింట్ మేరీస్ హాలులో ప్రేక్షకులు రెండు రకాలుగా ఉత్సాహాన్ని పుంజుకుని సిద్ధమయ్యారు. హాలు నిండిపోయారు!


శ్రీయుతులు భక్తవత్సలం, చిట్టిబాబు అనే ఇద్దరు యువకుల దర్శకత్వంలో— పత్రిక ముద్రణాలయ ఉద్యోగి, రచయిత అయిన శ్రీ సి. డి. యస్. రామయ్య సిరాతో వెలువడిన 'తోబుట్టువులు'లో ఈ రచయితతో పాటు శ్రీయుతులు గోపాలరావు, ఎ. వి. ఎల్. నరసింహారావు, జ్ఞానశేఖరం, దక్షిణామూర్తి, వసంతకుమార్, నరశింహులు, దామోదరరావులతో దుర్గా దేవి, రాజేశ్వరి నటించి పెద్దల ప్రోత్సాహానికి, పిన్నల ఉత్సాహానికి, ప్రేక్షకుల అల్లరికి— మొత్తం మీద విజయవంతమైన వార్షికోత్సవాల పట్ల అందరి ఆదరణ సానుభూతులకు—కరతాళ ధ్వనులకు, గురి కాగా, సభకు హాజరైన తారలు ముగ్గురు ఉత్సవాలలో పాల్గొన్న సంతోషానికి, చివర అభిమానుల తొక్కిడికి ప్రేమకి బాగా పాత్ర మయ్యారు. శ్రీ రామారావు అధ్యక్షుని గాను ప్రేక్షకునిగాను కూడా ప్రేక్షకుల ప్రత్యేక ఆకర్షణకి లోనయ్యారు.

ఒక అక్కయ్య [రాజేశ్వరి] తాను గుడ్డిదైనా అన్నదమ్ములకు తల్లియై పెంచడం అన్నదమ్ములలో ఒకడు అమాయకుడు మరొకడు మహోదారి, అయినా —అక్కయ్య కళ్లను బాగుచేయడం అక్క పెళ్లి చేయటం— ఇతివృత్తంగా కొంత హాస్యం, మూడు పాటలు—ఒక నాట్య మరో ప్రేమాయణం జోడించి శ్రీ రామయ్య స్వయంగా చిన్నతమ్ముని పాత్ర రాజును నిర్వహించి; అమాయకంగా 'అయిన వాళ్ల' మధ్య ఆడుతూ పాడుతూ ఉన్నట్లు— నటించి— గడుసుతనంగా అంజలీదేవి ద్వారా ప్రథమ బహుమతిని అందుకున్నాడు. శ్రీ రామారావు నాటకాన్ని చూస్తూ "మా కాలేజీ రోజులూ, నాడు ఉండే ఉద్రేకోత్సాహాలు జ్ఞాపకానికి వస్తున్నాయి"— అంటూ నాటకంలోని మెళకువలకు హర్షాన్ని; లోపాలకు సానుభూతిని, ఆ నటీనటులకు బోలెడంత ప్రోత్సాహాన్ని ఇచ్చారు. తారలకు మాలా సత్కారం— మండలి 'సావనీర్' ఆవిష్కరణం— రచయిత శ్రీరామయ్యకు, శ్రీ ఎన్. టి. ఆర్. చేతుల మీదుగా మండలి చేసిన యథోచిత, యథాశక్తి సత్కారం— కుమారి కృష్ణకుమారి ముచ్చటగా సంతోషపడుతూ సావనీర్‌ను ఆవిష్కరిస్తూ "థాంక్స్" అనడం— శ్రీమతి అంజలీదేవి బహుమానాలను నిర్ణయించి అవి అందిస్తూ "నన్ను మాట్లాడ మనకండి" అంటూ నాటకం గురించి, స్టేజీమీద, ప్రేక్షకుల మన్నన మేరకు అందరి సంతృప్తి మేరకు చాలాసేపు మాట్లాడటం నాటకంలోని హాస్య సన్నివేశాలూ, ఏడెనిమిది వందల మంది ప్రేక్షకులను గాంధీ జయంతి శలవుదినం వృథా పోయిందనకుండా ఇళ్లకు పంపించాయి !— రాత్రి పది గంట లవుతోంది అప్పుడు!

శ్రీ రామారావు మొదటిసారే అనా ప్రశంసనీయంగా నటించిన రాజు పాత్రధారి రామయ్యను, వీరరాజు పాత్రధారి— 'అనుభవం గల ఔత్సాహిక నటుడూ,' అయిన గోపాలరావును కుమారి రాజేశ్వరిని ప్రత్యేకంగా బాగు' అని పేర్కొనడమేగాక "మండలి వారే నాటక ప్రదర్శనలకు అవసరం కాగల రంగాలంకరణ, మైక్ మొదలైన సాంకేతిక పరికరాలు ఏర్పా కూర్చుకుంటే ఎంతో బాగుంటుంది" అనలేకపోయారు (నిజం).



"శభాష్ సూరి"లో రామారావు, కృష్ణకుమారి.



'ఉయ్యాల - జంపాల' ఔట్‌డోర్ షూటింగు దృశ్యం.

నటీనటులకు --- శ్రీ దామోదర్రావు కల్పనగారు తనంతో, ఆంధ్రపత్రిక సభ్య జనాకు గల ప్రత్యేక గౌరవాభిమానాలను చేర్చుతూనూ, అటు విష్ణదేవుం పైన ఆధార్మికతోను, ఇటు సందర్భం పట్ల ప్రేక్షకుల నవ్వుతోను— ఇచ్చిన బహుమతులు ఎప్పుడూ ఉన్నది ఆ తర్వాత నటీనటుల యొక్క నిర్వాహకుల యొక్క మొహాలలో సంతోషం బాగా అగుపించింది.

నాటకంలో, పిచ్చి రాజు పాత్రధారి కె. గోపాలరావు, చూపిన 'పెద్దరికం గల నటుని' రంగంలో బహుమానం అందుకున్నాడు. పటి రాజేశ్వరి ఖాతీయు బహుమతిని—

అవీ - ఇవీ - అన్నీ

నటి ఉన్నాదేవి ఒక పాత్రలో బలం లేక పోయినా అందులో ఉత్సాహం చురుకుతనం ఉన్నాయంటూ సహజంగా సరళంగా నటించి, ప్రశంసలు ఒక ప్రత్యేక కప్పును— అందుకున్నారు—

ఆరిస్టు నటులలో శ్రీ ఎ. వి. యల్. నర సింహారావు అద్వయవ నటీమణుల నటనగా అగు పించారు. శ్రీయుతులు వసంతకుమార్, దామోదర రావుగా తేజరోగా నిర్వహకులుగా ... ప్రేక్షకుల



"వివాహబంధం"లో భానుమతి, రామారావు.

మనసులు ; దూరగొంటే, తరవ తెలుగు పోలీసుగా జ్ఞానశేఖరం 'ఏజెంటు' బాగా ప్రదర్శించాడు— దక్షిణామూర్తి '420'గా రావడమే ప్రేక్షకులకి బాగుంది. (కానీ చాలా మంచి పోలీసు 420 కాదు)— అయితే శ్రీ నరసింహా 'పోలీసుగా' ప్రత్యేక హాస్యం అందించారు.

['ప్రధాన తెలుగులో హాస్యమున్నది' అన్న మాట గమనార్హం.] అంతా రాసి అసలు ప్రముఖ పాత్ర వహించి అడపా తడపా ప్రేక్షకుల అందోళనకి ఆగ్రహానికి పూనుకున్న మైకుల గురించి లౌడ్‌స్పీకర్‌ల గురించి చెప్పకపోవడం బాగుండదు. వినిపించక పోవడం— వినిపించింది అర్థం కాకుండా బరబర లాడటం— ఈ భయంతో నటీనటులందరూ మైక్‌లో తమ మాటలు పడుతున్నాయో లేదోనని ఇంకా పొడుగ్గా, బిగ్గరగా వస్తూ— కొంత నిరుత్సాహ పడటం — ఔత్సాహిక నాటక బృందాలన్నింటిలోను జరిగేదే అయినా అది జరగకుండా చేసుకోవడం చాలా అవసరం. ఎం. చిట్టిబాబు పార్టీ ఆర్కెస్ట్రాతో భువనేశ్వర్ ఒకపాట, 'జిక్కీ వసంత' రెండు పాటలూ పాడారు.'

నాటక ప్రదర్శనకు వచ్చి ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి ఉత్సవాలను జయప్రదం చేసిన పెద్దలలో శ్రీయుతులు శివలెంక శంభుప్రసాద్, పూర్ణచంద్రరావు (విజయా పిక్చర్స్) దిన పత్రిక ఆక్టింగ్ ఎడిటర్ పి. శ్రీరాములు ముఖ్యులుగా వారున్నారు.

పెట్లలో మాదసింహి బయలుదేరి వస్తూ కొన్ని అలక్ష్యమే అయినా కృష్ణకుమారి ఆవిష్కరించిన సావనీర్‌లో పలువురు ప్రముఖుల సందేశాలు, మూడు వ్యాసాలూ ఉన్నాయి. శ్రీయుతులు వి. వి. నరసింహారావు (పండుగ వస్తే పల్లె జీవితం ఎందుకు జ్ఞాపకం వస్తుందో రాశారు) ఖాదీ (నాట్యకళమీద చాలా మంచి వివరాలు ఇచ్చారు) పాత రాజ ప్రవాహం (సుప్రసిద్ధ రంగస్థల నటులను ప్రస్తావించారు) 'పిత్రుదాత' గురించి శ్రీ జలగం సుబ్రహ్మణ్యం వాయువు చక్కగా రాశారు.

పిరాజీ రాసిన కథలో చిన్న కథ, మరియు కాస్త పెద్ద కథ, ఉన్నట్టే ధోస్తుంది. ఇందులో పత్రిక సంస్థాపకులు నాగేశ్వరరావు పంతులుగారి ఛాయా చిత్రం ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శంభు ప్రసాద్‌గారి, వారపత్రిక సంపాదకులు శ్రీ రాధా కృష్ణ, మండలి గౌరవాధ్యక్షులు పత్రిక జనరల్ మానేజర్ శ్రీ కంచికరావుగారి ఛాయా చిత్రాలు, ప్రత్యేక శుభాకాంక్షలతో చేర్చారు.

ఇంకా ఇతర వేడుకల ఫోటోలు నటీనటుల ఫోటోలు, మండలి నిర్వాహకులు శ్రీయుతులు త్యాగరాయశెట్టి (అధ్యక్షుడు) నారాయణస్వామి (ఉపాధ్యక్షుడు), సుబ్రహ్మణ్యం (కార్యదర్శి), జ్ఞానశేఖరం (కోశాధికారి), రామచంద్రయ్య (ప్రచారశాఖ), వారి ఫోటోలు— మండలి యొక్క గత మూడేళ్ళ రిపోర్టు మాత్రమే గాక, అట్ట మీద శ్రీ 'బాపూ' రచన ప్రత్యేకంగా ఉన్నాయి.

నాటి అధ్యక్షుడు శ్రీ ధనకోటి ఉత్సాహంతోనూ నిర్వాహకుల కృషి అంతా వచ్చిన వాళ్ళకికూడా సావనీర్ మాదిరి 'ఫలాలు' కానుక, సెంట్రల్ డేవిస్ హాలులోని ప్రదర్శనలో శబ్ద ప్రసార యంత్రాల మోటు ప్రవర్తనా వచ్చాయా? అన్నది అనుమానం— మండలి వాళ్ళ కృషి ఇంకా జయప్రద మవ్వాలని నా ఆకాంక్ష. **—పి. కృష్ణానంద్**

అవీ - ఇవీ - అన్నీ

'కప్పలు' ప్రదర్శన

మద్రాసులోని ఆంధ్ర బాలానంద సంఘం వారి సహాయార్థం ప్రదర్శించిన ''కప్పలు'' నాటకం స్థానికంగా ఉన్న తెలుగు వారిని బాగా ఆకర్షించింది.

రెండు గంటలకు పైగా పట్టిన ఈ ప్రదర్శన కార్యక్రమానికి డాక్టర్ పి. వి. రాజమన్నార్ ప్రధాన అతిథిగా విచ్చేశారు.

చెరువులో నీరు చేరినప్పుడు కప్పలు ఎలా ఆ నీటిని అంటి పెట్టుకొని ఉంటాయో, అదే విధంగా, ధనవంతుణ్ణి చుట్టాలు ఎప్పుడూ చుట్టు ముట్టి ఉంటారు. ఆ ఉన్న డబ్బు కాస్తా అయిపోయాక, వచ్చిన చుట్టాలంతా ఎవరి దోవన వాళ్ళు వెళ్ళిపోతారు— ఈ నగ్న సత్యాన్నే ఆధారం చేసికొని ఈ నాటక రచన చేయబడింది. జీవితాల్లోని లోతుపాతులను బాగా గ్రహించ గలిగిన వారు, ప్రపంచపు రీతులను కూలంకషంగా అవగాహన చేసికొన్న ప్రసిద్ధ రచయిత ఆచార్య ఆత్రేయగారు దీనిని వాస్తవానికి సన్నిహితంగా రచించారు.

ధనవంతుడైన శ్రీ పతిగా శ్రీ డి. జి. శర్మ చక్కగా నటించారు. పంకజమ్మగా శ్రీమతి రత్నాకుమారి, కొన్ని సందర్భాలలో అతిగా నటించినా, మొత్తం మీద మంచి వినోదాన్ని కలిగించింది. మిగిలిన పాత్రధారులైన — శ్రీయుతులు బి. వి. శేషగిరిరావు, యస్. మునిరత్నం, జె. వి. ఆర్. సుబ్బారావు, బి. హెచ్. సుబ్రహ్మణ్యం, కె. వి. చలం, యం. శంకరనారాయణ, బాబుగా నటించిన చిరంజీవి వాసు బాబు, కమలగా నటించిన కుమారి సుగుణశ్రీ గారలు తమ పాత్రలను ఆపహాశ్యమున్నంత వరకు పోషించారు.

ముఖ్యంగా, చిరంజీవులు చాముండాస్, రోహిణి గారలు ప్రదర్శించిన రాధామాధవుల నృత్య ప్రదర్శనం సభాసదులను బాగా ముగ్ధులను జేసింది.

జయదేవ్, రత్న కుమారి గారల పాడిన పాటలు బాగున్నాయి.

గురుదత్ అకాలమరణం

ప్రఖ్యాత నిర్మాత, దర్శకుడు నటుడు అయిన (కాగజ్ కేఫూల్, సాహబ్–బీబీ–గులామ్) గురుదత్, తన 39వ ఏటనే శనివారం (అక్టోబర్ 10వ) అకస్మాత్తుగా మరణించారు. ముందు రాత్రి 2 గంటల వరకూ మంచి ఆరోగ్యంగా వున్న యీ నటుడు ఉదయం మరి నిద్రలేవలేదు. బొంబాయి సినీ రంగమంతా అంత్యక్రియలకు హాజరై జోహార్లర్పించారు.

'హరిశ్చంద్ర'

చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు ప్రదర్శించిన 'సత్య హరిశ్చంద్ర' కథా వస్తువు అందరికీ తెలిసిందే. ఇది శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచన.

ప్రదర్శనకు సంబంధించిన స్వల్పమైన లోపాలున్నా, మొత్తం నాటకం బాగుంది. ప్రధాన పాత్రలలో ఒకటి, రెండు బలహీనంగా ఉన్నా



ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన తొలి కన్నడచిత్రం 'అమరశిల్పి జక్కణాచారి' నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఇటీవలనే బెంగుళూరులో ఘన సన్మానం జరిగింది. ఆ సమావేశంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పను కూడా ఫొటోలో చూడవచ్చును.



'ఏప్రిల్ ఫూల్'లో బిశ్వజిత్, సైరాబాను.

ఠుమ్రీ వినిపిస్తుంది. ఈ ప్రదర్శనతో ఆంధ్ర మహాసభ కార్యకలాపాలు మరో అడుగు ముందుకు వేశాయి.

ఇందులో శ్రీయుతులు కె. వి. రామచంద్రరావు, కె. శేషయ్య, కె. శ్రీరామమూర్తి, ఆర్. నారాయణ స్వామి, కె. వి. భీమసేనరావు, యం. గురునాథం, పర్వేశ్వర్లు మల్లయ్య, శివకుమార్, మధుసూదన్, వెంకటేశ్వరరావు, యం యస్ ఆర్ ఆంజ నేయులు, యం జి కన్నయ్య, శ్రీమతులు, భాగ్యశ్రీ, రాజ్యలక్ష్మి, పెండ్యాల పద్మ, విద్యా వతులుగా ఈ నాటకంలో నటించారు.

వార్తలు

'ఏప్రిల్ ఫూల్'

సుబోధ్ ముఖర్జీ వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'ఏప్రిల్ ఫూల్' హిందీ చిత్రంలో స్విమ్ వాటర్ బాలెట్ ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ సన్నివేశం 15 నిమిషాల పాటు తెరపై కనిపిస్తుంది ఈ స్విమ్మింగ్ ఫూల్‌లో నాయిక సైరాబానుతో పాటు, ఈత ప్రావీణ్యం గల జర్మన్ వనితలు కూడా పాల్గొన్నారు. ఇందుకుగాను అదనంగా ఇంచుమించు ఒక్క లక్ష రూపాయలు ఖర్చు అయింది సైరాబాను, బిశ్వజిత్ నాయక నాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం : శంకర్ జైకిషన్.

ఈ చిత్రాన్ని ఆంధ్రలో రామకృష్ణా పిలిమ్స్ వారు విడుదల చేస్తున్నారు.



'మజ్‌బూర్'లో వహీదారహమాన్.

రాముడు-భీముడు శతదినోత్సవం

సురేష్ ప్రొడక్షన్సు వారి 'రాముడు—భీముడు' చిత్రం ఆంధ్ర దేశంలో శతదినోత్సవాలు చేసి కొంటున్న సందర్భంలో, ఈ నెల 8వ తేదీ రాత్రి అశోకా హోటల్లో నటీనటులను సాంకేతిక నిపుణు లను గౌరవించేందుకు సభ జరిగింది. దక్షిణ భారత ఫిలిమ్ ఛేంబర్ అధ్యక్షులు, చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు అయిన శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సభకు 'రాముడు—భీముడు'లో నటించిన శ్రీయుతులు ఎన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, రాజనాల, దర్శకులు చాణక్య, నటీ మణులు కుమారి జమున, సూర్యకాంతం, బు. ఎల్. మణి, హేమలత, శాంతకుమారి, ఇతర సాంకేతిక నిపుణులు, శ్రీ చక్రపాణి—తదితర స్థానిక పెద్దలు హాజరయారు.

ప్రారంభంలో నిర్మాత శ్రీ రామానాయుడు, 'రాముడు— భీముడు' చిత్ర నిర్మాణానికి సంబం ధించిన చరిత్రను స్థూలంగా సమీక్షించారు.

శ్రీ నాగిరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో ఈ చిత్రంలోని 'భీముడు' పాత్రను ప్రశంసించారు. ఈ పాత్ర ద్వారా తానొక కొత్త జీవిత సత్యాన్ని కనుగొన్నానని, అదే సంగతి శ్రీ చక్రపాణి గారితో ప్రస్తావించానని అన్నారు. శ్రీ రామా నాయుడు లాంటి ఉత్సాహవంతులైన నిర్మాతలు ఉత్తమ చిత్రాలను ముందుకూడా నిర్మించాలని ఆయన అభిలషించారు.

ప్రధాన పాత్రధారి శ్రీ ఎన్. టి. రామారావు మాట్లాడుతూ "ఈ నాడు శుభ దినం, పర్వ దినం" అని వర్ణించారు. శతదినోత్సవాలను భారీ ఎత్తున జరిపి, వ్యయం చేసే ధనాన్ని మరో హిత కార్యానికి వినియోగించవలసిందని తాము నిర్మాత శ్రీ రామానాయుడుకు సూచించినట్లు తెలిపారు శ్రీ రామారావు సూచనకు సభలోని ప్రముఖులు హర్షించారు.

కుమారి జమున, శ్రీయస్. వి. రంగారావు, దర్శకులు శ్రీ చాణక్య, రచయిత శ్రీ డి. వి నరసరాజు గారలు కూడా సందర్భోచితంగా ప్రసం గించారు.

నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు శ్రీ నాగి రెడ్డి ట్రోఫీలను అంద చేశారు.

శ్రీ వి. ఎ. కె. రంగారావు గారి వందన సమర్పణ, విందులతో ఆ నాటి కార్యక్రమం ముగిసింది.

ఈ నెల 23 న 'వివాహ బంధం'

భరణీ పిక్చర్స్ వారు నిర్మించిన 'వివాహ బంధం' ఈ నెల 23వ తేదీన విడుదల కాబోతోంది. భానుమతి, రామారావులు ప్రధాన భూమికలు ధరించిన ఈ చిత్రంలో నాగయ్య, సూర్యకాంతం,

హేమలత, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, సావరంతి, బాలయ్య మున్నగు వారు నటించారు.

ఈ చిత్రంలో నాయకీ నాయకులిద్దరూ విద్యాధికులే. ఆ విద్యాధికత వల్లనే భావి జీవితం గురించి కొన్ని నిశ్చితాభిప్రాయాలు గల నాయకి, అంతకంటే విభిన్న అభిప్రాయాలు గల నాయకుడు పరస్పరం ప్రేమించుకొని వివాహం చేసుకుంటారు. కాని వారిద్దరి వ్యక్తిత్వాల సంఘర్షణే వైవాహిక జీవితంలో ఒడుదుడుకులకు మూలకారణమై వారిద్దరూ విడిపోవటానికి దారి తీసింది. కానీ, వివాహం అంటే మన సాంప్రదాయంలో ఒక సంస్కారం. వివాహబంధం అంటే ఇష్టమైనప్పుడు కలుసుకొని, ఇష్టం కానప్పుడు విడిపోయే ఒప్పందం కాదు.

రాజలక్ష్మీ "వీరాభిమన్యు"

రాజలక్ష్మీవారి "వీరాభిమన్యు" చిత్రం షూటింగ్ వాహినీ స్టూడియోలో జరుగుతుంది.

ఈ చిత్రంలో అభిమన్యుడుగా శోభన్‌బాబు, శ్రీకృష్ణుడుగా ఎన్.టి.రామారావు, అర్జున మరియు బృహన్నలగా కాంతారావు, ద్రౌపదిగా జి. వరలక్ష్మి, సుభద్రగా ఎస్.వరలక్ష్మి, ఉత్తరగా కాంచన, ఉత్తర కుమారుడుగా పద్మనాభం, ఘటోత్కచుడుగా నెల్లూరు కాంతారావు, శకునిగా ముక్కామల, ధర్మరాజుగా ధూళిపాళ, విరాటరాజుగా వేమూరి రామయ్య, దుర్యోధనుడిగా రాజనాల, భీముడుగా దండమూడి రాజగోపాలరావు, ఇంకా మరికొందరు వేషాలను ఎన్నుకున్నారు.

ఈ చిత్రానికి పాటలు : దాశరథి, ఆరుద్ర, సముద్రాల (సీనియర్), ఆత్రేయ, నార్ల చిరంజీవి, సంగీతం : కె. వి. మహాదేవన్, కళ : యస్. కృష్ణారావు, నృత్యం : పసుమర్తి, దర్శకత్వం : వి. మధుసూదనరావు, నిర్మాతలు : సుందరలాల్ నహతా అండ్ డూండీ.

జయ భేరి నెం. 1

జయభేరి ప్రొడక్షన్సువారు జానపద చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఒక పాటను

"అందగాడా మగసిరి వీరా..........
..........కూడవేరా వలపు జతా."

పి. సుశీల, అను బృందం పాడగా ఆగష్టు 26 న జెమినీ భరణీ స్టూడియోలో రికార్డు చేశారు. ఈ పాటను రాజసులోచన మరికొంతమంది బృందంతో చిత్రీకరిస్తారు.

ఈ చిత్రంలో కాంతారావు, రాజసులోచన, బాలయ్య, బాలకృష్ణ మొదలగువారు నటిస్తారు.

ఈ చిత్రానికి మాటలు— పాటలు— ఆరుద్ర, సంగీతం— పెండ్యాల నాగేశ్వరరావు, ఛాయ—దత్తు, కళ—వాలి, నృత్యం— పసుమర్తి, దర్శకత్వం— పి. ఎస్. రావు. నిర్మాతలు — టి. రంగారావు, టి. త్రివిక్రమరావు బి.ఎ. (ఆనర్స్).

రిపబ్లిక్ ప్రొడక్షన్సు 'బొబ్బిలి యుద్ధం'

రిపబ్లిక్ ప్రొడక్షన్సువారు "బొబ్బిలి యుద్ధం" అనే చరిత్రాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్.టి.రామారావు, ఎస్.వి. రంగారావు, ఎం.ఆర్.రాధా, ముక్కామల, బాలయ్య, రాజనాల, ధూళిపాళ, పద్మనాభం, సి.సీతారాం, కే. వి. సి. ఎస్. ఆర్, కే. వి. రాజారావు, భానుమతి, జమున, జూనియర్ శ్రీరంజని, ఎల్.విజయలక్ష్మి, సురభి బాలసరస్వతి మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం— ఎస్.రాజేశ్వరరావు, కళ— గొడగాంకర్, ఛాయ— కమల్‌ఘోష్; స్టూడియో— విజయా, వాహినీ, నిర్మాత—దర్శకుడు— సి.సీతారాం.

'గీతాంజలి'

(గీతాంజలి : తెలుగు ; అనువాదం : యార్లగడ్డ రంగనాయకులు చౌదరి వెల రు 2—50, ప్రతులకు : శ్రీ వి. రాజగోపాల నాయుడు, 'రంగ భవన్' హిమాయత్ నగర్, హైదరాబాదు)

రవీంద్రనాథ ఠాగూర్ రచనల్లో ఉత్తమ రచనగా పరిగణింప బడుతున్న 'గీతాంజలి' తెలుగు అనువాదాన్ని శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి విశేషమైన కృషితో చేశారు. రచయితయే స్వయంగా వ్రాసిన పీఠికతో ఈ పుస్తకం ప్రారంభమవుతుంది.

శ్రీ రంగనాయకులు చౌదరి గారికి సాహితీ క్షేత్రం కొత్తదేమీ కాదు. సాహిత్యానికి సంబంధించిన వివిధ విభాగాలలో వీరికి మంచి ప్రవేశం ఉన్నది. అదే సత్యాన్ని ఈ 'గీతాంజలి' అనువాద గ్రంథం చక్కగా నిరూపిస్తుంది. రవీంద్రుడు మూలంలో వ్యక్తం చేసిన భావాలను అనువాదకులు ఎంతో చక్కగా తెనిగించారని నిస్సందేహంగా చెప్ప వచ్చును.

ఒక చిన్న ఉదాహరణ : "జార్లి మూసిన (వర్షాకాలం) చిక్కని చీకటిలో ఎవరికంట పడకుండా అతి రహస్యంగా రాత్రి వలె ప్రశాంతంగా నడుస్తావు." మొదలైన వాక్యాలవల్ల సహజమనిపిస్తాయి. మరో చోట— "నా ప్రభూ ఇదే ప్రార్థన. నా హృదయ దైన్యాన్ని (దారిద్ర్యాన్ని) కూకటి వ్రేళ్ళతో పెకలించవా ?" అన్న మాటలు విజంగా మధురమని అనిపిస్తాయి.

రవీంద్ర దేవుని చిత్రాన్నే దీని ముఖచిత్రంగా రూపొందించటం ఇంకా బాగుంది. మొత్తం మీద 'గీతాంజలి'ని అనువదించుట వంటి క్లిష్టమైన పనిని చేయుటలో అనువాదకులు కృతకృత్యులయారనే చెప్పవచ్చును. ★



'ముగ్గురమ్మాయిలు, మూడు హత్యలు'లో సావిత్రి, యం. జి. ఆర్.

యస్. వి. రంగారావు సన్మాన సంచిక

సుప్రసిద్ధ చలనచిత్ర నటులు శ్రీ యస్. వి. రంగారావుకు ఏలూరులో ఘనసన్మానం జరిగిన సందర్భంలో వెలువడిన ప్రత్యేక సంచిక మా కార్యాలయం చేరింది. ఆర్టు పేపరు మీద అందంగా 'వదవళని' ప్రెస్సులో దీన్ని ముద్రించారు. ఇందులో శ్రీ రంగారావు గారి నట జీవితం ప్రతిభా విశేషాలను పలకరిస్తూ, శ్రీయుతులు మహీధరెడ్డి రామచంద్రరావు, దాశరథి, ఎన్. టి. రావు, తాపీ ధర్మారావు, డి. వి. నరసరాజు, పాకల ధనంజయరావు, బి. యస్. రామమోహనరావు, గొల్లపూడి ప్రభాకరరావు, కమలాకర కామేశ్వరరావు, వెన్నా రామచంద్రరావు గారలు వ్రాసిన వ్యాసాలు, సన్మానానికి సంబంధించిన ఇతర వివరాలున్నాయి. శ్రీ రంగారావు నటించిన వివిధ చిత్రాలలో ఛాయా చిత్రాలను కూడా ఇందులో చక్కగా ముద్రించటం జరిగింది. ముఖచిత్ర రచన శ్రీ బాపు.



అక్టోబర్ పది నుంచి టోక్యోలో ప్రారంభమైన ఒలింపిక్ క్రీడా మైదానంలో పరేడ్‌లో పాల్గొంటున్న భారత్.

న్యూఢిల్లీ లేఖ

7వ పేజీ తరువాయి

టుపి, ఈ మూడింటికంటె ముఖ్యంగా, ఇండియా తృతీయ ప్రణాళిక సర్వే చేసిన ముగ్గురు వ్యక్తుల ప్రత్యేక సంఘం ఉన్నదని శ్రీ శివిస్ వ్రాశారు.

పెద్ద తప్పు

శివిస్ వ్రాసిందంతా నిజమేనని చెప్పాలి. 1958లో పదివేల కోట్ల రూపాయల ప్రణాళిక, 1964 కల్లా 25 వేల కోట్ల రూపాయల ప్రణాళికగా తయారయింది. 22,500 కోట్లకు ఒకసారి ఆర్థిక మంత్రి ఒప్పుకొన్నాడంటే, తీరా చివరకు వచ్చేసరికల్లా 25 వేల కోట్లకు రావటం ఖాయం. 21 వేల కోట్లకు ఆర్థికమంత్రి ఒప్పుకోవటమే పెద్ద తప్పు.

స్వదేశీ ఆదాయ వనరులు చాలావరకు పన్నులు, పొదుపులమీదనే ఆధారపడి ఉంటాయి. అంతకన్నా విచారం ఏమంటే, ఈ దేశంలోని డబ్బు చాలావరకు భూమిలోనే గుప్తమైపోయి ఉంది.

వచ్చేరోజులు కూడా గడ్డువే. నెహ్రూగారు ఎలాగూ లేరు. రాష్ట్ర సభల్లో అధికస్థానాలను సంపాదించటం యీతరం కాంగ్రెసు వాదులకు క్లిష్టతరమే. ఒకవైపు ధరలు, మరోవైపు పన్నులూ పెరగటంవల్ల కాంగ్రెసుకు రాష్ట్రసభల్లో వచ్చే స్థానాలు తరగవా?

భయంకర జీవనం!

న్యూఢిల్లీలో మాత్రం ప్రతి ఒక్క వ్యక్తికీ తెలుసు—పదిహేడేళ్ళ స్వతంత్రజీవనం తమకు ఎంత మేలు చేసిందో! కాకపోతే, నీళ్ళలో గబ్బిలాలు గానటం ఏమిటి?

అన్నట్టు, ప్రణాళికలను గురించి కదా చెప్పుకోవటం?—మూడో ప్రణాళికలోని మూడో సంవత్సరం పరమ దారుణమైనది. అంగట్లో వస్తువు లయితే అన్నీ ఉన్నాయి—మరి వాటిని కొనటానికి డబ్బు చాలదు. చక్కెర ఉంది—దాని ధర కూడా ఆకాశాన ఉంది. గోధుమలు ఉన్నాయి—వాటి ధర కూడా సామాన్యునికి కొన్ని ఆమడల దూరంలో ఉంది. "మనుష్యులు" అనే వస్తువుకు తప్ప దేశంలో అన్నిటి ధరలు పెరిగాయి. ఇదీ ప్రణాళికం నిజస్వరూపం!

మొన్న మొన్నటి వరకు సైకిళ్ళమీదనే కోర్టులకు వెళ్ళే లాయర్లు, వర్తకులు ఈనాడు మన మంత్రులైనా, రాయంచలవంటి కార్లలో విహరిస్తున్నారు. మంత్రుల సంగతి వేరే చెప్పనక్కరలేదు. నాడే క్రింద పందికొక్కుల్లా తయారయి, కనిపించిందల్లా భక్షిస్తూ, సామాన్యుడికి మాత్రం ఊకదంపుడు ఉపన్యాసాలను దిగులుస్తున్నారు!

ఇంతగెలుపు లేదా?

ఢిల్లీ వాతావరణం కూడా దుర్భరంగా తయారవుతోంది. విద్యుచ్ఛక్తి ప్రతిరోజూ దానంతట పోయినప్పుడుపోయి, వచ్చినప్పుడు వస్తున్నది. వేసవి వచ్చిందంటే మంచి నీళ్ళచుక్క దొరకదు! (ఇది మామూలే కదా, అంటారు డాక్టర్ సుశీలానయ్యర్!) వర్షకాలం వస్తే వరదలు—ఈ రెండు కాకపోతే విషపు నీరు. ఇవన్నీ ఎలావున్నా విదేశీ పెద్దలకు స్వాగత సత్కారాలు, విందుభోజనాలు ఘనంగా జరగాల్సిందే; ఇంతగెలవని వాళ్ళకు రచ్చకెక్కటమే శరణ్యంగా! శ్రీకృష్ణ ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 &7 Thambuchetty Street Madras-1. Phone: 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



'వివాహబంధం'లో ఎన్. టి. రామారావు

